5-8Pg1exHMNWJQE.qxd:5-8Pg1exHMNWJQE.qxd 1/1/02 7:30 AM Page 1

హాయ్ బెల్
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad,Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-8-2025 మంగళవారం సంపుటి: 31 సంచిక: 185 పేజీలు: 12 వెల: 6.50

## శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి: సుప్రీం

5లో

## అమెరికాలో పెట్టుబడులకు భారతీయులు సై



### వచ్చే నెల నుంచి

# కొత్త 'బార్ పాలసీ'

### ప్రజా ఆరోగ్యభద్రత లక్ష్యంగా ఈవిధానం రూపొందిస్తున్నాం

### గీత కార్మికులకు 10శాతం షాపులు

### ఐడి లిక్కర్ రహితంగా 20 జిల్లాలు

### ఆబ్కారీశాఖపై సమీక్ష జరిపిన సీఎం చంద్రబాబు

**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యంపాలసీ అనగానే దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వాలైనా ఆదాయం గురించి చూస్తాయని, తమ ప్రభుత్వం అందుకు భిన్నంగా ఆలోచిస్తుందని సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయమే కాదన్నారు. ప్రజలఆరోగ్యమే ముఖ్యమనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని స్పష్టం చేశారు. ఆల్కహాల్ కంటెంట్ తక్కువ ఉన్న మద్యం ద్వారా మద్యం విని యోగదారుల ఆరోగ్యాన్ని చాలా వరకు కాపా డవచ్చు అని సీఎం అన్నారు. మద్యం పాలసీ అంటే ఆదాయం మాత్రమే అని భావించొదని ప్రజల ఆరోగ్యాలు ప్రధానమైన అంశమనే విషయాన్ని కూడాగుర్తుపెట్టుకోవాలని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నాణ్యత లేని మద్యం కారణంగా కొన్ని లక్షల కుటుంబాలు నష్టపోయాయన్న విషయాన్ని సీఎం గుర్తు చేశారు. పేదల ఇల్లు, ఒల్లు గుల్ల కాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం స్పష్టం చేశారు.

సోమవారం సీఎం చంద్రబాబు సచివాలయంలో ఆబ్కారీ శాఖపై రివ్యూ చేశారు. మంత్రులు కొల్లు రవీంద్ర, కొండపల్లి శ్రీనివాస్, అధికారులు ఈ సమీక్షకు హాజరయ్యారు. ప్రస్తు తం ఉన్న బార్ పాలసీ గడువుతీరడంతో సెప్టెంబర్ 1నుంచి కొత్త పాలసీ రావాల్సి ఉంది. అధికారులు సీఎంకు కొత్త పాలసీపై ప్రతిపా దనలు వివరించారు. మంత్రివర్గ ఉపసంఘం ఇచ్చిన నివేదిక, ప్రతిపాదనల ఆధారంగా కొత్త పాలసీకి రూపకల్పన చేసినట్లు సీఎం తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో 840బార్లు ఉన్నాయి. కొత్త పాలసీలో లాటరీ పద్ధతి ద్వారా బార్లకు అనుమతులు ఇస్తారు. 50 వేల లోపు జనాభా ఉంటే రూ.35 లక్షలు, 5 లక్షల లోపు జనాభా ఉంటే రూ.55 లక్షలు, 5 లక్షల పైన జనాభా ఉంటే రూ.75 లక్షల చొప్పున లైసెన్స్ ఫీజు ఏడాదికి పెట్టాలనే సూచన మంత్రివర్గ ఉప సంఘం నుంచి వచ్చింది. కొత్త పాలసీలో అప్లికేషన్ ఫీజ్, లైసెన్స్ ఫీజు ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేశారు. ప్రతి బార్ కు కనీసం 4 అప్లికేషన్లు రావాలనే నిబంధనను పెట్టనున్నారు. బార్ పాలసీలో కూడా గీత కులాలకు 10 శాతం బార్లు దక్కేలా చూడాలని సీఎం స్పష్టం చేశారు. లిక్కర్ షాపుల్లో ఎలా అయితే 10 శాతం వారికి ఇచ్చారో అదే విధంగా బార్లలో కూడా ఆ వర్గాలకు బార్లు కేటాయించనున్నారు.

పొరుగు రాష్ట్రాల పరిధిలో సరిహద్దుల్లో లిక్కర్ సేల్స్ పెరగడానికి గల కారణాలు కూడా అధికారులు సీఎంకు వివరించారు. ఏపీలో రేట్లు తగ్గడం, అన్ని బ్రాండ్లు అందుబాటులో ఉండడం, నాణ్యమైన మద్యం దొరకడంతో మన రాష్ట్రానికి చెందిన మద్యం వినియోగదారులు ఇక్కడే మద్యం కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. దీంతో మన దగ్గర సరిహద్దు ప్రాంతాల్లోని లిక్కర్ షాపుల్లో సేల్స్ పెరగగా,పొరుగు రాష్ట్రాల్లో సేల్స్ తగ్గాయని అధికారులు తెలిపారు. గతంలో మన రాష్ట్రంలో నాణ్యమైన మద్యం లేకపోవడం, అధిక ధరలు, మంచి

>>2

### జెఎంఎం అధినేత

# శిబు సోరెన్ కన్నుమూత

5లో



### గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్స

### కేంద్రమంత్రి, మూడు సార్లు ముఖ్యమంత్రిగా సేవలు

### లోక్‌సభకు 8 సార్లు ఎంపికైన నేత

### ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే

### రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ సహా పలువురు ప్రముఖుల ప్రగాఢ సంతాపం



సోరెన్ భౌతిక కాయం వద్ద నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ.. పక్కనే సిఎం హేమంత్ సోరెన్



### 15నుంచే మహిళలకు

# ఉచిత బస్సు

### ఆధార్, ఓటర్, రేషన్ కార్డులను ఐడి ప్రూఫ్‌లుగా చూపించాలి: మంత్రి రాంప్రసాద్ రెడ్డి

**సచివాలయం,ఆగస్టు 4,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్'హామీల్లో భాగంగా మహిళలకు ఇచ్చిన ఉచిత బస్సు ప్రయాణం హామీని ఈనెల 15వ తేదీ నుండి రాష్ట్రంలో అమలుకు శ్రీకారంచుడుతున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన,క్రీడా శాఖమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ ఈ పథకం అమల్లో ఎటువంటి లోటుపాట్లు, విమర్శలకు అవకాశం లేకుండా రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించడం జరిగిందన్నారు. ఇప్పటికే అమలు

>>2



సోమవారం పలు సమస్యలపై మంత్రి నారా లోకేష్‌ను కలిసి వినతి పత్రం అందజేస్తున్న నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు

### ఎపిని ఆదర్శ రాష్ట్రం చేయడంలో

# టీచర్లు కీలకం

### ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి లోకేష్ హామీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ విద్యలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ను మోడల్ స్టేట్ గా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ముఖ్యమైనదని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంత్రి లోకేష్ నివాసంలో మాజీ శాసనమండలి సభ్యులు ఏఎస్ రామకృష్ణ ఆధ్వర్యంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ ను కలిశారు. ఎంఈవో పోస్టుల్లో జిల్లా పరిషత్ ఉపాధ్యాయులకు కూడా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానం అమలుచేయాలని కోరారు. ఈ మేరకు మంత్రి నారా లోకేష్ కు వినతిపత్రం అందజేశారు. రాజకీయ జోక్యం లేకుండా ఇటీవల ఉపాధ్యాయుల బదిలీలు పూర్తి పారదర్శకంగా జరిగాయని, అదేవిధంగా రాష్ట్రంలో నూతనంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటుచేయడంపై ఉపాధ్యాయులు సంతోషంగా ఉన్నారని నోబుల్ టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు.

>>2


# చెత్తలేని రాష్ట్రంగా ఎపి

### స్వచ్ఛాంధ్ర కోసం ప్రజల్లో అవగాహన

### అమరావతి నిర్మాణంలో సింగపూర్ సాంకేతిక సహకారం: మంత్రి నారాయణ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రాన్ని ఈ ఏడాది చివరకల్లా లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామని పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. గత ప్రభుత్వం వదిలేసి వెళ్లిపోయిన చెత్తతో పాటు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను పూర్తిగా తొలగిస్తామన్నారు. రాష్ట్రంలోని మున్సిపాల్టీల్లో ఘన,ద్రవ వ్యర్థాల నిర్వహణకు కమిషనర్లు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. స్వచ్ఛ నగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఐఇసీ కెపాసిటీ బిల్డింగ్ పై రాష్ట్ర స్థాయి వర్క్ షాప్ ను మంత్రి నారాయణ ప్రారంభించారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆ తర్వాత మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని అన్ని మున్సిపాల్టీల కమిషనర్లు సాలిడ్ వేస్ట్, లిక్విడ్ వేస్ట్ మేనేజ్ మెంట్ కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి చెత్త రహిత నగరాలుగా మార్చేందుకు మున్సిపల్ కమిషనర్లు కీలక పాత్ర వహించాలని మంత్రి అన్నారు. స్వచ్ఛ భారత్ కింద స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు,ప్రజలంతా కలిసి పనిచేయాలి ప్రతి నెలా మూడో శనివారం సీఎం చంద్రబాబు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఏదో ఒక ప్రాంతంలో స్వయంగా పాల్గొంటూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. స్వచ్ఛాంధ్ర సాధనకు ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు వారి ల కావాలి... కేంద్ర ప్రభుత్వం ఎంపిక చేసిన స్వచ్ఛతా నాలెడ్జ్ పార్టనర్స్ తో కలిసి మున్సిపల్ కమిషనర్లు చర్చించుకుని వాటిని కింది స్థాయిలో అమలుచేసేలా చర్యలు చేపట్టాలి....రాష్ట్రంలోని 5 నగరాలకు స్వచ్ఛ సర్వేక్షణ్ అవార్డులు రావడం గర్వకారణంగా ఉంది. అవార్డులు పొందిన మున్సిపాల్టీల అధికారులు,సిబ్బందికి మంత్రి నారాయణ అభినందనలు తెలిపారు. రాష్ట్రంలో గతప్రభుత్వం 85లక్షల

>>2



స్వచ్ఛనగరాల సాధన కోసం ప్రజల్లో కల్పించాల్సిన అవగాహనపై సోమవారం స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి నారాయణ తదితరులు



### నదులు, కాలువలపై

# సరకు రవాణా

### కేరళ తరహాలో టూరిజం అభివృద్ధి

**రాజంపేట, ఆగస్టు4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో జలమార్గంలో సరుకు రవాణా చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. అలాగే కేరళలోలాగా కాలువలు,సరస్సుల్లో పర్యాటక టూరిజం

>>2

# మరో మూడు రోజులు భారీ వర్షాలు

### అక్కడక్కడా పిడుగులు పడే అవకాశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో మరో మూడు రోజుల పాటు ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని విపత్తు నిర్వహణ సంస్థ తెలిపింది. ఉత్తర తమిళనాడుకు నైరుతి దిశగా ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. దీని ప్రభావంతో మూడు రోజులు పల్నాడుతో పాటు రాయలసీమ జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన అన్నారు. వర్షాలతో పాటు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల వాతావరణం పరిస్థితులను గమనిస్తేసోమవారం) అనంతపురం, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, గుంటూరు, బాపట్ల, కర్నూలు, నంద్యాల, కడప, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించారు. మంగళవారం పల్నాడు, ప్రకాశం, కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. బుధవారం పల్నాడు, అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ ఓ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం,

>>2

### లారీ ఢీకొని

# ముగ్గురు మృతి

**కొమరాడ (పార్వతీపురం మన్యం జిల్లా), ఆగస్టు 4 ప్రభాతవార్త :** పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలంలో ఘోర ప్రమాదం జరిగింది. పార్వతీపురం కూనేరు అంతర్ రాష్ట్ర రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ముగ్గురు యువకులు అక్కడికక్కడే మృతి చెందారు. కొమరాడ ఎస్సై నీలకంఠం అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. సోమవారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రాంతంలో కోరిసిల గ్రామం నుంచి గుమడ రైల్వే స్టేషన్‌కు స్కూటీపై ముగ్గురు యువకులు వెళుతుండగా గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలకు దగ్గర వెనుక నుంచి వస్తున్న లారీ ఢీ కొనడంతో కార్తీక్(21), ఉదయ్ కిరణ్ (19), జగన్ (17) అక్కడక్కడే మృతి చెందారు. కార్తీక్ ఉదయ్ కిరణ్ అన్నదమ్ములు. కార్తీక్ హైదరాబాదులో ఒక ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. హైదరాబాద్ వెళ్లేందుకు గాను కార్తీక్‌ను రాయగడ గుంటూరు ట్రైన్ ఎక్కించేందుకు అతని తమ్ముడు కిరణ్, వరసకుబావమరిది జగన్ వెళ్లారు. వీరు ముగ్గురు స్కూటీపై వెళ్తుండగా వెనుక నుంచి వచ్చిన లారీ బలంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందారు. దీనిపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై నీలకంఠం తెలిపారు.

### ఏడుగురు ఐఎఎస్‌ల బదలీ

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఏడుగురు ఐఎఎస్ అధికారులు ప్రభుత్వం బదిలీ చేసింది. సోమవారం రాత్రి బదిలీలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఉత్తర్వులు జారీ చేసారు. నెల్లూరు జిల్లా కందుకూరు సబ్‌కలెక్టర్‌గా దమీరా హిమవంశీ బదలీఅయ్యారు. మన్యం జిల్లా పాలకొండకు పవార్‌సప్నిల్, ఏలూరు జిల్లా నూజివీడుకు బొల్లిపల్లి వినూత, అన్నమయ్య మదనపల్లికి చల్లా కల్యాణి, రాజంపేటకు భావన బదిలీ అల్లూరి జిల్లా రంపచోడవరంశుభం నొక్వల్, పార్వతీపురం ఆర్ వైశాలి బదిలీ అయ్యారు. వీరంతా ఐఏఎస్‌క్యాడర్ తకలిగిన సబ్‌కలెక్టర్లుగా ఉన్నారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి

### దివంగత విద్యామంత్రి మండలి వెంకటకృష్ణారావు శతజయంతి సభలో సీఎం చంద్రబాబు

**విజయవాడ.ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు చూశానని కానీ ప్రస్తుతం రాజకీయాలు చూస్తుంటే బాధేస్తుందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మండలి వెంకట కృష్ణారావు జీవితాంతం సమాజ హితం కోసం శ్రమించారన్నారు. దివి సీమగాంధీగా ఆయనను శ్లాఘిస్తున్నారంటే ఆ వెనుక త్యాగాలు మరువలేనివన్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా ఆచరించిన వ్యక్తి మండల కృష్ణారావు అని ఆయన పేర్కొన్నారు. ఎందరో మహానుభావులకు నిలయం కృష్ణాజిల్లా అని చెప్పారు. సమాజానికి ఎక్కడఇబ్బంది వచ్చినా తనకు వచ్చిన ఇబ్బందిగా భావించి పనిచేసిన వ్యక్తి మండలి వెంకట కృష్ణారావు అని

>>2



సోమవారం విజయవాడలో మండలి స్మృతిసంచిక లైట్ హౌస్ ఇన్ ది స్టార్మ్ పుస్తకాన్ని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు

5-8pg2exHMNWJQE.qxd:5-8pg2exHMNWJQE.qxd 1/1/02 7:27 AM Page 1





## దక్షిణ మధ్య రైల్వే ఎజిఎంగా బాధ్యతలు చేపట్టిన సత్యప్రకాష్

**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 4,ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే అదనపు జనరల్ మేనేజర్‌గా సత్యప్రకాష్ బాధ్యతలు చేపట్టారు. సికింద్రాబాద్‌లోని రైల్ నిలయంలో సోమవారం జరిగిన కార్యక్రమంలో సత్యప్రకాష్ బాధ్యతలు స్వీకరించారు. ఇండియన్ రైల్వే సర్వీస్ ఆఫ్ ఇంజనీర్స్ (ఐ.ఆర్.ఎస్.ఈ) క్యాడర్‌కు చెందిన ఆయన అంతకుముందు దక్షిణ మధ్య రైల్వేలో చీఫ్‌అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (కన్స్ట్రక్షన్స్)గా పనిచేశారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ(ఐ.ఐ.టి), ఢిల్లీ నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీని కలిగి ఉన్నారు. భారతీయ రైల్వేలలో 35సం॥ల విశిష్ట సేవలో అనేక ముఖ్యమైన పదవులను నిర్వహించారు. డైరెక్టర్/విజిలెన్స్/రైల్వే బోర్డు, ప్రాజెక్టు ఇంచార్జ్/ఐ.ఆర్.సి.ఓ.ఎన్/మలేషియా,డైరెక్టర్/ ట్రాక్/ఆర్.డి.ఎస్.ఓ మొదలైన వాటికలో కీలక బాధ్యతలను నిర్వహించారు. పశ్చిమ రైల్వేలో సురేందర్ నగర్‌లో అసిస్టెంట్ ఇంజనీర్‌గా తన ఉద్యోగ ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన,నార్త్ సెంట్రల్ రైల్వేలో కూడా సేవలందించారు. నిర్వహించిన కొన్ని ఇతర ముఖ్యమైన పదవులలో అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్(కోర్)కు ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా, పూణేలోని ఇండియన్ రైల్వేస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సివిల్ ఇంజనీరింగ్(ఇరికెన్)కు డీన్‌గా సేవలను అందించారు. సింగపూర్‌లోని ఐ.ఎన్.ఎస్.ఈ.ఎ.డి,మలేషి యాలోని ఐ.సి.ఎల్.ఐ.ఎఫ్‌లలో శిక్షణ పొందారు. అలహాబాద్‌లోని సెంట్రల్ ఆర్గనైజేషన్ ఫర్ రైల్వే ఎలక్ట్రిఫికేషన్‌లో ప్రిన్సిపల్ చీఫ్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నప్పుడు ప్రతిష్టాత్మక రైల్వే మంత్రి అవార్డు లభించింది. గిర్డర్ వంతెనలపై లాంగ్ వెల్డెడ్ రైల్స్‌పై మూడు సాంకేతిక పత్రాలను ప్రచురించారు.

# చెత్తలేని రాష్ట్రంగా ఎపి

>> టన్నుల చెత్తను వదిలేసి వెళ్లిపోయిందన్నారు మంత్రి నారాయణ..ఈచెత్తనంతా వచ్చే అక్టోబర్ రెండో తేదీ నాటికి పూర్తిగా తొలగిస్తామన్నారు..మరోవైపు కొత్తగా వచ్చిన 20 లక్షల టన్నుల చెత్తను కూడా డిసెంబర్ నాటికి పూర్తిగా తొలగించి లెగసీ వేస్ట్ ఫ్రీ స్టేట్ గా మారుస్తామన్నారు...రాష్ట్రంలోని ప్రతిరోజూ వచ్చే ఘన వ్యర్థాలను వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ లకు తరలిస్తున్నామన్నారు..రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న విశాఖపట్నం,గుంటూరు వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్‌లతో పాటు కొత్తగా కడప, కర్నూలు,నెల్లూరు,రాజమండ్రి,తిరుపతిలో కూడా ప్లాంట్ లు ఏర్పాటుచేస్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారుఈ ప్లాంట్‌లన్నీ అందుబాటులోకి వస్తే రాష్ట్రం డంపింగ్‌యార్డ్ రహితంగా మారుతుందన్నారు.అలాగే ద్రవవ్యర్థాల నిర్వహణకోసం సీవరేజి ట్రీట్‌మెంట్ ప్లాంట్లు రెండేళ్లలో ఏర్పాటు చేస్తామన్నారు. అమృత్ పథకం నిధులతో డ్రింకింగ్ వాటర్ పైప్ లైన్లు పూర్తిచేస్తామని చెప్పారు.

**గత ప్రభుత్వ నిర్వాకంతో సింగపూర్ కు ఏపీకి మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి: నారాయణ..**

2014- 19 మధ్య కాలంలో సింగపూర్ లోని మెజారిటీ షేర్ ఉన్న కంపెనీలతో అగ్రిమెంట్ చేసుకున్నామని....గత ప్రభుత్వం ఆ అగ్రిమెంట్ ను రద్దు చేయడంతో పాటు సీఐడీ అధికారులను పంపి విచారణ జరిపించారని అన్నారు..దీంతో ఆ ప్రభుత్వంతో ఏపీకి ఉన్న సంబంధాలు దెబ్బతాన్నాయన్న మంత్రి...తిరిగి ఆ సంబంధాలు పునరుద్దరించడానికే సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు వెళ్లారని అన్నారు...సింగపూర్ ప్రభుత్వాధికారులు ఎంతో పాజిటివ్ గా స్పందించారని అన్నారు.సింగపూర్ ప్రభుత్వానికి సీఎం చంద్రబాబు అంటే ఎంతో గౌరవం ఉందన్నారు...అయితే ప్రపంచ బ్యాంకుతో కలిసి అమరావతికి సహకారం అందించేందుకు సింగపూర్ ప్రభుత్వం ముందుకొచ్చిందన్నారు...అలాగే సింగపూర్ కంపెనీలను విశాఖలో జరిగే భాగస్వామ్య సదస్సుకు రావాలని సీఎం ఆహ్వానించినట్లు తెలిపారు...తర్వాత సింగపూర్ ప్రభుత్వంతో సీఆర్డీఏ కమిషనర్ అధికారికంగా లెటర్ రాసిన తర్వాత సంప్రదింపులు చేస్తారని మంత్రి నారాయణ అన్నారు.

## బనకచర్లపై తెలంగాణ అభ్యంతరాలు సబబుకాదు..

### సముద్రంలో కలిసే నీటిని మాత్రమే మళ్లింపు: మంత్రి ఎన్ఎండి ఫరూక్

**విజయవాడ,ఆగస్టు 4 ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణలోని కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి, సమ్మక్క సాగర్, గౌరవెల్లి, సంగమేశ్వర బసవేశ్వర ఎత్తిపోతల ప్రాజెక్టులకు ఎలాంటి అనుమతులూ లేవని వీటిపై ఏపీ ఎప్పుడూ అభ్యంతరాలు పెట్టకున్నా ఏపీ బనకచర్ల ప్రాజెక్టు విషయంలో తెలంగాణా అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటం సబబు కాదని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు.గోదావరి నీటిని సద్వినియోగం చేసుకునే విషయంలో తెలంగాణాకి ఓ న్యాయం, ఏపీకి ఓ న్యాయమా అని, ద్వంద ప్రమాణాలు ఎంతవరకు సమంజసమన్నది తెలంగాణ ఆలోచించాలని సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో మంత్రి ఫరూక్ పేర్కొన్నారు..గోదావరి నుంచి ఏటా సగటున 3000 టీఎంసీల వరద నీరు సముద్రంలో కలుస్తోందన్నారు. 2025 సీజన్ ఆరంభంలోనే ఇప్పటి వరకూ 813 టీఎంసీల నీరు దిగువన సముద్రంలో కలిసిపోయిందని వెల్లడించారు. ప్రపంచంలోనే 50 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించే అవకాశం ఉన్న నదిగా గోదావరి విశిష్టమైన ప్రాముఖ్యత కలిగి ఉందన్నారు.గోదావరి నదికి దిగువ రాష్ట్రంగా సముద్రంలో కలిసే నీటిని వినియోగించుకునేందుకు ఏపీ సర్వహక్కులూ కలిగి ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు. పోలవరం బనకచర్ల లింకు ప్రాజెక్టుతో సముద్రంలోకి వృధాగా కలిసే జలాలను మాత్రమే రాయలసీమకు తరలించాలని ఏపీ ప్రభుత్వం ప్రణాళికకు శ్రీకారం చుట్టిందన్నారు.సాగునీటి అవసరాలకు కూడా ఆ నీటిని వినియోగించుకునే అవకాశం ఉందన్నారు.తెలంగాణా సరిహద్దు తర్వాత భద్రాచలం దిగువన ఆంధ్రప్రదేశ్ భూభాగంలో ఉన్న శబరి, సీలేరు, తాలిపేరు నుంచి పెద్ద ఎత్తున నీటి ప్రవాహాలు ప్రధాన నదిలో కలుస్తున్నాయన్న విషయాన్ని మంత్రి గుర్తు చేశారు.ముఖ్యంగా రుతుపవనాల సీజన్ లో నవంబరు వరకూ 100 రోజుల పాటు డిస్ట్రిబ్యూటరీస్ నుంచి గోదావరిలోకి వరద ప్రవాహాలు కొనసాగుతాయని అన్నారు. ఒడిశా నుంచి శబరీ నది కూనవరం వద్ద గోదావరిలో కలుస్తోందని,సీలేరు, పొట్టేరుల నుంచి శబరి ఉపనదికి వచ్చే ప్రవాహాలు భారీగానే ఉంటాయన్నారు.శబరి నుంచి ఏటా దాదాపు 270 టీఎంసీల నీటి ప్రవాహం గోదావరిలో కలుస్తోందని తెలిపారు.సీలేరు నుంచి వచ్చే వరద నీటి ప్రవాహం కూడా భారీగానే ఉంటుందన్న విషయం తెలిసిందేనని పేర్కొన్నారుగోదావరి నదిపై కాళేశ్వరం ప్రాజెక్టును కట్టుకున్న తెలంగాణా పూర్తిగా ప్రాణహిత నుంచి వచ్చే నీటిని మళ్లించుకుంటోందని మంత్రి ఫరూక్ అన్నారు.కేంద్రం నుంచి ఎలాంటి అనుమతి లేకుండా కాళేశ్వరం, సీతారామ సాగర్, ఇతర ఎత్తిపోతల పథకాల ద్వారా 296 టీఎంసీలను తెలంగాణా తన అవసరాల కోసం తరలించుకుంటోందని మంత్రి విమర్శించారు.గోదావరి నుంచి సముద్రంలోకి వృధాగా కలుస్తున్న నీటిని సద్వినియోగం చేసుకునేందుకే పోలవరంబనకచర్ల లింకు ప్రాజెక్టును ఏపీ ప్రతిపాదించిందని ఈ విషయంపై తెలంగాణ విమర్శలు సరికాదన్నారు. సముద్రంలో కలిసే నీటిని వరద కాలంలో మాత్రమే రోజుకు 2 టీఎంసీల చొప్పు 200 టీఎంసీల వరకూ నీటిని కరవుపీడిత ప్రాంతాలకు తరలిస్తే ఎగువ రాష్ట్రానికి వచ్చే ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.నీటి వనరుల సద్వినియోగం చేసేందుకు, రాయలసీమ లాంటి కరవు ప్రాంతాల దాహార్తిని, సాగునీటి అవసరాలను తీర్చేందుకు ఉద్దేశించిన ప్రాజెక్టుపై అనవసరపు రాద్ధాంతం చేస్తున్నారని మంత్రి ఫరూక్ ధ్వజమెత్తారు.లోవర్ రైపేరియన్ రైట్స్ అనేది నదీ జలాల చట్టంలో ఓ ముఖ్యమైన అంశమని దిగువ పరివాహక ప్రాంతాల్లో ఉన్న రాష్ట్రాలకు ప్రత్యేక హక్కులు ఉన్నాయని మంత్రి స్పష్టం చేశారు.సముద్రంలోకి కలిసే 3000 టీఎంసీల నీటిలో 200 టీఎంసీలను మాత్రమే పోలవరం బనకచర్ల ప్రాజెక్టుద్వారా వినియోగించుకోవాలని భావిస్తున్నామని మంత్రి ఫరూక్ పేర్కొన్నారు. జీడబ్ల్యూడిటి అవార్డులోని క్లాజ్ 4 ప్రకారం రాష్ట్రాలకు, గోదావరి నుండి ఇతర రివర్ బేసిన్లకు నీటిని తరలించే హక్కు ఉందని మంత్రి వెల్లడించారు. ఆ ప్రకారమే తెలంగాణ రాష్ట్రం కాలేశ్వరం, సీతారామ లిఫ్టు ప్రాజెక్టులు చేపట్టిందని, కొన్ని అనుమతులు ఈ క్లాజు ప్రకారమే వారికి కేంద్ర జలసంఘం ఇచ్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ కూడా ఈ హక్కుతోనే బనకచర్ల ప్రాజెక్టును చేపడుతోందని అన్నారు. తెలంగాణ ప్రాజెక్టులకు సానుకూలమేనని ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారని,రెండు తెలుగు రాష్ట్రాల రైతులు, ప్రజలు గోదావరి నీటిని సద్వినియోగం చేసుకోవాలన్నదే చంద్రబాబు లక్ష్యమని మంత్రి ఫరూక్ అన్నారు. నీటి వనరుల్ని వినియోగించుకుని రెండు రాష్ట్రాల ప్రయోజనాలనూ కాపాడుకుందామని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు.

## కర్తవ్యభవన్‌లోకి కేంద్ర ప్రభుత్వ శాఖల తరలింపు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశరాజధాని నగరంలో కేంద్ర మంత్రిత్వశాఖల చిరునామాలు మారిపోతున్నాయి. పాతభవనాలను వదిలేసి కొత్త భవనాల్లోకి మంత్రుల శాఖలు మారుతున్నాయి. కేంద్ర ప్రభుత్వానికి కొత్త సచివాలయం రెడీ అయింది. సెంట్రల్ విస్టాప్రాజెక్టులోభాగంగా టాటాసంస్థ కొత్తపార్లమెంట్‌తోపాటు సచివాలయాన్ని కూడా నిర్మించింది. ఇప్పటికే పార్లమెంట్ ప్రారంబం పూర్తిగా ఆగస్టు 6వ తేదీ కేంద్ర ప్రభుత్వ సచివాలయం కూడా ప్రారంభం అవుతోంది. ఇండియాగేట్‌నుంచి రాష్ట్రపతిభవన్ మధ్యలో ఉన్న కర్తవ్యపథ్‌కుపక్కనే నిర్మించిన సచివాలయానికి కర్తవ్యభవన్‌గా నామకరణంచేసినసంగతి తెలిసిందే. ప్రస్తుతం కేంద్ర మంత్రిత్వశాఖలన్నీ కూడా 1950, 1970లమధ్య నిర్మించిన శాస్త్రిభవన్, కృషిభవన్, ఉద్యోగ్‌భవన్; నిర్మాణ్‌భవన్‌లలో కొనసాగుతున్నాయి. ఈపుడు ఈనిర్మాణాలన్నీ కూడా పాతబడిపోయాయి. కొన్ని భవనాలకు పెచ్చులూడుతున్నాయి. మంత్రులు మంత్రిత్వశాఖలు ఇబ్బందుల్లో కొనసాగుతున్నారు. అక్కడక్కడ వేరువేరుగా భవనాలుండటంతో మంత్రిత్వశాఖలమధ్య సమన్వయం సైతం గందరగోళంగా ఉంది. పైకా పార్కింగ్ సమస్యలుకూడా ఉన్నాయి. మొత్తానికి అన్ని సమస్యలకు చెక్‌ఫెడుతూ సెంట్రల్ సెక్రటేరియట్‌నిర్మాణం పూర్తిచేసారు.

## హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ ప్రమాణం

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ హైకోర్టు అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ గేదెల ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్ ప్రమాణస్వీకారం చేయించారు. తుహిన్ నియామకంతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 30కి చేరింది. తుహిన్‌కుమార్ స్వస్థలం ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా కత్తుల కవిటి గ్రామం. 1994 మార్చి 9న బార్ కౌన్సిల్‌లో న్యాయవాదిగా ఆయన పేరు నమోదైంది. 2000-2004 మధ్య హైకోర్టులో ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా సేవలందించారు. 2010-14 మధ్య జీఎంసీ తరపున హైకోర్టులో స్టాండింగ్ కౌన్సిల్‌గా భాధ్యతలు నిర్వర్తించారు. 2016-17లో ఏపీ హైకోర్టు న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. హైకోర్టు మొదటి కోర్టు హాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు న్యాయమూర్తులు, అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్, ఏపీ బార్ కౌన్సిల్ అధ్యక్షులు ద్వారకానాథ్ రెడ్డి, హైకోర్టు న్యాయ వాదుల సంఘం అధ్యక్షులు కె.చిదంబరం, అదనపు సొలిసిటర్ జనరల్ ధనంజయ అదనపు అడ్వకేట్ జనరల్ పి.సాంబశివ ప్రతాప్,పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.లక్ష్మీనారాయణ, హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ పార్థసారధి, పలువురు ఇతర రిజిస్ట్రార్లు,సీనియర్ న్యాయవాదులు,బార్ అసోసియేషన్, బార్ కౌన్సిల్ సభ్యులు,ఎపి లీగల్ సర్వీసెస్ అథారిటీ,ఎపి జుడీషియల్ అకాడమీ ప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తెలుగు పరిరక్షణలో ఎమ్వీఆర్ మేటి

>> తెలిపారు. విద్యశాఖ మంత్రిగా పని చేసే సమయంలో అనేక సంస్కరణలకు మండలి కృష్ణారావు ఆద్యుడని పేర్కొన్నారు. ప్రపంచ తెలుగు మహాసభలను తెలుగు వారికి పరిచయం చేసిన వ్యక్తి కూడా మండల కృష్ణారావేనని పేర్కొన్నారు. సోమవారం విజయవాడలో తుమ్మలపల్లి కళాక్షేత్రంలో మాజీ మంత్రి మండలి వెంకట కృష్ణారావు శతజయంతి ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మండలి వెంకట కృష్ణారావు స్మృతిసంచికగా వెలువరించిన లైట్ హౌస్ ఇన్ ది స్ట్రామ్ పుస్తకాన్ని సీఎం చంద్రబాబు ఆవిష్కరించారు. అనంతరం విజయవాడ కేంద్రీయ నియోజకవర్గ శాసనసభ్యుడు బొండా ఉమామహేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ నేను ఈ కార్యక్రమానికి రావడానికి ఓ ముఖ్య కారణం ఉంది. నేటి తరానికి విలువలతో కూడిన రాజకీయాలు ఎలా ఉంటాయో తెలియాలి. 1978- 1983 మధ్య కాలంలో మండలి వెంకట కృష్ణారావుతో ఎమ్మెల్యేగా కలిసి పనిచేసే అవకాశం నాకు వచ్చింది. విలువలతో కూడిన రాజకీ యాలు, సేవాభావంతో పనిచేసిన నాయకత్వాన్ని ఒకప్పుడు చూశాం. ఇప్పుడు పూర్తిగా విలువలు పడిపోయాయి. అడ్డదారుల్లో డబ్బు సంపాదించడమే ధ్యేయంగా ఉంటున్నారు. గాంధీజీ ఆశయాలను తూచా తప్పకుండా పాటించిన మండలి వెంకట కృష్ణారావు మహాత్మునికి నిజమైన వారసుడు అని సీఎం చంద్రబాబు అన్నారు. సాహితీ, సాంస్కృతిక, రాజకీయ, సినీ రంగాలకు ఈ కృష్ణా తీరం వేదిక. దేశానికి మహామహులను అందించిన గడ్డ ఇది. భోగరాజు పట్టాభి సీతారామయ్య, గొట్టిపాటి బ్రహ్మయ్య, చంద్ర రాజేశ్వరావు, కెఎల్ రావు వంటి రాజకీయ ఉద్దండులు ఇక్కడ పుట్టిన వారే. కృష్ణా పత్రిక వ్యవస్థాపకులు ముట్నూరు కృష్ణారావు, ఆంధ్ర పత్రిక కాశీనాథుని నాగేశ్వరరావు, పత్రికా ప్రముఖులు నార్ల వెంకటేశ్వరావు,ఈనాడు రామోజీరావు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత విశ్వనాథ సత్యనారాయణ, బ్రిటిష్ కాలంలో ఇండియా క్రికెట్ టీం కెప్టెన్ గా ఆడిన సికె నాయుడు ఈ జిల్లాలోనే జన్మించారు. అలాగే సంఘ సంస్కర్త త్రిపురనేని రామస్వామి, జాతీయ జెండా రూపశిల్పి పింగళి వెంకయ్య, అయ్యదేవర కాళేశ్వరావు, గోరా వంటి మహనీయులు ఈ గడ్డపైనే పుట్టారు. వీరంతా నేటి తరానికి స్ఫూర్తిగా నిలిచారని సీఎం చంద్రబాబు అన్నారు.

**ఉప్పెనను మించిన సాయం** "1977 నవంబర్ 19వ తేదీన దివిసీమలో వచ్చిన ఉప్పెన 12 వేల మంది ప్రాణాలు తీసింది. లక్షల మందిని నిరాశ్రయులను చేసింది. దేశ చరిత్రలోనే ఇలాంటి ఉప్పెన చూడలేదు. నాటి ప్రళయంలో ప్రజలను ఆదుకోవడంతో పాటు, ఆ తరువాత కాలంలో ప్రజలకు కనీస అవసరాలు అందించడంలో వెంకట కృష్ణారావు అందించిన సేవలను సమాజం ఎప్పటికీ మరిపోలేదు. నేను కూడా ముఖ్యమంత్రిగా 1996లో సూపర్ సైక్లోన్ చూశాను. ఆ రోజు ఉభయ గోదావరి జిల్లాలు, అతలాకుతలం అయ్యాయి. విశాఖలో హుద్ హుద్ సమయంలోనైతే పరిస్థితులు సాధారణ స్థితికి వచ్చే వరకూ అక్కడే ఉండి పనిచేశాను.

**మండలి జీవితం పేదలకు అంకితం** మచిలీపట్నం హిందూ కాలేజీలో బీఏ చదివిన కృష్ణారావు విద్యార్థి దశలోనే ఖద్దరు ధరించి స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. స్వాతంత్ర్యం కోసం పోరాడడమే కాకుండా.. నిరుపేద విద్యార్థులకు సాయం చేసేవారు. 1945లో జిల్లా విద్యార్థి కాంగ్రెస్ కార్య నిర్వాహక కార్యదర్శిగా ఎన్నికయ్యారు. అదే ఏడాది ముంబైలో మహాత్మా గాంధీని కలిశారు. 1948-52 మధ్య కృష్ణా జిల్లా యువజన కాంగ్రెస్ నాయకుడిగా పనిచేశారు. 1952లో నాడు రాయలసీమ కరవులో విరాళాలు సేకరించి సాయం చేశారు. కృష్ణాజిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శిగా పని చేశారు. అంతే కాదు సముద్రపు ఒడ్డునునున్న భూమిని సాగులోకి తెచ్చేందుకు ప్రయత్నించారు. దీంట్లో భాగంగా 15 వేల ఎకరాలను సాగులోకి తెచ్చి పేదలకు అందేలా చేశారు.

**తెలుగు భాషాభివృద్ధికి ఎనలేని కృషి:** తెలుగు భాష అభివృద్ధికి మండలి ఎంతో పాటుపడ్డారు. 1957లో ఏప్రిల్లో ప్రథమ ప్రపంచ తెలుగు మహా సభలను హైదరాబాదులో అద్భుతంగా నిర్వహించారు. ప్రపంచ తెలుగు సంఘాల ప్రతినిధులను ఒక వేదిక మీదకు తెచ్చిన ఘనత మండలిదే. **తండ్రి బాటలోనే తనయుడు..** మండలి వెంకట కృష్ణారావు తనయుడు బుద్ద ప్రసాద్ కూడా తండ్రి అడుగు జాడల్లోనే నడుస్తున్నారు. ఆదర్శవంతమైన రాజకీయాలు చేస్తున్నారు. వివాదాలకు దూరంగా ఉంటూ నిరంతరం నియోజకవర్గ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తున్నారు. తండ్రిలాగే తెలుగు భాషోద్యమానికి తన వంతు సేవ చేస్తున్నారు. రాష్ట్రాభివృద్ధి, సంక్షేమం మా బాధ్యత. దీంతో పాటు నేటి తరానికి విలువలు తెలియాలి. అందుకోసమే గరికపాటి నరసింహారావుని ప్రభుత్వ సలహాదారులు ఉండమని కోరాను. కానీ ఆయన సున్నితంగా తిరస్కరిస్తున్నారు. ఈ సందర్భంగా మరోసారి దీనిపై ఆయన ఆలోచన చేయాలని కోరుతున్నాం. మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో మనందరం ముందుకు సాగుదాం అని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రభుత్వ మాజీ విప్ సామినేని ఉదయభాను.,మాజీ డిప్యూటీ స్పీకరు బూరగడ్డ వేదవ్యాస్, ఆధ్యాత్మిక ప్రవచకులు గరికపాటి నరసింహారావు. ప్రభుత్వవిప్ వెంకట్రావు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు

# లూపిన్ ఫార్మాలో విష వాయువులు లీక్

# ఆరుగురు ఉద్యోగులకు అస్వస్థత

### ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించాలని

### కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

**అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త :** పరవాడ జెన్ ఫార్మాసిటీలో లుపిన్ ఫార్మాలో సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు పరిశ్రమలో ఒక రకమైన విష వాయువు విడుదల కావడంతో 6 గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత నెల 8వ తేదీన కూడా ఈ పరిశ్రమలో ఒక ప్రమాదం జరిగిఉంది. ఈ పరిశ్రమలో ఘటన జరిగిన కొద్దిరోజుల సమయంలోనే మరో మారు ప్రమాదం జరగడం కంపెనీ ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. విషవాయివులు లీక్ అయినప్పుడు ఫార్మా పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులకు సరైన భద్రతా పరికరాలు లేకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించింది. విష వాయువులు విడుదల కావడంతో ఆరుగురు కార్మికులు అస్వస్థతకి గురికావడం ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే ఈ సంఘటనతో స్పష్టం అయింది. దీనిపై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ,రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

విష వాయువులు పీల్చి అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వాళ్లు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లుపిన్ ఫార్మాలో విష వాయువులు పీల్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం అని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఫార్మా యాజమాన్యాలతో సమావేశమై భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పాం అని అన్నారు. విచారణ జరుపుతున్నామని, మానవ తప్పిదం వుంటే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు.

మనుషుల ప్రాణాలు ఫణంగా పెట్టి వ్యాపారం చేసేవాళ్ళను క్షమించేది లేదని అన్నారు. త్వరలో అన్ని ఫార్మా కంపెనీ యజమానులతో సమావేశం పెడతామని, భద్రత చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గట్టిగా చెబుతామని అన్నారు.



సోమవారం అదనపు జడ్జిగా జస్టిస్ తుహిన్ కుమార్ చేత ప్రమాణం చేయిస్తున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ తీరజ్‌సింగ్ ఠాకూర్

## నదులు, కాలువలపై సరకు రవాణా

>> అభివృద్ధి చేసేందుకు కూడా అవకాశాలు ఉన్నాయని భావించింది. అందుకే ప్రత్యేకంగా ఈ విభాగాన్ని అభివృద్ధి చేసేందుకు ఏపీ ఇంగ్లాండ్ వాటర్ వేస్ అథారిటీ ఏర్పాటు చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది ప్రాంతాల్లో జలమార్గం ద్వారా సరుకు రవాణా తో పాటు పర్యాటకులను తీసుకువెళ్లేలా అభివృద్ధి చేసేందుకు ఆసక్తి వ్యక్తీకరణ టెండర్లను సోమవారం జారీ చేసింది. కృష్ణా నదిలో ముక్త్యాల, విజయవాడ, వెంకటపాలెం ఇబ్రహీంపట్నం, రాయపూడి ఇబ్రహీంపట్నం, కృష్ణ కాలువలో కాకినాడ రాజమండ్రి, ఏలూరు కెనాల్ లో రాజమండ్రి విజయవాడ, గోదావరి నదిలో రాజమండ్రి భద్రాచలం, కొమ్మనూరు కాలువలో విజయవాడపెద్దగంజాం, ఉత్తర బకింగ్ హామ్ కాలువలో పెద్దగంజాం తడ మార్గంలో అటు సరకు రవాణా, ఇటు ప్రయాణికులను పర్యాటకంగా తీసుకువెళ్లేలా రెండు వేరువేరు ప్రాజెక్టులను సిద్ధం చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు ఏపీ ఇన్లాండ్ వాటర్ వేస్ అథారిటీ సిఇఓ ఆసక్తి వ్యక్తీకరణ ఆహ్వానించారు.

# టీచర్లు కీలకం

>> ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యకు చర్చల ద్వారా పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. ఎవరూ ఆందోళన పడాల్సిన పనిలేదన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, ఇకపై ఆయా జిల్లాల్లో జరిగే క్లస్టర్ సమావేశాలకు తప్పనిసరిగా హాజరవుతానని చెప్పారు. విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలతో పాటు నైతిక విలువలు పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఉపాధ్యాయులు సమాజానికి మార్గదర్శకులుగా ఉండాలని, అంకితభావంతో పనిచేసి ఉత్తమ ఫలితాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నోబుల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోందూరు శ్రీనివాసరాజు, బొనిగెల హైమా రావు, రాష్ట్ర క్రమశిక్షణా సంఘం ఛైర్మన్ చెరుకూరి సుభాష్ చంద్రబోస్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి జె.శ్రీనివాసరావు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎమ్.రెడ్డి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### మరో మూడు రోజులు భారీ వర్షాలు

>> అల్లూరి సీతారామరాజు, ప్రకాశం, నెల్లూరు, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు, మిగతా జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆయన వివరించారు.

## 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో 92,323 చదరపు కిలోమీటర్లకు మాస్టర్‌ప్లాను

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో 18 పట్టణాభివృద్ధి సంస్థల్లో మాస్టర్ ప్లాను రూపకల్పనకు ప్రభుత్వం నిర్ణయించింది. ఎపిసిఆర్‌డిఎ, విఎంఆర్‌డిఎ, వికెపిసిఆర్ ప్రాంతాలను దీన్నుండి మినహాయించారు. దీనిపై పట్టణాభివృద్ధిశాఖ ముఖ్యకార్యదర్శి సురేష్‌కుమార్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్ డైరెక్టర్‌ను దీనికి నోడల్ అధికారిగా నియమించారు. ప్రస్తుతం పట్టణాభివృద్ధి సంస్థలు ఉన్నప్పటికీ వాటి పరిధిలో జోన్ ప్లానింగ్, రెగ్యులేటరీ విధి విధానాలకు సంబంధించిన మాస్టర్‌ప్లాను లేదు. దీంతో 18 అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల పరిధిలోని 92,323 (2,30,80,750 ఎకరాలు) చదరపు కిలోమీటర్లకు ప్రతిపాదిత, మాస్టర్‌ప్లాను రూపొందించనున్నారు. రాష్ట్రంలో పట్టణాభివృద్ధి పేరుతో అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీలు ఏర్పాటుచేశారు. వాటిల్లోకి పట్టణాల చుట్టుపక్కల గ్రామాలను విలీనం చేశారు. అయితే పట్టణాలకు మినహా మిగిలిన ప్రాంతాలకు మాస్టర్‌ప్లాను లేదు. ప్రతిపాదిత ప్లాను కూడా రూపొందించలేదు. దీంతో పన్నుల రూపంలో వచ్చే ఆదాయం తక్కువగా ఉంటోంది. మాస్టర్‌ప్లాను రూపకల్పనతో పట్టణాభివృద్ధి సంస్థల పరిధిలో ఉన్న గ్రామాల్లోనూ ఇక ప్లాను ఆధారంగా నిర్మాణాలు జరగాల్సి ఉంటుంది. దీని ఆస్తి, ఇతర పన్నుల రూపంలోనూ, నిర్మాణ ఛార్జీల రూపంలోనూ ఆయా సంస్థలకు ఆదాయం పెరుగుతుంది. భూముల విలువల్లోనూ మార్పులు జరుగుతాయి. ఈ నేపథ్యంలో వీలైనంత త్వరగా మాస్టర్ ప్లాను రూపకల్పన చేయాలని నిర్ణయించారు.

## 15నుంచే మహిళలకు ఉచిత బస్సు

>> చేస్తున్న కర్ణాటక,తమిళనాడు,తెలంగాణా రాష్ట్రాల్లో అమలు తీరును పరిశీలించేందుకు ముగ్గురు మంత్రులతో కూడిన బృందం ఆయా రాష్ట్రాల్లో పర్యటించి సమగ్ర నివేదిక ప్రభుత్వానికి అందజేయడం జరిగిందన్నారు.6వ తేదన జరిగే క్యాబినెట్ సమావేశంలో దీనికి ఆమోదముద్ర లభించనుందని మంత్రి తెలిపారు. ఈ పథకం క్రింద రాష్ట్రానికి చెందిన మహిళలు,ట్రాన్స్‌జెండర్లు ఎక్కడి నుండి ఎక్కడికైనా ఉచితంగా ప్రయాణించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు.పల్లెవెలుగు,అల్ట్రా పల్లె వెలుగు,సిటి ఆర్డినరీ,ఎక్స్ ప్రెస్,మెట్రో ఎక్స్‌ప్రెస్ లలో ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగిందని,అయితే ఆధార్.ఓటర్,రేషన్‌కార్డులను ఐడి ప్రూఫులుగా చూపించాల్సి ఉంటుందన్నారు.రాష్ట్రంలో ఉన్న బస్సుల్లో 74శాతం బస్సులు అంటే 6,700బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం అమలు అవకాశం కల్పించడం జరిగిందన్నారు.తద్వారా ఏడాదికి దాదాపు రూ.1,950కోట్ల వ్యయం అవుతుందన్నారు.ఈ ఏడాది అదనంగా 3వేల విద్యుత్ బస్సుల కొనుగోలుకు చర్యలు చేపట్టడం జరిగిందని,వచ్చే రెండేళ్ళలో మరో 1,400ఎలక్ట్రిక్ బస్సులు కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. డిమాండుకు తగ్గట్లుగా డ్రైవర్లు, మెకానిక్‌ల నియామకాలను కూడా చేపడతామన్నారు.

## కొత్త 'బార్‌పాలసీ'

>> బ్రాండ్లు దొరక్క పోవడం వల్ల పొరుగు రాష్ట్రాలకు వెళ్లి మద్యం తాగేవాళ్లని గుర్తు చేశారు. మరోవైపు దీన్ని సొమ్ము చేసుకోవడానికి అక్రమంగా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తెచ్చే వాళ్లని ఇప్పుడుఆసమస్య లేకుండా పోయిందని అధికారులు చెప్పారు. అయితే ఇప్పుడు 12 జిల్లాల్లో పూర్తి స్థాయిలో ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటించామని, ఈ నెలలో మరో 8 జిల్లాలను ఇల్లిసిట్లీ డిస్టిల్డ్ లిక్కర్ (ఐడి లిక్కర్) ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని చెప్పారు. సెప్టెంబర్ నాటికి మిగిలిన 6 జిల్లాలను కూడా ఐడీ లిక్కర్ ఫ్రీ జిల్లాలుగా ప్రకటిస్తామని అధికారులు సీఎంకు తెలిపారు.

### వారం - వర్జ్యం

తేది : 05-08-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
శ్రావణ మాసం, దక్షిణాయణం
వర్ష ఋతువు, శుక్లపక్షం
ఏకాదశి మ.1.09
జ్యేష్ఠ ఉ.11.20
వర్జ్యం రా.12.23-2.06
దు.ఉ.8.24-9.15, 2) రా.11.47-12.38
శుభసమయం:ఉ.6.45-7.15
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. బంధువులనుండి శుభవార్తలు.

**వృషభం :** చేపట్టిన పనులు సాఫీగా పూర్తిచేస్తారు. ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి.

**మిథునం:** ఎంతటివారినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుని పనులు పూర్తిచేస్తారు.

**కర్కాటకం:** గృహనిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సాంకేతిక పరిశోధన విషయంపై దృష్టి సారిస్తారు.

**సింహం:** ఋణాలు తీరుస్తారు. నూతన పెట్టుబడులకు తగిన సమయం. వాహనాల విషయంలో మెలుకువను పాటించండి.

**కన్య :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. అప్రయత్న కార్యసిద్ధి.

**తుల :** పలుకుబడి హోదాలో ఉన్న వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. వస్తువులు కొనుగోలుచేస్తారు.

**వృశ్చికం:** ఇతరులకు సైతం మీరు సహాయం అందిస్తారు. బాధ్యతలు సమర్థవంతంగా నిర్వర్తిస్తారు.

**ధనుస్సు:** అందరిలోనూ ప్రత్యేకాకర్షణగా నిలుస్తారు. నూతన కార్యక్రమాలు చేపట్టి విజయవంతంగా పూర్తిచేస్తారు.

**మకరం:** సమస్యల నుండి బయటపడతారు. భూములకు సంబంధించి నూతన ఒప్పందాలు కుదురుతాయి.

**కుంభం:** వ్యాపారాలలో అభివృద్ధిని సాధిస్తారు. ఆరోగ్యంపట్ల మెలుకువ అవసరం.

**మీనం :** రాజకీయ రంగాలలోని వారికి విదేశీ పర్యటనలు. విలువైన వస్తువులు, ఆభరణాలు కొనుగోలుచేస్తారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

05-08Pg3exHMNWJQEKCTL-ff.qxd:05-08Pg3exHMNWJQEKCTL-ff.qxd 1/1/02 6:57 AM Page 1



# జైళ్ల ఆధునీకరణ దిశగా కీలక నిర్ణయాలు



జైళ్లశాఖపై సమీక్షిస్తున్న హోంమంత్రి అనిత

హోంమంత్రి అనిత
జైళ్లశాఖపై సమీక్ష..
సిసి కెమెరాల ఏర్పాటు
పటిష్ట నిఘా..

**విజయవాడ ఆగస్ట్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో జైళ్ళ ఆధునీకరణ, ఖైదీల సంక్షేమం దిశలో కీలక చర్యలు తీసుకుంటున్నామని హోం మంత్రి వంగలపూడి అనిత తెలిపారు.రాష్ట్ర సచివాలయంలో హోం మంత్రి వంగలపూడి అనిత అధ్యక్షతన జైళ్లశాఖపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్రవ్యాప్తంగా జైళ్లలో సీసీ కెమెరాల ఏర్పాటు, సత్ప్రవర్తన కలిగిన ఖైదీల విడుదల, మౌలిక వసతుల కల్పన, పోస్టుల భర్తీ తదితర అంశాలపై సమగ్ర చర్చించారు. హోం మంత్రి అనిత మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడిన ఏడాది కాలంలోనే జైళ్లశాఖలో అనేక సంస్కరణలు చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్రంలోని 122 జైళ్లకు అవసరమైన వసతుల కల్పనకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని వెల్లడించారు జైళ్లశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెలతా మన్నారు. ఇప్పటికే ఇద్దరు డిప్యూటీ సూపరింటెండెంట్లు నియమితులైనట్లు, మరో వ్యక్తిని నియమించే ప్రక్రియ కొనసాగుతోందని, 2025 జాబ్ కేలండర్‌లో మరొక పోస్టు భర్తీకి చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కడప సెంట్రల్ జైల్లో ఫ్యాక్టరీ బ్యారక్ విజయనగరం బోర్స్టల్ స్కూల్లో లివింగ్ బ్యారక్ రాజమహేంద్రవరం సెంట్రల్ జైల్లో ఒక్కో బ్లాక్‌లో 120 ఖైదీల సామర్థ్యం గల రెండు కొత్త బ్లాక్‌లు నెల్లూరు పరిధిలో జైలు వార్డర్లకు 36 క్వార్టర్లు,. రూ.1.16 కోట్లతో అనంతపురం అగ్రికల్చర్ కాలనీలో డిప్యూటీ జైలర్ల భవనాల నిర్మాణం, కడప సెంట్రల్ జైల్లో ఎలక్ట్రికల్ పనులు చేపట్టినట్లు తెలిపారు.విస్తరణ పనులకు రూ. 101కోట్లు అవసరమన్నారు.ఇప్పటివరకు రూ.54 కోట్లు విడు దల.. రాజ మహేంద్ర వరం, విశాఖపట్నం, రేపల్లె, కడప ప్రత్యేక మహిళల జైళ్లలో విస్తరణ పనుల కోసం రూ.101 కోట్ల అవసరం ఉండగా, ఇప్పటికే రూ.54 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి వెల్లడించారు వాల్మీకిపురం కొత్త సబ్ జైల్ పూర్తికి రూ.2.10 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. కోస్తాంధ్ర, గుంటూరు, కడప రేంజ్‌లలోని సెంట్రల్ జైళ్లలో మొత్తం 1740 సీసీ కెమెరాల ద్వారా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అధికారుల కోసం 12 వాహనాలు, ఔట్‌లెట్ల వద్ద గస్తీ కోసం 25 టూ వీలర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పేరోల్ నిబంధనలు, క్షమాభిక్ష నియమాలపై సమీక్షలో చర్చించారు. పేరోల్ కూడా ఆన్ లైన్ చేసేదిశగా చర్చించారు. ముఖ్యంగా, ఖైదీలకు మంచి వసతులు కల్పించడం, జైళ్లను సమర్థంగా నిర్వహించడం, భద్రతా ప్రమాణాలు పెంపొందించడం ప్రభుత్వం యొక్క ప్రధాన లక్ష్యమని హోం మంత్రి అనిత స్పష్టం చేశారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై నేడు ఆర్టీసి ఉద్యోగసంఘాలతో యాజమాన్యం సమావేశం

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనున్న నేపథ్యంలో ఈ నెల 5న విజయవాడ ఆర్‌టిసి భవన్‌లో ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు నేతృత్వంలో ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ఉద్యోగ సంఘాలకు సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ఒక్కో సంఘం నుంచి ఇద్దరు సభ్యులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణం, డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్ ఆపరేటింగ్, టిమ్ ఛార్జింగ్, బస్సుల్లో సిట్టింగ్, బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలి? సిబ్బంది కొరతను ఎలా అధిగమించాలనే అంశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో ఆర్‌టిసి యాజమాన్యం చర్చించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆర్‌టిసి పాలకవర్గం, ఉన్నతాధికారులు జిల్లాలు, జోన్‌లు వారీ పర్యటించారు. పర్యటనల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి సేకరించిన సమాచారంతో పాటు ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం.

# సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు చెక్కుచెదరని పోరుసాగిస్తారు

## సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బివి రాఘవులు



విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:సామాజిక జీవనంలో సమస్యలను స్వయంగా అనుభవించిన వారు,వాటిని నిర్మూలించే దిశలో చెక్కుచెదరని పోరుసాగిస్తారని సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు అన్నారు.ప్రజా ఉద్యమాల్లో ముందుండి ప్రజల కోసం అలసట లేకుండా పోరాడిన యోధుడు విఎస్ అచ్యుతానందన్ ప్రజల మనిషి అని అన్నారు.. సిపిఎం అగ్రనేత, కేరళ మాజీ ముఖ్యమంత్రి విఎస్ అచ్యుతానందన్ సంస్మరణ సభ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యాన విజయవాడలోని ఎంబి విజ్ఞాన కేంద్రంలో గత రాత్రి పొద్దుపోయే వరకు జరిగింది. పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాస రావు అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో రాఘవులు మాట్లాడారు. అచ్యుతానందన్ 99 ఏళ్లపాటు కమ్యూనిస్టు ఉద్యమంలో చురుగ్గా, క్రియాశీలకంగా, ఉద్యమకారునిగా, పోరాట యోధుడిగా జీవించారని తెలిపారు. పట్టుదల, క్రమశిక్షణతో ప్రజలను అంటిపెట్టుకొని ఉన్నారని చెప్పారు. చిన్న అవకాశం దొరికినా, శక్తి కొంచెమే ఉన్నా ప్రజల కోసం పోరాటం చేశారని తెలిపారు. వర్గదృక్పథాన్ని ఆయన ఎప్పుడూ వదిలిపెట్ట లేదని, కష్టజీవుల పక్షాన నిలబడ్డారని చెప్పారు. పోరాట యోధత్వం ఆయన జీవితంలో మిళితమైం దన్నారు. కేరళలోనే అసాధారమైన అభిమానం చూరగొన్న వ్యక్తి అని కొనియాడారు. ప్రజల మనస్సు, హృదయాల్లో గాఢంగా నాటుకు పోయారని చెప్పారు. పరిపాలన సంస్కరణల కమిషన్‌కు ఛైర్మన్‌గా పనిచేసిన ఆయన ప్రభుత్వ యంత్రాంగంలో అవినీతిని అరికట్టేందుకు అనేక ప్రతిపాదనలు చేశారని వివరించారు. నమ్మిన సిద్ధాంతాన్ని, అనుకున్న విషయాన్ని ఎప్పుడూ వదిలిపెట్టలేదన్నారు. ప్రతి అంశాన్ని ప్రజల ముందే ఉంచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవడంతోపాటు వారిని అందులో భాగస్వాములను చేశారని వివరించారు. దేశంలో జాతీయోద్యమం వల్ల అభ్యుదయ, సెక్యులర్, ప్రజాస్వామిక, సమానత్వ భావాలు ప్రజల్లో నాటుకు పోయాయని తెలిపారు. కానీ 1990 తరువాత ఈ భావాలకు చిల్లుపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. మతతత్వం, నిరంకుశత్వ భావాలు పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తన పెత్తనం కోసం రాష్ట్రాలకు హక్కులు లేకుండా చేసేందుకు ఫెడరలిజానికి తూట్లు పొడుస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రంప్ వైఖరి చూస్తుంటే బ్రిటీష్ వాళ్ల దేశంలోకి మళ్లీ వస్తున్నారా అనే పరిస్థితి నెలకొందన్నారు. బీహార్‌లో 65 లక్షల ఓటర్లను తీసేశారని, ఇదే పరిస్థితి అన్ని రాష్ట్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. విఎస్ లాంటి వ్యక్తిత్వం కలిగిన వాళ్లు ప్రస్తుత పరిస్థితుల్లో చాలా అవసరం అని ఆకాంక్షించారు. ఆయన చూపిన పోరాటం, తెగువ, త్యాగం, స్ఫూర్తి ఒరవడిని రాజీలేకుండా ఉద్యమాలను నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.

## హైకోర్టు రద్దు చేసిన 15 అవినీతి కేసులపై సుప్రీంకోర్టుకు అప్పీల్‌కు వెళ్లాలి

**- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు**

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** సాంకేతిక కారణాలు చూపి ఇటీవల హైకోర్టు 15 అవినీతి కేసులను రద్దు చేయడం విస్మయం కలిగించిందని సిపిఎం రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ విషయంలో ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పిల్ చేయాలన్నారు. ఈ కేసుల్లో ఒక్కొక్కరు, ఒక్కో రకమైన అవినీతిపరులని, రూ.100 కోట్లకుపైగా సమాజాన్ని ప్రభుత్వ ఉద్యోగుల ముసుగులో దోచుకున్న నేరస్తులని వ్యాఖ్యానాలున్నాయని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆ 15 కేసుల్లో ఆ తీవ్రమైన అవినీతిపరులను నాటి ఎపి ఎసిబి పట్టుకొని చట్టం ముందు దోషులుగా నిలబెట్టి, సమాజం ముందు వారి నేరాలను ఎండగట్టినా ఇలా రద్దు కావడం వల్ల అవినీతికి పట్టపగ్గాలు లేకుండా పోయే పరిస్థితి నెలకొందని తెలిపారు. సిఆర్‌పిసి సెక్షన్2(ఎస్) ప్రకారం ఏదైనా కార్యాలయం పోలీస్ స్టేషన్‌గా పరిగణించబడాలంటే ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉందన్నారు. ఉత్తర్వులు జారీ చేయని కారణంగా ఎసిబి (సిఐయు) యూనిట్ నమోదు చేసిన కేసులన్నీ ఉన్నపలంగా రద్దు అయిపోయాయన్నారు. 2014లో రాష్ట్ర విభజన తరువాత జిఓ ఎంఎస్ నెంబరు 137 ద్వారా 2022 సెప్టెంబరు 14న ఎపి ఎసిబి సిఐయు యూనిట్ నోటిఫై చేసిందన్నారు. దీంతో 2014 నుంచి 2022లో జిఓ విడుదలకు ముందు నమోదు చేసిన సెంట్రల్ యూనిట్ కేసులన్నీ ఒక్క హైకోర్టు క్యాష్‌తో రద్దయిపోయాయని తెలిపారు. స్పెషల్ కోర్టులునోటిఫైకాని పోలీసు స్టేషన్ నుంచి వచ్చిన కేసులను స్వీకరించడాన్ని ఎపి హైకోర్టు తప్పుపట్టిందన్నారు. ఎసిబి సెంట్రల్ యూనిట్ కేసులన్నీ ప్రారంభం నుంచే చెల్లనివిగా హైకోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు.

# పాపవినాశనం తరహాలో 'తుంబురుతీర్థం' పుణ్యస్నానాలకు త్వరలో అనుమతి!



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం కొండల్లో వెలసిన కలియుగవైకుంఠం తిరుమల పవిత్రపుణ్యక్షేత్రంలో మూడున్నరకోట్ల పుణ్య తీర్థాల్లో తుంబురుతీర్థం పుణ్యస్నానాలకు సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించే విషయంపై చర్చ మొదలైంది. ఈ పుణ్యతీర్థం తిరుమల రిజర్వుఫారెస్ట్ పరిధిలో ఉండటంతో సాధారణ రోజుల్లో భక్తులను అనుమతించడం లేదు. సప్తగిరులపై ప్రకృతి సిద్ధంగా వెలసిన తీర్థాలలో ఏడుతీర్థాలు అత్యంత పవిత్రమైనవిగా ధర్మ,జ్ఞాన, భక్తి,వైరాగ్య ముక్తి ప్రదాయాన్ని కలిగిస్తాయని ప్రగాఢ విశ్వాసం. శ్రీవారి పుష్కరిణి, రామకృష్ణతీర్థం, ఆకాశగంగ, పాపవినాశనం, కుమారధార, తుంబురుతీర్థం, పాండవతీర్థం ఈ పుణ్యతీర్థాల్లో ఏడాదికోసారి మాత్రమే కొన్ని పుణ్యఘడియలు ప్రవేశిస్తాయి. ఈ సమయాల్లో ఆయా తీర్థాల్లో ముక్కోటి ఉత్సవాలు నిర్వహించి ,భక్తులు స్నానాలాచరించేలా టిటిడి అధికారులు ఏర్పాట్లు చేస్తారు. తుంబురుతీర్థంలో స్నానమాచరిస్తే సకల పాపాలు తొలగి ముక్తికలుగుతుందని భక్తుల విశ్వాసం. ఇదే ప్రగాఢనమ్మకంతో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ అటవీశాఖ అధికారులతో కలసి ఆదివారం తుంబురుతీర్థం పర్యటించారు. ఈ తీర్థంలో ఉన్న సదుపాయాలు, సాధారణ రోజుల్లోనూ భక్తులను అనుమతించి పుణ్యస్నానాలాచరించేలా చూస్తే ఎలా ఉంటుందనే కోణంలో ఆరా తీశారు. తుంబురుతీర్థ ముక్కోటి మార్చి,ఏప్రిల్ నెలల్లో పాల్గుణ పౌర్ణమి, చైత్ర పౌర్ణమి రోజుల్లోమాత్రమే అనుమతించడం వల్ల చాలామంది భక్తులు తుంబుతీర్థంను సందర్శించలేకపోతున్నారని తెలుసుకున్నారు.

ఆ రెండుప్రత్యేక రోజుల్లో సుమారుగా 25వేల మంది వరకు భక్తులు ఈ తీర్థంలో పవిత్ర స్నానాలాచరిస్తారు. రిజర్వు ఫారెస్ట్‌లో ఉండటంతో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా టిటిడి పెద్దఎత్తున ఏర్పాట్లుచేస్తుంది. నిరంతరాయంగా అన్న ప్రసాదాలు, మజ్జిగ,తాగునీరు, వైద్య శిబిరాలు వంటివి సౌకర్యాలు కల్పిస్తారు.

## నవ వధువు, శ్రీ చైతన్య లెక్చరర్ ఆత్మహత్య

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:**కుటుంబ కలహాల కారణంగా నవ వధువు ఆత్మహత్య చేసుకున్న ఘటన కృష్ణాజిల్లాలో చోటు చేసుకుంది. వివాహం జరిగిన ఐదు నెలలకే తమ బిడ్డ చనిపోవడంతో వధువు కుటుంబ సభ్యులుకన్నీటి పర్యంటమవుతున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు.వివరాల ప్రకారం...ఉయ్యూరుకు చెందిన వర్రే శ్రీవిద్యతో అరుణ్‌కుమార్ వివాహం జరిగింది. ఐదు నెలల క్రితమే ఘనంగా వీరి పెళ్ళి వేడుక జరిగింది. శ్రీవిద్య(24) ఉయ్యూరు లోని శ్రీ చైతన్య కాలేజీలో లెక్చరర్‌గా పనిచేస్తోంది. అరుణ్‌కుమార్ కలవపాముల గ్రామంలో విలేజ్ సర్వేయర్‌గా ఉన్నారు. అయితే వీరికి వివాహం జరిగిన నాటి నుంచే అత్తారింట్లో కుటుంబ కలహాలు జరుగుతున్నాయి. ఈ కారణంగా ఆమె...ఆదివారం రాత్రి ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటనపై సమాచారం అందడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఆమె మృతదేహాన్ని పోస్ట్‌మార్టం కోసం ఉయ్యూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేపట్టినట్లు చెప్పారు. ఇక,వివాహం జరిగిన ఐదు నెలలకే ఇలా తమ కూతురు చనిపోవడంతో కుటుంబ సభ్యులు...కన్నీటి పర్యంతమవుతున్నారు.

# రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్, అతని సోదరుడు మృతి


**చెన్నై అపోలో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్**



ఏఎస్ హుమయూన్,షాజహాన్‌లు (ఫైల్)

**పీలేరు ఆగస్టు 4 ప్రభాతవార్త :** తమిళనాడులో జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో పీలేరు మాజీ సర్పంచ్ ఏఎస్ హుమయూన్, అతని సోదరుడు షాజహాన్ మృతి చెందారు. ఇదే ప్రమాదంలో మాజీ సర్పంచ్ కుమారుడు హబీబ్ బాష తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బంధువుల కథనం మేరకు సోమవారం జరిగిన ఘటనా వివరాలు ఎలా ఉన్నాయి. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ హుమయూన్ వైద్యం కోసం సోమవారం తెల్లవారుజామున పీలేరు నుంచి కారులో చెన్నైకు బయలుదేరారని తెలిసింది. వీరి వాహనం తిరుపతి చెన్నై రహదారిలోని తిరువళ్లూరు జిల్లా, తిరుత్తణి సమీపంలోని ఆర్కాడ్ కుప్పం దగ్గర రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీని ఢీకొన్నట్లు సమాచారం. ఈ ఘటనలో కారు ముందు పదం నుజ్జు నుజ్జు అయ్యిందని, కారులో ప్రయాణిస్తున్న మాజీ సర్పంచ్ సోదరుడు షాజహాన్ ఘటనా స్థలంలోనే మృతి చెందాడని, తీవ్రంగా గాయపడిన మాజీ సర్పంచ్, ఆయన కుమారుడిని అంబులెన్స్‌లో తిరుత్తణి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. చికిత్స పొందుతూ హుమయూన్ మృతి చెందారు. హబీబ్ కు ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం చెన్నై అపోలో ఆసుపత్రికి తరలించినట్లు తెలియవచ్చింది. హుమయూన్, షాజహాన్ సోదరుల మృతదేహాలకు పంచనామా నిర్వహించి బంధువులకు అప్పగించినట్లు సమాచారం. ప్రమాదం జరిగిన సంఘటన పీలేరు పట్టణంలో దావానలంలా అల్లుకుంది. మృతుల పూర్తి సమాచారం సమయానికి అందకపోవడంతో పట్టణంలో రకరకాల పుకార్లు షికార్లు చేశాయి. ఆ ఘటనలో ఐదుగురు వ్యక్తులు మృతి చెందినట్లుగా కూడా జోరుగా ప్రచారం సాగింది. పీలేరు మేజర్ గ్రామ పంచాయతీకి హుమాయూన్ 2001, 2010లో రెండు పర్యాయాలు సర్పంచ్ గాను, ఒక పర్యాయం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులుగా, సర్పంచుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా, వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శిగా కూడా పనిచేశారు. ఇతనికి భార్య, ముగ్గురు కుమారులు, కోడళ్ళు ఉన్నారు.

## తిరుమలలో జోరువాన ఆలయ పరిసరాలు జలమయం



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో అల్పపీడనం ప్రభావంతో సోమ వారం మధ్యాహ్నం జోరు వాన తిరుమ లలో కురిసింది. సుమారు అర్థగంటసమయం కుండపోత వాన కురిసింది. ఉదయం నుండి మేఘావృతమైన ఆకాశం మధ్యాహ్నం 12గంటల ప్రాంతంలో ఒక్కసారిగా వరుణ దేవుడు పలకరించాడు. జోరువానలో భక్తులు పులకించారు. చల్లటిగాలులు వీస్తు న్నాయి. తిరుమల కొండపై జోరువానతో ఆలయం పరిసరాలు వర్షపునీటితో భక్తులు ఆనందం చెందారు. వర్షంతో భక్తులు ఆలయంలోపలకు, వెలుపలకు తడుస్తూ సేదదీరారు.

# తిరుమల సమాచారం

## పవిత్రోత్సవాలకు అంకురార్పణ



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తెలిసీ తెలియకో భక్తులు, ఆలయ సిబ్బందిచేత కలిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎటువంటి భంగం వాటిల్లకుండా జరిపించే పవిత్రోత్సవాలకు సోమవారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ జరిగింది. ఆలయ అర్చకులు, అధికారులు సాయంత్రం విశ్వక్సేనులతో కలసి ఆలయానికి నైరుతిమూల ఉన్న వసంతోత్సవ మండపంలో ఈ అంకురార్పణ నిర్వహించారు. నేటినుండి మూడురోజులు పవిత్రోత్సవాలు అత్యంత శాస్త్రోక్తంగా జరిపిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ అధికారులు పాల్గొన్నారు.

## టిటిడి ఆలయాలకు చేరిన సౌభాగ్యం పూజాసామగ్రి

**- 8న వరలక్ష్మీవ్రతంరోజు మహిళలకు పంపిణీ**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్త ప్రతినిధి:** శ్రావణమాసంలో పవిత్ర మైన వరలక్ష్మీపర్వదినాన్ని "సౌభాగ్యం"పేరుతో మహిళలకు సారే అందించేందుకు టిటిడి ఏర్పాట్లు చేసింది. ఇందులో భాగంగా సౌభాగ్యవతులకు గాజులు, పసుపు, కుంకుమ, కంకణాలు, పసుపుదారాలు, అక్షింతలు, పుస్తకప్రసాదాలను తిరుపతి పరిపాలన భవనం నుండి టిటిడి పరిధిలోని తెలుగురాష్ట్రాల్లోని 51 ఆలయాలకు సోమవారం పంపించారు. వరలక్ష్మీవ్రతం సందర్భంగా టిటిడి,హిందూ ధర్మప్రచారపరిషత్ సంయుక్తంగా సౌభాగ్యం నిర్వహిస్తోంది. వీటిని ఓ దాత సహకారంతో టిటిడికి విరాళంగా అందించారు. అన్ని ఆలయాల్లో అధికారులు ఇందుకు ఏర్పాట్లుచేస్తున్నారు.

## భక్తులకు మెరుగైన సౌకర్యాలు - శ్రీవారి దర్శనంతో అంతా సుభిక్షం - ఒడిశా, కర్ణాటక గవర్నర్లు



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** సామాన్యభక్తులకు తిరుమలలో మెరుగైన సౌకర్యాలు కల్పించారని, స్వామివారి దర్శనం కూడా సులభతరం చేసి సంతృప్తికరంగా చేయిస్తున్నారని కర్నాటకరాష్ట్ర గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్, ఒడిశ్శా గవర్నర్ కంభంపాటి హరిబాబు తెలిపారు. శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకుంటే అంతా సుభిక్షంగా ఉంటుందని, అందరికీ మంచి జరుగుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సోమవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనాల ప్రారంభసమయంలో కుటుంబసభ్యులతో కలసి ఆలయం వద్దకు చేరుకున్న ఇరురాష్ట్రాల గవర్నర్లకు టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం స్వాగతం పలికారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు వసతికల్పన ఒఎస్‌డి సత్రానాయక్ శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అన్నప్రసాదం రుచి నాణ్యతపై భక్తులు సంతోషం

**- అన్నప్రసాదం ట్రస్ట్‌కు దాతగా టిటిడి ఇఓ విరాళం**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవారి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులకు ఆకలి అనేది తెలియకుండా రుచిగా శుచిగా అన్నప్రసాదాలు అందిస్తున్న ఎస్వీఅన్నప్రసాదం ట్రస్ట్‌కు టిటిడి ఇఓ జె.శ్యామలరావు తనవంతుగా విరాళాలిచ్చారు. దాతగా మారిన ఇఓ తన చరవాణినుండి కియోస్క్‌ద్వారా విరాళం ఇచ్చి మిగిలిన దాతలకు స్ఫూర్తిగా నిలిచారు. సోమవారం మధ్యాహ్నం టిటిడి ఇఓ శ్యామలరావు, అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, అన్నప్రసాదం డిప్యూటీ ఇఓ రాజేంద్రతో కలసి అన్నప్రసాద భవనాన్ని తనిఖీ చేశారు. ఇక్కడ భక్తులు స్వీకరిస్తున్న అన్నప్రసాదాలను గమనించారు. భక్తుల నుండి అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. భక్తులతో కూర్చుని ఆ ఇద్దరు అధికారులు అన్నప్రసాదాలను స్వీకరించారు. భవనంలో క్యాలైన్లు, పరిశుభ్రత, ముడిసరుకుల నిల్వగది తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఐఒసి ఆధ్వర్యంలో నిర్మాణమవుతున్న గ్యాస్‌ప్లాంట్‌ను ఇఓ అదనపు ఇఓ పరిశీలించారు.

## రాష్ట్రంలో విద్వేషాలు ప్రబలకుండా చూడాలి

**- తిరుమలలో మంత్రి పార్థసారథి**



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2047 విజన్ దిశగా పథకం ప్రకారం ముందుకు వెళుతోందని, ఇందుకు శ్రమిస్తున్న ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడుకు అన్ని విధాలా శక్తిసామర్థ్యాలు ప్రసాదించాలని ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు రాష్ట్రసమాచార గృహనిర్మాణశాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా విద్వేషాలు ప్రబలకుండా చూడాలని, ఎవరైనా విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేసినా అటువంటి ప్రయత్నాలను భగవంతుడు అణగదొక్కేలా వుండాలని కోరుకున్నానన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర, స్వర్ణాంధ్రలో భాగంగా యువత అందరూ అభివృద్ధి చెందాలనే దిశగా సిఎం తపిస్తున్నారని,ఆయన కలనెరవేరాలని ప్రార్థించానన్నారు. వర్షాలు కురిసి వర్షపాతం జిల్లాలో నమోదై, రిజర్వాయర్లన్నీ నిండి నీటితో కళకళలాడుతున్నాయని ,రైతులు కూడా వ్యవసాయంతో పాడిపంటలతో బాగుండాలని ఆకాంక్షించారు.

## దేవునిచెంత కుమారుడికి హానుఅబ్బవరం నామకరణం



**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం ఇష్టదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని కుమారుడితో కలసి దర్శనం చేసుకోవడం ఆనందంగా ఉందని, స్వామివారి చెంత కుమారుడికి హాను అబ్బవరం అని నామకరణం చేశామని సినీనటుడు కిరణ్ అబ్బవరం దంపతులు తెలిపారు. టాలీవుడ్ నటుడు కిరణ అబ్బవరం, సతీమణి నటి రహస్య దంపతులు చిన్నారి బాబుతో కలసి సోమవారం తిరుమలకు వచ్చారు.ఉదయం విఐపి బ్రేక్‌లో ఆలయంలోనికి చేరుకున్నారు. ఆలయ అధికారులు శ్రీవారి దర్శనం చేయించారు.అనంతరం వేదాశీర్వచనం, స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ
ఆపరేషన్ సర్కిల్ : విశాఖపట్నం
పత్రికా ప్రకటన
శ్రీ కొండ్రి వెంకట సత్యనారాయణ (ఉద్యోగి ID సంఖ్య: 1074989), అసిస్టెంట్ లైన్‌మన్, భీమిలి సెక్షన్ కార్యాలయం, ఆపరేషన్ డివిజన్, జోన్-III, విశాఖపట్నం వారు 04.01.2023 ఉదయం (F.N) నుండి ఎటువంటి ముందస్తు అనుమతి లేకుండా విధులకు హాజరుకాకుండా అనధికారికంగా గైర్హాజరయ్యారు. ఈ గైర్హాజరు కాలం ఒక సంవత్సరాన్ని మించిందని, మరియు ఆయన నుండి విధులకు హాజరయ్యే ఉద్దేశంతో ఎటువంటి స్పందన లేకపోవడం వల్ల, APEPDCL ద్వారా స్వీకరించబడిన APSEB నియమావళి 28 (3) (a) నిబంధనకు అనుగుణంగా ఆయనను 04.01.2023 ఉదయం నుండి స్వచ్ఛందంగా ఉద్యోగం నుండి రాజీనామా చేసినవారిగా (Deemed to have Resigned) పరిగణిస్తూ నోటీసు జారీ చేయబడింది. ఆ నోటీసును ఆయన చిరునామాకు పంపినప్పటికీ, "ఆ చిరునామాలో అలాంటి వ్యక్తి లేరు" అని కారణంతో తిరిగి వచ్చింది. ఇప్పటివరకు ఆయన నుండి ఎటువంటి స్పందన లేకపోవడం వల్ల, ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 7 రోజులలోపు ఆయన తగిన వివరణను సమర్పించాలి, లేనిపక్షంలో శాఖా నిబంధనల ప్రకారం తగిన తదుపరి చర్యలు తీసుకోబడతాయని తెలియజేయబడుతున్నది.
Advt-60
సం/- పర్యవేక్షక ఇంజనీర్

వార్త

సలహా ఇచ్చేటప్పుడు విచక్షణ పాటించాలి,
స్వీకరించేటప్పుడు వినమ్రంగా ఉండాలి.

- స్వామి వివేకానంద

# కష్టాల సాగులో తిప్పలెన్నో!

ఉత్తమ్ కేతీ, మధ్యం వ్యాపారి, అధమ్ ఉద్యోగి' అన్నారు వెనకటికి పెద్దలు. ఏ కుటుంబంలో ముగ్గురు పిల్లలు ఉంటే అందులో తెలివిగల ఉత్తముడైన వాడిని వ్యవసాయానికి, మధ్యమంగా ఉన్నవాడిని వ్యాపారంలోకి, ఈ రెండు పనులూచేతకాని వాడిని అధమంగా ఉద్యోగంలోకి పంపాలని పాతకాలం పెద్దలుభావించేవారు. అలాగే చేసేవారు. కానీ ఈనాటి పరిస్థితులు అందుకు పూర్తి విరుద్ధంగా మారిపోయాయి. ఏ అవకాశం లేక, జీవనోపాధి లేక, మరోదారి లేక, విధిలేని పరిస్థితుల్లోనే అధికశాతం యువత వ్యవసాయంలో మిగిలిపోతున్నారు. స్వాతంత్ర్యం సాధించి ఎనిమిది దశాబ్దాలు పూర్తికావస్తున్నా సాంకేతికంగా ఎంతో అభివృద్ధి సాధించామని చెప్పుకుంటున్నా రైతుల జీవనం రోజురోజుకు దినదినగండంగా మారిపోతున్నది. ఎన్ని ప్రాజెక్టులు కట్టినా, మరెంతగా సాగునీటి సౌకర్యాలను పెంపొందించినా నేటికీ వ్యవసాయం దైవాధీనంగానే కొనసాగుతున్నది. వరుణదేవుడు దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన పరిస్థితుల నుంచి అధిక శాతం రైతులు నేటికీ బయటపడలేకపోతున్నారు. ప్రధానంగా పర్యావరణంలో సంభవిస్తున్న మార్పుల కారణంగా రుతుపవనాలు గతులు తప్పుతున్నాయి. అయితే అనావృష్టి, లేకుంటే అతివృష్టిగా అన్నట్లుగా ప్రకృతి వ్యవహరిస్తున్నది. అయితే ఈయేడాది రోహిణికార్తె కంటేముందే వర్షాలు ఆరంభం కావడంతో రైతులు ఉత్సాహంతో ఖరీఫ్ సాగుకు ముందుకు సాగారు. అంతేకాదు అటువాతావరణ శాస్త్రజ్ఞులు కానీ, ఇటు పంచాంగ పండితులు కానీఈసారి సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని సెలవివ్వడంతో రైతుల్లో నూతనోత్సాహం రేకెత్తించింది. మొత్తంమీద ఈ యేడాది సాగు ఆశాజనకంగా ఉంటుందని ఆశించారు. దీంతో రైతులు జొన్న, మొక్కజొన్న, రాగి, పెసర లాంటి మెట్ట పంటలతోపాటు పత్తి, మిర్చి వంటి వాణిజ్యపంటలు విత్తడమేకాక వరినారు కూడా పెద్దఎత్తున పోశారు. ప్రభుత్వపరంగా రైతులకు రుణసహాయం అంతంత మాత్రమే అయినా తలతాకట్టుపెట్టి, ప్రైవేట్‌వ్యక్తుల నుండి అప్పులు తెచ్చి సాగు చేశారు. ఎరువులు, క్రిమిసంహారక మందుల కొరత లేకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలన్నీ తీసుకుంటామని పాలకపెద్దలు హామీలిచ్చారు. కాంప్లెక్స్ ఎరువుల కొరత లేకపోయినా యూరియా కొరత తీవ్రంగానే ఉంది. రైతులు లైన్లల్లో గంటల తరబడి నిలబడి పరిమితంగా యూరియా బస్తాలు తీసుకోవాల్సి వస్తున్నది. అవసరం మేరకు సరఫరా జరగడం లేదనే చెప్పొచ్చు. అది రాష్ట్ర ప్రభుత్వ బాధ్యతారాహిత్యమని కేంద్రం. లేదు రాష్ట్ర ప్రభుత్వం కోరినంత యూరియా పంపినట్లుకేంద్రం చెబుతున్నది. ఈ పరిస్థితుల్లో గంపెడు ఆశతో ఎదురు చూస్తున్న వర్షాలు కన్పించకుండాపోయాయి. అయినా రైతులు ఆశతో ఈ రోజుకాకపోతే రేపు వర్షాలు వస్తాయి, కాలం మళ్లీ వెనక్కురాదనే ఉద్దేశ్యంతో వ్యవసాయ కార్యక్రమాలు కొనసాగిస్తూనే ఉన్నారు. ఇంకొకపక్క శ్రీశైలం, జూరాల, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు నిండి నీటి కళతో కళకళలాడుతున్నాయి. ఆ ఆయకట్టు రైతులకునీటి విషయంలో ఇబ్బందులు లేవు. కానీ మెట్టపంటల రైతుల పరిస్థితి ఏమిటి? లక్షలాది ఎకరాల్లో కోట్లాది రూపాయల వ్యయంతో విత్తినపంటల మొక్కలు వాడుమొఖం పడుతున్నాయి. నీటి చినుకు కోసం అర్రులు చాస్తున్నాయి. కొన్ని ప్రాంతాల్లో కుండలతో నీరుతెచ్చి పోసి మొలకలను కాపాడుకుంటున్నారు. ముఖ్యంగా పత్తి, మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో మెట్టపంటలు మాడుబారిపోతున్నట్లు వార్తలు అందుతున్నాయి. కానీ రోజూ మబ్బులు కన్పిస్తున్నాయి. ఆశలు పెంచుతున్నాయి. ఆకాశంవైపు రైతులు ఎదురు చూస్తూనే ఉన్నారు. కానీవర్షాలు మాత్రం ఇతర రాష్ట్రాల్లో భారీగా కురుస్తున్నాయి. ఉత్తరాది రాష్ట్రాలతోపాటు విదేశాల్లో కూడా ఈవర్షాలతో వస్తున్న వరదలు బీభత్సం సృష్టిస్తున్నాయి. అయితే సోమవారం నుండి తెలుగురాష్ట్రాల్లో కురుస్తున్న వర్షాలు కొన్ని ప్రాంతాల రైతులకు ఊరటనిస్తున్నాయి. ఈ వర్షాలు కుంభవృష్టిగా కురిస్తే మెట్టపంటలకు మళ్లీ ఇబ్బందులే. ప్రకృతి సహకరిస్తేనే అన్నదాతలు బయటపడతారు. ఇదంతా ఒక ఎత్తు అయితే మరోపక్క తోటి మనిషి చేస్తున్న దోపిడీతో రైతులు కుదేలైపోవడం సర్వసాధారణమైంది. విత్తేదగ్గర నుంచి విక్రయించే దాకా అనేక మోసాలకు లోనవుతున్నారు. మరో జీవనోపాధి లేక, రాక, ఏ అవకాశం లేకనే గ్రామాల్లోనే ఉంటున్నారు. ఈ పరిస్థితికి విధానాలనే కారణమనే విమర్శలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సంస్కరణలు ప్రారంభించినప్పటి నుంచి వ్యవసాయం మరింత క్షీణిస్తుందనే వాదనలు వినిపిస్తున్నాయి. అలాని పాలకులు వ్యవసాయం పట్ల ఏమీ చేయడం లేదని చెప్పడం లేదు. అటు కేంద్రం కానీ, ఇటు రాష్ట్ర ప్రభుత్వాలు కానీ రైతు సంక్షేమమే తమ ధ్యేయమని చెప్పుకుంటూ ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి లక్షలాది కోట్లు వెచ్చించారు, వెచ్చిస్తున్నారు. సబ్సిడీలతో వ్యవసాయ పరికరాలు అందించే కార్యక్రమం ఏనాటి నుంచో కొనసాగుతున్నది. ఉచిత విద్యుత్, రైతు భరోసా, రుణమాఫీ లాంటి పథకాలు ప్రవేశపెట్టి రైతులను ఆదుకునేందుకు తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎన్నోప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇంతచేస్తున్నా, ఇన్ని ప్రోత్సాహకాలు ఇస్తున్నా రైతుల పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా లేదు. రోజురోజుకు అన్నదాత కృంగిపోతున్నాడు. ఆత్మహత్యలు జోరందుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు మూలాల్లోకి వెళ్లి ఆలోచించాలి. రైతులకు కావాల్సింది వాచా వాత్సల్యం కాదు. రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవడం దేశానికి ఏమాత్రం క్షేమంకాదు.

సంకల్ప బలం ఉన్నవారు అన్నిటినీ తనకు అనుకూలంగా మలచుకోగలరు. సంకోచించే మనస్సుతో పనిచేసే వాడికి కార్యనాశనం తప్పదు.



సోక్రటీస్

భయం వల్ల పొందే ఆధిపత్యం కంటే, అభిమానంతో లభించే ఆధిపత్యం ఎన్నో రెట్లు ఉత్తమమైనది.



మహాత్మా గాంధీ

## ప్రజావాక్కు



### పంట పొలాల్లో కరెంట్ పోల్స్

రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోని గ్రామాలలో పంట పొలాల్లో మధ్యలోమెయిన్ లైన్ కరెంటుపోల్స్ ప్రమాదకరంగా వుండి వంగి ఉన్నాయి. అసలే ఇది వానాకాలం. ఈ సమయంలో ప్రమాదవశాత్తు భారీ వర్షానికి గాని, ఈదురు గాలులకు గాని వైర్లు తెగి, నేల మీద పడితే మనుషుల, పశువుల ప్రాణాలుపోయే ప్రమాదంలేకపోలేదు. గతంలో ఎంతోమంది మృత్యువాత పడ్డారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు తక్షణమే స్పందించాలని రైతులు కోరుతున్నారు. ఇందులో భాగంగా ప్రమాదాలు జరగకుండా వెంటనే అధికారులు ఫీల్డ్ విజిట్ చేసివంగి ఉన్న కరెంటుస్థంభాలను గుర్తించి సరిచేయాలి.

- కామిడి సతీష్ రెడ్డి, భూపాల్‌పల్లి జిల్లా

### జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి

పంతొమ్మిదివందల తొంభైఆరు డీఎస్సీ ద్వారా నవంబర్ ఒకటవ తారీఖున సెకండరీ టీచర్లుగా జాయిన్ అయ్యి 2002 నవంబర్ 1న స్కూల్ అసిస్టెంట్లుగా ప్రమోషన్ పొందిన టీచర్లు తమ జూనియర్ల కంటే తక్కువ వేతనం పొందుతూ ఉన్నారు. దానికి ప్రధాన కారణాల్లో ఒక కారణం అప్రెంటిస్ టీచర్లకు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలానికి ఇచ్చిన రెండునోషనల్ ఇంక్రిమెంట్లు రెండు సంవత్సరాల అప్రెంటిస్ కాలం పూర్తిఅయిన తర్వాత వారికి ఇవ్వబడిన తొలి జీతానికి ఒకేసారి రెండు ఇంక్రిమెంట్లు నోషనల్‌గా కలపడంవల్ల జరిగింది. పిఆర్సి వలన లోపాలు ఏర్పడినప్పుడు కమిటీవేస్తారు. ఆ కమిటీ అధికారులు కూడా సరిగా వివరణ ఇవ్వకపోవడం వల్ల ఇలాంటి ఇబ్బందులుజరుగుతున్నాయి. ఏదిఏమైనప్పటికీ సీనియర్లకు ఎక్కువ జీతం జూనియర్లకు తక్కువ జీతం ఉండాలి.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### చమురు నిల్వలపై ఆధిపత్యం

పశ్చిమాసియా మంటలు వచ్చే కాలంలో కూడా ఆరే సూచనలు కనిపించడం లేవు. ఒకవైపు అస్తిత్వ కాంక్ష, ఒకవైపు బలమైనశక్తిగా నిలవాలని ఇరాన్ కోరుకుంటుండగా మరోవైపు ఆధిపత్యంచేజారిపోతుంది అని అమెరికా లాంటి దేశాలు భయపడుతున్నాయి. వాటికి కావలసింది ఇరాన్ బలపడడం కాదు ఆ దేశంలో ఉన్న ఖనిజ ,చమురు నిల్వల పైన ఆధిపత్యం అని గమనించాలి.

- భారత అవినాష్, జనగామ

### లోపభూయిష్టం

పరిపాలనా సౌలభ్యం కోసం, రక్షణ కోసం, సంపద కోసం ఏ దేశమైనా కొన్ని అవసర చర్యలు తీసుకోకతప్పదు. అటువంటిది అమెరికన్ ట్రంప్ పాలన పదవిలోకి వచ్చినప్పటి నుండి తీసుకునే ప్రతి నిర్ణయం ప్రతీకార ధోరణిలోనే సాగుతోంది. కాని ప్రజాభీష్టానికి అనుగుణంగా మాత్రం లేదు. తప్పని సరిగా కొన్ని దేశాలు తమ సుంకాలు పెంచితే అత్యవసరం లేకపోయినా తానూ అధిక సుంకాలను ఇతర దేశాల మీద వడ్డించడం కక్ష సాధించినట్లుంది. భారత్ తనకు దగ్గర స్నేహితుడంటూనే 25 శాతం తన ఎగుమతుల మీద సుంకం విధిస్తూ తను ప్రేమించే పాకిస్థాన్‌మీద 19శాతం మాత్రమే వసూలు చేస్తాడట. ఇదెక్కడి న్యాయం? భారత్ రష్యా నుంచి చమురునుకొంటే పెనాల్టీ కట్టాలట. ఇది మరో వింత నిర్ణయం. అమెరికా మీదఆధారపడే చిన్న దేశాలు సైతం ట్రంప్ మీద విరుచుకుపడుతున్నాయి. భారత్ లాంటి పేరెన్నికగన్న పెద్ద ప్రజాస్వామ్యం అణిగిమణిగి ఉండటానికి కారణం ఏమిటి?

-ఎన్. రామలక్ష్మి,సికింద్రాబాద్

### ఇది ఒక మిథ్య

8వ వేతన సంఘ సిఫార్సులు వాటి అమలుకు సంబంధించిన విషయాలు ఎవరికి తోచిన విధంగా దానిపై విశ్లేషణలు ఇస్తూ వీడియోలు, ఇన్‌స్టాగ్రామ్‌లు పెట్టేస్తూ ఏదో అక్కడికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాలు ఆకాశాన్ని తాకుతున్నాయి అంటూ విపరీత పనికి రాని జ్యోస్యాలు చెప్పుతూ ధరల పెరుగుదలకు, రాష్ట్ర ఉద్యోగులను రెచ్చ గొట్టే విధంగా ఉంటున్నాయి. ఏదో సామెత 'ఆలు లేదుచూలు లేదు'అన్నట్లుగా ఉంటోంది. కమిటీ వేస్తే కమిటీ సభ్యులకు తీరిక ఉండదు. వారు ఉంటే కాబినెట్ సభ్యులు ఉండరు, వీరు ఉంటే యూనియన్ లీడర్ ఉండరు.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### ముదురుతున్న బనకచర్ల వివాదం

ఈ మధ్యకాలంలో రెండు తెలుగు రాష్ట్రాల మధ్య బనకచర్ల ప్రాజెక్టువివాదంతీవ్రమవుతూ,ప్రజల్లో ఆందోళన పెరుగుతోంది. గోదావరి నదిలో వృథాగా సముద్రంలో కలిసిపోతున్న నీటిని వినియోగించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గోదావరి బనకచర్ల ప్రాజెక్టును ప్రతిపాదించింది. ఇదే సమయంలో, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గోదావరిలో మిగిలిన నీటిని రెండు రాష్ట్రాలు వినియోగించుకోవచ్చని, కూర్చుని చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవచ్చని సూచిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

మనవి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# డిజిటల్ విద్య సాధ్యమేనా?

**సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడ తారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞా నాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది.**



డాక్టర్ మోటె చిరంజీవి

కాలం మారుతుంది, కాలానికి అనుకూలంగా విద్యలో కూడా అనేక మార్పులు వస్తున్నాయి. రోజు రోజుకు విద్యార్థుల్లో కూడా కాంపిటీషన్ పెరుగుతుంది. దాన్ని అధిగమించడానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నారు అధ్యాపకులు. ఇలా పట్టణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలు మొదలు కొని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి పాఠశాలలకు కూడా డిజిటల్ తరగతులతో బోధన చేపట్టి, విద్యార్థుల్లో నైపుణ్యాలను అలవరుస్తున్నారు. కరోనా సమయంలో కూడా ఈ డిజిటల్ తరగతుల కీలకంగా పని చేశాయి. గూగుల్, జూమ్ యాప్ ద్వారా ఇంటిదగ్గర ఉన్నటువంటి పిల్లలకు సైతం పాఠాలు బోధించారు. ఈ విధంగా ఆన్‌లైన్ క్లాసులకు ఆజ్యం పోయడం జరిగింది. ఇలా పాఠశాల, కళాశాల విద్యార్థులకు ఇంట్లోనే పాఠాలు వినేటువంటి పరిస్థితి కలిగింది. ప్రైవేటు పాఠశాలలే కాకుండా ప్రభుత్వ, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో కూడా విద్యార్థులకు సులభతరంగా విద్యా బోధనలు అందించడానికి పలు రకాలుగా పాఠాలను బోధిస్తున్నారు. అందులో సులభతరంగా విద్యాబోధన చేయడానికి ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో ప్రభుత్వ పాఠశాల తరగతి గదుల్లో డిజిటల్ విప్లవం వచ్చింది అనడంలో అతిశయోక్తి లేదు. విద్యార్థులకు సులభతరంగా పాఠ్యాంశాలు బోధించడానికి ఎంతగానో ఉపయోగపడుతుంది. విద్యలో సాంకేతిక పురోగతి కోసం పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు ఐక్యంగా నిలబడి, అధ్యాపకులు సైతం అండగా ఉన్నప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. అందుకోసం అధ్యాపకులకు నూతన టెక్నాలజీని కూడా బోధిస్తున్నారు. సాంకేతిక విప్లవం ఇంకా వెనుకబడి ఉన్న అనేక పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలలో ప్రధాన సవాళ్లు ఉన్నాయి. ఉపాధ్యాయులు తరగతి గదిలో ఆధునిక విద్యా సాధనాలను ఉపయోగించడానికి వెనుకాడతారు. అలా వెనకాడకుండా ఉండడానికి, సాంకేతిక పరిజ్ఞానాలను ఉపయోగించడానికి, వారికి సరైన శిక్షణ ఇస్తున్నారు. గతంలో వనరులు, మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ లేకపోవడం వల్ల తరగతి గదులకు ఇంత సుసంపన్నమైన సాంకేతికత అందుబాటులో లేకుండా పోయింది. కానీ ప్రస్తుతం అలాంటి ఇబ్బంది ఏమీ లేదు. భారతదేశం డిజిటల్ మయమైంది. వేగవంతమైన సాంకేతిక పురోగతి యుగంలో మన పట్టణ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నందున, నగరాలు, గ్రామీణ ప్రాంతాల మధ్య ఉన్న విస్తారమైన విద్యా అంతరాన్ని తగ్గించడంపై మనం దృష్టి పెట్టవలసిన సమయం ఆసన్నమైంది. ప్రపంచీకరణ ద్వారా గుర్తించబడిన యుగంలో, ఏ బిడ్డ అయినా, వారి భౌగోళిక అంశాలతో సంబంధం లేకుండా, నాణ్యమైన విద్యకు దూరంగా ఉండకూడదనే ఉద్దేశంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ నిధులు కేటాయిస్తూ, అందులో చదువుతున్నటువంటి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో కూడినటువంటి విద్యను అందుబాటులోకి తెచ్చింది. ప్రభుత్వ పాఠశాలల్లో స్మార్ట్ తరగతి గదుల పరిచయం ఆశాకిరణంగా ఉద్భవించింది. ఈ వినూత్న సెటప్‌లు మన దేశంలోని మారుమూల



ప్రాంతాలలోని విద్యార్థులకు సాధికారతను కల్పిస్తాయి. దృశ్య, అభ్యాస అనుభవాలు, ఇంటరాక్టివ్ వాతావరణాల ద్వారా మెరుగైన అవగాహనను అందిస్తాయి. గ్రామీణ విద్యలో సాంకేతికతను సమగ్రపరిచే మార్గంలో సవాళ్లు లేకుండా లేవు. పరిమిత మౌలిక సదుపాయాలు, నిరంతర విద్యుత్ సరఫరా నుండి డిజిటల్ అక్షరాస్యతకుఅడ్డంకులను అధిగమిస్తూ విద్యార్థులకు అవసరమైన పుస్తకాలు, బ్యాగులు ఇలా అన్ని సమకూర్చుతూ మరోపక్క బోధన పద్ధతుల్లో కూడా వినూత్న పద్ధతులు పాటించేలా అనేక విద్యా ప్రమాణాలను పాటిస్తూ, గురుకులాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతుంది. కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ స్కూళ్లను తీర్చిదిద్దడం జరిగింది. కంప్యూటర్ ల్యాబ్‌తో పాటు, ట్యాబ్ ద్వారా, బై జ్యూస్ కంటెంట్ విద్యార్థులకు బోధించేందుకు ప్రతి తరగతిగదిలో ఐఎఫ్ ప్యానల్, స్మార్ట్‌టీవీలను ఏర్పాటు చేసి విద్యను అందిస్తున్నారు. ప్రొజెక్టర్ ద్వారా లైవ్ క్లాస్‌లను కూడా అందుబాటులోకి తేవడం జరిగింది. విద్యార్థికి ఏదైనా అర్థంకానప్పుడు అడిగే విధంగా కూడా ఉండి, వారికి వచ్చిన డౌటును క్లారిఫై చేసుకోవడం జరుగుతుంది. విద్యార్థుల ఆదరణ సైతం డిజిటల్ పద్ధతుల ద్వారానే తీసుకోవడం జరుగుతుంది. ఈ విధంగా పాఠశాల విద్యార్థుల్లో మెరుగైన ర్యాంకులు రావడం, కళాశాల విద్యార్థులు నీట్, ఐఐటి వంటి పోటీ పరీక్షలలో మంచి ర్యాంకులు సాధించడం, విశ్వవిద్యాలయాలలో చదువుకునేటువంటి డిగ్రీ, పిజి, పిహెచ్‌డి విద్యార్థులు సైతం వారికి తెలియని విషయాలను సైతం తెలుసుకుంటూ వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. ఈ విధంగా కరోనా సమయంలో ఇంట్లోనే ఉండి విద్యను నేర్చుకోవడం జరిగింది. ఇప్పుడు విశ్వవిద్యాలయాల్లో సైతం ఆన్‌లైన్ ఎడ్యుకేషన్ ద్వారా విద్యార్థులకు ఆన్‌లైన్ పాఠాలు బోధిస్తున్నారు. 20వ శతాబ్దపు 3వ పారిశ్రామిక విప్లవం ఇంటర్నెట్ ఆటోమేషన్ టెక్నాలజీలను తీసుకువచ్చింది. డిజిటల్ టెక్నాలజీల విస్తృత వినియోగం కారణంగా, దీనిని డిజిటల్ విప్లవం అని కూడా పిలుస్తారు. కొత్త డిజిటల్ టెక్నాలజీల సహాయంతో ప్రస్తుత వ్యాపార ప్రక్రియలను మెరుగుపరిచే ప్రక్రియను డిజిటలైజేషన్ అంటారు. 20వ శతాబ్దంలో కంప్యూటర్లు విస్తృతంగా వాడుకలోకి వచ్చిన తర్వాత ఇది ప్రారంభమైంది. ఇంతకు ముందు భారత్‌లో ఎంతోమంది విద్యార్థులు పలు రకాల కారణాలతో అర్ధాంతరంగా చదువుకు దూరం అయ్యేవారు. వారికోసం వారు చదువు కొనసాగించడానికి విశ్వవిద్యాలయంలో ఈ డిజిటల్ ఆన్‌లైన్ తరగతులు ఎంతగానో తోడ్పడుతుంది. ఇవే కాకుండా సీట్లు పొందినటువంటివిద్యార్థులు డిజిటల్ ద్వారా తమకు నచ్చిన విశ్వవిద్యాలయంలో గాని, విద్యాలయాలలో గాని, సంక్షేమ గురుకులాల్లో సీట్లు పొందుతున్నారు. ఈ విధంగా విద్యార్థులకు ఆన్‌లైన్ కోర్సులు విస్తృతంగా అందుబాటులోకి రావడం, ఆన్‌లైన్ కోర్సులను అందించడానికి కేంద్రం ఆధ్వర్యంలో 2016లో మాసీవ్ ఓపెన్ ఆన్లైన్ కోర్సెస్ వేదిక ఏర్పాటు చేశారు. రాబోయే రోజులలో అంతర్జాతీయ విద్యా సంస్థలతో డిజిటల్ పాఠాలను అందించినట్లయితే ఎంతగానో ఉపయోగపడుతుంది. అటువంటి పరిస్థితిని కరోనా సమయంలో చూసాం. ఇప్పుడు మళ్లీ వాడడం జరుగుతుంది. ఏది ఏమైనాప్పటికీ డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానం ప్రతి ఒక్కరికి ఎంతగానో ఉపయోగపడుతుంది. ఇలా ఇంటర్నెట్ సౌకర్యం కలిగి ఉండి, విద్యార్థులకు మెరుగైన సేవలు అందిస్తున్నటువంటి గురుకులాలు, పాఠశాలలు ఉన్నత ప్రమాణాలు పాటించడమే కాకుండా వారిని సమాజంలో ఒక ప్రత్యేకమైన వ్యక్తిగా తీర్చిదిద్దుతున్నారు అధ్యాపకులు. వివిధ రంగాలలో ప్రభుత్వం చేపట్టిన అనేక కార్యక్రమాలు సమాజంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడమే కాకుండా, అణగారిన వర్గాలను ఉన్నతీకరించడానికి వివిధ సామాజిక వర్గాల మధ్య అంతరాన్ని తగ్గించడానికి డిజిటల్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడంపై దృష్టి సారించాయి. ఈవిధంగా విద్యార్థులు, అధ్యాపకులు, డిజిటల్ వ్యవస్థలను ఉపయోగించి, వాటితో బోధించి, ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శప్రాయులుగా నిలుస్తున్నారు. •

# గాజా నరమేధానికి సహకరిస్తున్నదెవరు?

ఫిరోజ్ ఖాన్

గాజాలో ఇజ్రాయెల్ నరమేధానికి పాల్పడుతున్నది. వృద్ధులు, చిన్నారులు, మహిళలు అనే తేడా లేకుండా ప్రజలను హత్య చేస్తున్నది. ఇరవై నెలల కాలంలోనే 60 వేల మందిని పొట్టనబెట్టుకున్నది. అయితే ఇజ్రాయెల్ చేస్తున్న నరమేధానికి భారతదేశానికి చెందిన పలు కార్పొరేట్ కంపెనీల సహకారం ఉందనే తీవ్ర ఆరోపణలు వస్తున్నాయి. జేఎన్‌యూ, ఏఎంయూ, హైదరాబాద్ యూనివర్సిటీలతోపాటు బెంగుళూరు, ముంబైలోని చాలా విద్యాసంస్థల్లో, అనేక ప్రధాన నగరాల్లో ఈ కంపెనీలకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఆయా కంపెనీల ఆఫీసుల ఎదుట సైతం ప్రొటెస్ట్స్ సైతం చేస్తున్నారు. ఆయా కంపెనీల ఉత్పత్తులను బాయ్ కాట్ చేయాలనే డిమాండ్లు వినిపిస్తున్నాయి. అయితే ఇలాంటి ఆరోపణలపై ఆయా కంపెనీలు స్పందించకపోవడం అనేక అనుమానాలకు తావిస్తున్నది. సైలెన్స్ దేనికి సంకేతం అనే ప్రశ్న ఉత్పన్నమవుతున్నది. మౌనం అర్థాంగీకారమేనా? అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. ఇజ్రాయెల్, అక్కడి కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి, గాజా నరమేధానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నారని భారతదేశానికి చెందిన కొన్ని కార్పొరేట్ కంపెనీలపై ప్రధానంగా ఇలాంటి ఆరోపణలు వస్తున్నాయి. ఆయా కంపెనీలు ఇజ్రాయెల్, అక్కడి స్థానికత కలిగిన కంపెనీలతో వ్యాపార సంబంధాలు కలిగి ఉన్నాయి. ఈ కంపెనీలు ఇజ్రాయెల్ కు గాజాలో నరమేధానికి వాహనాలు, డ్రోన్స్, డిఫెన్స్ పరికరాలు వంటి వాటిని సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అంతేకాకుండా సాంకేతిక, సైబర్ సెక్యూరిటీ సేవలు సైతం అందిస్తున్నట్లు సైతం విమర్శలు ఉన్నాయి. గాజా నరమేధంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకారమందిస్తున్నట్లు తీవ్రమైన ఆరోపణలు ఉన్నా ఆయా కంపెనీలు స్పందించడం లేదు. కనీస స్పష్టత ఇవ్వడం లేదు. తాము గ్లోబల్ మార్కెట్‌లో ఉంటున్నందున ఇజ్రాయెల్‌తో, అక్కడి కంపెనీలతో తమ వ్యాపార



సంబంధాలుసాధారణ వాణిజ్య కార్యకలాపాల్లో భాగమేనని ఆయా కంపెనీలు భావిస్తూ ఉండవచ్చు. అయితే ఈ అంశంపై బహిరంగంగా స్పందించడం ద్వారా వ్యాపార ఒప్పందా లకు ఆటంకం కలుగుతుందని ఆయా కంపెనీలు భయపడు తున్నాయనే విమర్శలు వస్తున్నాయి. జెనోసైడ్‌లో ఇజ్రా యెల్‌కు సహకారమందిస్తున్నారనే ఆరోపణలు వచ్చిన వాటి ల్లో భారత్‌కు చెందిన టాప్ కంపెనీలు ఉన్నాయి. ఆయా కంపెనీల్లో కోట్లాది మంది తమ నగదును పెట్టుబడిగా పెట్టి ఇన్వెస్టర్లుగా మారారు. అంతేకాకుండా కోట్లాది మందిఆయా కంపెనీల ఉత్పత్తులను వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయా కంపెనీలు తమ ఇన్వెస్టర్లు, వినియోగదారులకు జవాబు చెప్పాల్సిన అవసరం లేదా అనే ప్రశ్న ఉత్పన్న మవుతున్నది. అయితే బహిరంగంగా ట్రేడ్ చేయబడే సంస్థ లు పారదర్శకతను పాటించాల్సి ఉంటుంది. అంతేకాకుండా బాధ్యత కలిగిన వ్యాపార సంస్థలుగా తమను తాము చెప్పు కునే ఈ కంపెనీలు తమపై వచ్చిన ఆరోపణలకు కచ్చితంగా జవాబు చెప్పాల్సి ఉంటుంది. తద్వారా ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి. మరోవైపు ఈ ఆరోపణలు చట్టపరమైన ఫిర్యాదులుగా మారితే, ఆయా కంపెనీలు తమ వ్యాపార కార్యకలాపాలను బహిరంగంగా లేదా చట్టపరమైన వేదికలపై చెప్పాల్సిన అనివార్య పరిస్థితి నెలకొంటుంది. ఇజ్రా యెల్ సైనిక చర్యలను నరమేధంగా ఆరోపిస్తూ బాయ్‌కాట్, డైవెస్ట్‌మెంట్, శాంక్షన్స్ (బీడీఎస్) ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా బలపడుతున్నది. భారత కంపెనీలకు సంబంధించి కూడా దేశంలో నిరసనలు జరుగుతున్నాయి. బాయ్‌కాట్ మూవ్‌మెంట్ అనేది ప్రస్తుతం ఆయా కంపెనీలపై ఆర్థికంగా అంతగా ప్రభావం చూపెట్టడం లేదు. అయితే రిటైల్ స్టోర్‌ల వద్ద క్రమంగా నిరసనలు పెరిగితే వినియోగదారుల విశ్వాసం దెబ్బతినొచ్చు. ఆయా ప్రాంతాల్లో స్థానికంగా వ్యాపారంపై ప్రభావంపడొచ్చు. అంతేకాకుండా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రతికూల ప్రచారం కంపెనీల బ్రాండ్ ఇమేజ్‌ను దెబ్బతీయొచ్చు. మధ్యప్రాచ్య దేశాల్లో ఆయా కంపెనీలకు ఉన్న వ్యాపార సంబంధాలు, ఒప్పందాలపైనా ఎఫెక్ట్‌పడొచ్చు. ఫలితంగా భవిష్యత్తులో ఆయా కంపెనీలు నష్ట పోయే ప్రమాదమున్నది. ఇందుకోసం ఇన్వెస్టర్ల నమ్మకాన్ని కాపాడేలా ఆయా కార్పొరేట్ కంపెనీలు తమ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్‌ఆర్), ఎన్విరాన్మెంటల్ సోషల్ గవర్నెన్స్‌ప్రమాణాలకు అనుగుణంగా పారదర్శకంగా వ్యవహరించాలి. మానవతా విలువలకు అనుగుణంగా ఈ ఆరోపణలపై స్పష్టతనివ్వాలి. •

# కొత్త పుంతలు తొక్కుతున్న మానవ అక్రమ రవాణా

హరి వెంకటరమణ

దేశంలో ఆంధ్రప్రదేశ్ మానవ అక్రమ రవాణాల గణాంకాలలో ఆంధ్రప్రదేశ్ ఏడవ స్థానంలోనూ, లైంగికత కోసం జరిగే అక్రమ రవాణా విషయంలో మూడవ స్థానంలోనూ వుంది. మానవ అక్రమ రవాణా నిరంతరం కొత్త రూపాలు తీసుకుంటోంది. అయితే కొన్ని రంగాలలో కొంత మంది అక్రమ రవాణాకి గురి అవుతున్నారని గుర్తించారు. అవి ప్రధానంగా వెట్టి కార్మికులుగా ఉండటం, ప్రధానంగా మన చుట్టూ ఇటువంటి కేసులు బయటపడుతూ ఇంకా సభ్య సమాజం ఉలిక్కిపడేట్టు చేస్తున్నాయి. వలసలు, పేదరికం, రుణభారం, స్థానిక అస్థిరతల కారణంగా స్వచ్ఛందంగానే వెట్టికార్మికులుగా తయారవుతున్నారు. ఆ తర్వాత యజమానుల నిర్బంధంలో హాహాకారాలు చేస్తున్నారు. రెండోది లైంగిక దోపిడీ మహిళలను, టీనేజీ అమ్మాయిలను వ్యభిచార గృహాలకు తరలించడం, నిర్బందించడం, మసాజ్ పార్లర్లలో పనిచేయించడం, హోటళ్లు, ప్రేవేటు రిసార్టులలో వారిని ఇందుకు వినియోగించడం జరుగుతోంది. ఇందులో బాధితుల అసలు పేరును, గుర్తింపును కూడా నేరగాళ్లు చెరిపివేస్తున్నారు. ఒకవేళ ఈ చట్రం నుంచి వారు బయట పడినా తిరిగి తమ ఇళ్లకు వెళ్లడానికి వారికి కుదరడంలేదు. మానవ అక్రమ రవాణా బాధిత మహిళలు ఉండే వసతి గృహాలు వారికే నచ్చక వాటి నుంచి కూడా విముక్తం కావాలని వారు తప్పించుకుపోతున్నారు. బాల్యవివాహాలు, బలవంతపు వివాహాలు, ప్రేమ వివాహాలలోని మహిళలు, అమ్మాయిలు కూడా అక్రమరవాణాకు గురవుతున్నారు. వివాహ వ్యవస్థలో స్త్రీకి భద్రత ఉంటుందని ఆదాయ వనరులు తక్కువగా ఉన్న కుటుంబాలు అమ్మాయిలకు పెళ్లిచేస్తే ఆ పెళ్లి అనే బహుమతితో వారిని అక్రమ రవాణా చేస్తున్నారు. ఇక పట్టణ, గ్రామీణ, ఆదివాసీ ప్రాంతాలలో టీనేజ్ అమ్మాయిలను ప్రేమ పేరుతో ఆకర్షించి మెల్లిగా వ్యభిచారంలోకి, లేదా వ్యభిచార గృహాలకు తరలిస్తున్న కేసులు పోలీసులకు, స్వచ్ఛంద సంస్థల దృష్టికి వస్తున్నాయి. చాలా మురికివాడలు, గ్రామాలలో ఆ కేసును లేచిపోవడంగా చూస్తున్నారు. కానీ అది అక్రమరవాణా కోణంలో చూడవలసిన అవసరం ఉంది. బాలికలకు హార్మోన్ ఇంజక్షన్లు ఇచ్చి వారిని వ్యభిచార రొంపిలోకిదించుతున్నారు. పిల్లల అవయవాలు తొలగించి వారిని యాచకులుగా మారుస్తున్నారు. ఇంకా గృహసేవలకు, భిక్షాటన చేయడానికి పిల్లలను, అవయవ వ్యాపారం కోసం అమాయకులను సైతం అక్రమ రవాణాకు ఉపయోగిస్తున్నారు. ఇంకా రొయ్యల పరిశ్రమలలో సైతం వెట్టి కార్మికులు, అక్రమరవా



ణా బాధితులు అడపాదడపా బయట పడుతున్నారు. అలాగే ఇటీవల సైబర్ మోసాలకోసం విదేశాలకు రవాణా చేస్తున్నారు. ఆంధ్రప్రదేశ్ యువతను కాంబోడియా, మయన్మార్, లావోస్, థాయిలాండ్ దేశాలకు తప్పుడు ఉద్యోగాల పేరుతో రవాణా చేసి తీరా వారిని అక్కడకు తీసుకు వెళ్లిన తరువాత సైబర్ మోసాలు చేయడానికి వారిని వినియోగిస్తున్నారు. ఒకవేళ వారు ఆ పనిలో నైపుణ్యత ప్రదర్శించకపోతే వారిని చిత్రహింసలు పెడుతున్నట్లు ఇటీవల ఈ సంఘటనల్లో బయటపడిన బాధితులు పేర్కొనడం గమనార్హం. నిరంతరం తప్పిపోతున్న పిల్లలు, యువతుల సంఖ్య ఏటికేడు ఎక్కువవుతోందే తప్ప తగ్గుముఖం పట్టడం లేదు. 2022లో ఆంధ్రప్రదేశ్‌లో 2,250 మానవ అక్రమ రవాణా కేసులు నమోదయ్యాయి. మొత్తం బాధితుల సంఖ్య 6,036 కాగా ఇందులో పిల్లలు 2,878 మంది, మహిళలు 3,158 మంది. విపత్తులు, రోడ్డుప్రమాదాల కన్నా అత్యంత ప్రమాదకరమైనదీ మనుషుల అక్రమ రవాణా లేదా అపహరణ. ఇది మనదేశంలోనే కాదు, ప్రపంచంలోని అనేక చోట్లఎన్నో ఏళ్లుగా వేళ్లూనుకుంది. దీని వెనుక అత్యంత కిరాతకమైన మాఫియా ముఠాలు పనిచేస్తున్నాయి. ఇది ఒక ప్రాంతానికో, రాష్ట్రానికో, అంతరాష్ట్రానికో పరిమితం కాదు. దేశాలు, ఖండాంతరాలే దాటుతున్నది. మనుషుల అక్రమ రవాణాకు సంబంధించిన వారి జాడ తెలియనప్పుడు ఆ తల్లిదండ్రుల గుండెకోత వర్ణనాతీతం. ఇలా ఎన్నో కుటుంబాలు, ఎందరో తల్లిదండ్రులు కన్నీటి గాథలు ఏటా ప్రతిధ్వనిస్తున్నా. మన ప్రభుత్వాలు ఈ విపత్తుపై దృష్టి పెట్టినదీ, కృషి చేసినదీ నామమాత్రమే. ఈ రాక్షసకాండను నిరోధించి, నేరగాళ్లను కఠినంగా శిక్షించేందుకు అనువైన చట్టాలు తీసుకురావాలని ఐక్యరాజ్యసమితి ఎప్పుడో తీర్మానించింది. ఈ ఒడంబడిక పైన మన దేశం సంతకం చేసింది. 1976నాటి వెట్టి చాకిరీ వ్యవస్థ (నిర్మూలన చట్టం), 1956 నాటి అనైతిక తరలింపు (నిరోధక) చట్టం. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్లు అక్రమరవాణాపై కఠిన శిక్షలను ఖరారు చేసాయి. ఒకసారి అక్రమ రవాణా చట్రంలో ఇరుక్కున్న బాధితులు ఆ ట్రామా నుంచి బయటపడటం చాలా కష్టం, వారి పునరావాసం, పరిహారం వంటి అంశాలలో మన కృషి చాలా పేలవంగా వుంది. బాధితులకు పునరావాసం కల్పించే విషయంలోనూ మనం వెనుకబడి వున్నాం, కేవలం నాలుగు శాతం మంది మాత్రమే ఆర్థిక సహాయం అందుకున్నారు. మరో ఐదుశాతం మంది న్యాయ సహాయం అందుకున్నారు. సుమారు 12 కోట్లు ఇందుకోసం కేటాయించినా కేవలం ఇరవై లక్షలు మాత్రమే వినియోగించినట్లు గణాంకాలు వివరిస్తున్నాయి. సామాజిక చైతన్యం వున్న వ్యక్తులు, స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వంతో కలిసి ఈ అంశంపై పనిచేయడం ఒక పరిష్కారం. మనకు ఇప్పుడు వున్న పదమూడుయాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్లతో పాటు మరికొన్ని ఏర్పాటు చేయవలసిన అవసరం వుంది. జిల్లా స్థాయిలో బాలల సంరక్షణ కమిటీలు, రాష్ట్ర బాలలహక్కుల కమిషన్లు, ఈ అంశంపై పూర్తి దృష్టి పెట్టి అక్రమరవాణా పట్ల జాగృత కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఉంది. లేదంటే బాలలు, యువత నిరంతరం ప్రమాదం అంచుల్లోనే తమ జీవితాలు కొనసాగించవలసిన దుస్థితి ఏర్పడుతుంది. •

# జార్ఖండ్ 'దిషోమ్ గురు' శిబుసోరెన్ కన్నుమూత



**గత జూన్ నుంచి మూత్రపిండాల వ్యాధితో ఆస్పత్రిలో చికిత్సపొందిన సోరెన్**

**మూడుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న జెఎంఎం అధినేత**

**లోక్‌సభకు 8సార్లు ఎన్నికైన నేత**

**ప్రస్తుత సిఎం హేమంత్ సోరెన్ ఆయన కుమారుడే**

**రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ ప్రగాఢ సంతాపం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఝార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి శిబూ సోరెన్ ఇకలేరు. ఝార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం అలుపెరగని పోరాటం చేసిన 81 ఏళ్ల శిబూసోరెన్ దిల్లీలోని గంగారాం ఆస్పత్రిలో తుది శ్వాస విడిచారు. దీర్ఘకాలంగా ఆయన మూత్ర పిండాల సమస్యతో బాధపడుతున్న సోరెన్ దిల్లీలోని గంగారామ్ ఆస్పత్రిలో గడచిన జూన్‌నెలనుంచి చికిత్స పొందుతూనే ఉన్నారు. పరిస్థితి విషమించడంతో గడచిన వారం రోజులుగా ఆయన్ను ఐసియులోనే ఉంచి వైద్యని పుణుల బృందం పర్యవేక్షిస్తోంది. మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్న శిబుసోరెన్‌కు ఇతరత్రా వృద్ధాప్యసమస్యలు కూడా చుట్టుముట్టడంతో సోమవారం తుదిశ్వాస విడిచినట్లు గంగారామ్ వైద్యులు ప్రకటించారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ఝార్ఖండ్ ముక్తిమోర్చా నెలకొల్పిన శిబూ సోరెన్, ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2004 నుంచి 2006 వరకు కేంద్ర మంత్రి గానూ సేవలదించారు. శిబూ సోరెన్ 40 ఏళ్ల రాజకీయ జీవితంలో లోక్‌సభకు 8 సార్లు ఎంపికయ్యారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆయన రాజ్య సభ సభ్యుడిగా కొనసాగుతున్నారు. ప్రస్తుతఝార్ఖండ్ సీఎం హేమంత్‌సోరెన్, శిబూ సోరెన్ కుమారుడే. తన తండ్రి మృతిని సీఎం హేమంత్ సోరెన్ ఎక్స్ వేదికగా ప్రకటించారు. తాను ఈ రోజు అన్నీ కోల్పోయానంటూ పోస్ట్ చేశారు.

**ప్రధాని మోదీ సంతాపం:** శిబూ సోరెన్ మృతి పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సంతాపం వ్యక్తం చేశారు. అట్టడుగు స్థాయి నుంచి ప్రజల పట్ల ఉన్న అంకితభావంతో ఉన్నత స్థాయికి ఎదిగిన వ్యక్తి శిబు సోరెన్. ముఖ్యంగా గిరిజన వర్గాలు, పేదలు, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడం పట్ల ఆయనకు మక్కువ ఉంది. ఆయన మృతి బాధాకరం. ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌తో మాట్లాడి సంతాపం వ్యక్తం చేశా. ఓం శాంతి అని నరేంద్ర మోదీ ట్వీట్ చేశారు. ఆయన మరణ వార్త చాలా బాధకరం అని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కూడా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

**వ్యక్తిగత జీవితం, రాజకీయ ప్రస్థానం:** 1944 జనవరి 11న హజారిబాగ్ జిల్లాలోని నేమ్రా గ్రామంలో జన్మించారు. ఆయన సంతాల్ గిరిజన తెగకు చెందినవారు. ఆయన తండ్రి సోమ్లాంగ్ ఓ పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేసేవారు. చిన్నప్పటి నుంచే శిబూ సోరెన్ సామాజిక సేవ, గిరిజన సమాజ సంక్షేమం పట్ల ఆయన ఆసక్తి చూపేవారు. ఆయన సంతాల్ సుధర్ సమాజ్‌ను స్థాపించారు. 1960ల చివరలో గిరిజనుల ప్రయోజనాల కోసం ధన్‌బాద్ జిల్లాలోని తుండి బ్లాక్‌లో ఒక ఆశ్రమాన్ని స్థాపించారు. ఆయనను అభిమానులు 'దిషోమ్ గురు' అని పిలుస్తారు. అంటే లీడర్ ఆఫ్ ద ల్యాండ్ అని అర్థం. **1971:** జేఎంఎం ప్రధాన కార్యదర్శిగా నియామకం **1980:** దుమ్కా నియోజకవర్గం నుంచి తొలిసారిగా 7వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 1986లో జేఎంఎం అధ్యక్షుడిగా సోరెన్ నియామకం జరిగింది. 1989, 1996 మధ్యలో మూడు సార్లు లోక్‌సభకు ఎన్నికయ్యారు. 1996లో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా నియమితులయ్యారు. 1998 -2001 మధ్యకాలంలో సోరెన్ రాజ్యసభకు ఎన్నికయ్యారు. 2002లో 13వ లోక్‌సభ పోటీచేసి ఎన్నికయిన సోరెన్ 2004లో ఆరోసారి 14వ లోక్‌సభకు సోరెన్ ఎన్నికయ్యారు. 2004 మేలో కేంద్ర మంత్రివర్గ విస్తరణలో కేంద్ర బొగ్గు, గనుల మంత్రిగా పనిచేసారు. 2004 జులైలో కేంద్ర మంత్రివర్గం నుంచి రాజీనామాచేసి 2005 మార్చినెలలో ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా నియమితులయ్యారు.



అయితే, మెజారిటీ లేకపోవడంతో 10 రోజుల్లోనే ఆయన రాజీనామా చేయాల్సి వచ్చింది. 2006 జనవరి 29 నవంబర్ 28న మళ్లీ బొగ్గు గనుల మంత్రిగా పనిచేశారు. 2006 నవంబర్ 29వ తేదీ వ్యక్తిగత కార్యదర్శి శశినాథ్ ఝా హత్యకేసులో నేరస్థుడిగా తేలి రాజీనామా చేసారు. 2007 జూన్ 25న దమ్కాలోని జైలుకు తరలిస్తుండగా బాంబుల దాడి జరిగింది. 2008 ఆగస్టు 27న మరోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు, కానీ ఆయన ఎమ్మెల్యే కాకపోవడం వల్ల జనవరి 12, 2009న రాజీనామా చేయాల్సి వచ్చింది. **2008:** లోక్ సభలో జేఎంఎం పార్లమెంటరీ నాయకుడిగా వ్యవహరించారు. 2009లో 15వ లోక్‌సభకు ఏడోసారి ఎంపిగా ఎన్నిక య్యారు. అదే ఏడాది ఆగస్టు 31న కోల్, స్టీల్ స్టాండింగ్ కమిటీ సభ్యుడుగా వ్యవహరించారు. సెప్టెంబర్ 23న పార్లమెంటు సభ్యుల జీతాల కమిటీ సభ్యుడుగా కొనసాగారు. చివరకు 2009 డిసెంబర్ 30న మూడోసారి ఝార్ఖండ్ సీఎంగా ప్రమాణస్వీకారం చేసారు. **2010 మే 30:** బీజేపీ మద్దతు లభించకపోవడంతో రాజీనామా చేయాల్సి వచ్చింది. 2014లో దమ్కా నుండి 8వ సారి 16వ లోక్‌సభకు ఎన్నిక, బీజేపీ అభ్యర్థి సునీల్ సోరెన్‌ను 39,030 ఓట్ల తేడాతో ఓడించారు. 2014 అక్టోబర్ 7న ఆహారం, వినియోగవ్యవహారాల మంత్రిత్వశాఖ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా వ్యవహరించిన సోరెన్ 2019 ఎన్నికల్లో సునీల్ సోరెన్ చేతిలో 47,590 ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. 2020 సెప్టెంబర్‌లో పార్లమెంట్ వర్షాల సమావేశ ప్రారంభంలో రాజ్యసభ సభ్యుడిగా ప్రమాణస్వీకారం చేసిన ఆయన అప్పటినుంచి ఎగువ సభ సభ్యునిగానే కొనసాగుతున్నారు.

## హేమంత్‌సోరెన్‌ను ఓదార్చిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** తండ్రి మరణంతో తీవ్ర దుఃఖంలో ఉన్న ఝార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరెన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పరామర్శించారు. ఆయన్ను ఆత్మీయంగా దగ్గరకు తీసుకుని, భుజం తట్టి ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా వారిద్దరి మధ్య భావోద్వేగపూరిత వాతావరణం నెలకొంది. రాజకీయాలకు అతీతంగా ప్రధాని చూపిన ఈ ఆత్మీయత అందరినీ కదిలించింది. ఝార్ఖండ్ ముక్తి మోర్చా (జెఎంఎం) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి శిబూ సొరెన్ సోమవారం కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, ఢిల్లీలోని సర్ గంగా రామ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు.



గురూజీగా పేరుగాంచిన ఆయన మరణంతో ఝార్ఖండ్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. శిబూ సొరెన్ మరణవార్త తెలియగానే ప్రధాని మోదీ నేరుగా ఆసుపత్రికి చేరుకున్నారు. అక్కడ శిబూ సొరెన్ భౌతికకాయానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం, ఆయన కుటుంబ సభ్యులను, ముఖ్యంగా కుమారుడు హేమంత్ సొరెన్‌ను కలిసి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కన్నీటిపర్యంతమైన హేమంత్‌ను ప్రధాని మోదీ ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని ఓదార్చారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ సోషల్ మీడియాలో స్పందిస్తూ.. శిబూ సొరెన్ మరణం తీరని లోటని అన్నారు. గిరిజన వర్గాల సంక్షేమం కోసమే శిబూ సొరెన్ తన జీవితాన్ని అంకితం చేశారని, ఆ సేవలకు ఆయన ఎప్పటికీ గుర్తుండిపోతారని ప్రధాని కొనియాడారు. ఈ క్లిష్ట సమయంలో సొరెన్ కుటుంబానికి, ఆయన అనుచరులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

## అమెరికాలో పెట్టుబడులకు సై అంటున్న భారతీయులు




**వాషింగ్టన్, ఆగస్టు 4:** అగ్రరాజ్యం అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు బాగా ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన హెచ్1బి వీసాలు రావడం కష్టంగా మారినా.. వ్యాపారానికి అవసరమైన ఇబి-5 వీసాలకు మాత్రం డిమాండ్ తగ్గలేదని డేటా చెబుతోంది. త్వరలో వీటిని ట్రంప్ ప్రకటించిన గోల్డ్‌కార్డులతో భర్తీ చేయనున్న విషయం విదితమే. తాజాగా ఇబి-5 దరఖాస్తులకు సంబంధించిన డేటాను పరిశీలిస్తే గతంలో ఎన్నడూ లేనంతగా భారతీయులు దీనికోసం యేడాది వ్యవధిలో దరఖాస్తు చేసుకొన్నట్లు అర్థమవుతుంది. గతేడాది ఏప్రిల్ 2024 నుంచి భారతీయుల్లో దీనికి ఆదరణ పెరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ ఫండ్ డేటా '2025 ఆర్థిక సంవత్సరం (అక్టోబర్ 2024 నుంచి జనవరి 2025)లో భారతీయుల నుంచి 1,200కు పైగా ఐ-526ఇ పిటిషన్లు వచ్చాయి' అని యుఎస్ఐఎఫ్ సిఎంఒ నికోలస్ మాస్ట్రోస్నీ-3 పేర్కొన్నారు.

ఇతర రకం వీసాల జారీలో పెద్దసంఖ్యలో బ్యాక్‌లాగ్ ఉండటంతో ఇబి-5కు డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్-1బి, గ్రీన్‌కార్డుల జారీ కష్టంగా మారడం కూడా దీనికి కారణమైంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ సంస్థ వద్ద దాదాపు 1.1 కోట్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో వేగంగా లభించే ఇబి-5ను అమెరికా శాశ్వత నివాసానికి మార్గంగా ఎంచుకున్నారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'ఇన్వెస్ట్ ఇన్ ది యుఎస్ఎ' సంస్థ డేటా ప్రకారం 2024లో భారతీయులకు 1,428 ఇబి-5 వీసాలను జారీ చేశారు. అంతకుముందు యేడాది ఈ సంఖ్య కేవలం 815 మాత్రమే.

**మరింత కఠినంగా గ్రీన్‌కార్డ్:** అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం అక్కడి ప్రభుత్వం నిబంధనలు మరింత కఠినతరం చేసింది. తాజాగా యుఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వీటిని ప్రకటించింది. కుటుంబసభ్యులకు జారీ చేసే ఇమిగ్రెంట్ వీసీలకు కూడా స్క్రీనింగ్, వెట్టింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. అనర్హమైన అప్లికేషన్లు తొలగించేందుకు దీనిని చేపట్టినట్లు ప్రకటించింది. యుఎస్‌సిఐఎస్ సంస్థ మరింత పకడ్బందీగా అర్హమైన వివాహాలను, సరైన కుటుంబ సంబంధాలను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది. దీంతో పాటు అవసరమైన చట్టాలను పాటిస్తున్నారని ధ్రువీకరించుకొనేందుకు ఇది అవసరమని భావించారు. ఇక జాతీయ భద్రతకు ఇబ్బంది లేకుండా ఇబ్బందికర వ్యక్తులను గుర్తించేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. కొత్త నిబంధనలు ఆగస్టు1 నుంచి అమలులోకి వచ్చాయి.

## శ్రీకృష్ణుడే మనకు తొలి మధ్యవర్తి..

**ఆయన అడుగుజాడల్లోనే ముందుకుపోదాం..**

**బంకిబిహారి ఆలయ వివాదంపై సుప్రీం ధర్మాసనం**



**న్యూఢిల్లీ,ఆగస్టు 4:** వృందావన్‌లోని శ్రీ బంకి బిహారీఆలయం , ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం మధ్య నెలకొన్న వివాదంపై ఇవాళ సుప్రీంకోర్టు స్పందించింది. శ్రీ కృష్ణ భగవానుడు తొట్టతొలి మధ్యవర్తి అని, ఆయన అడుగుజాడల్లో నడవాలని అత్యున్నత న్యాయస్థానం పేర్కొన్నది. బంకి బిహారీ ఆలయానికి చెందిన 500 కోట్ల నిధులతో రీడెవలప్మెంట్ పనులు చేపట్టాలన్న అంశంపై వివాదం చెలరేగుతున్నది. ఆ కేసులో ఇవాళ సుప్రీంకోర్టు వాదనలు విన్నది. శ్రీ కృష్ణుడు తొలి మీడియేటర్ అని, ఈ సమస్యను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుకోవాలని కోర్టు సూచించింది. రాష్ట్ర ప్రభుత్వం, ఆలయ ట్రస్టు మధ్య ఉన్న వివాదం పరిష్కారం కోసం కమిటీని ప్రతిపాదిస్తున్నట్లు సుప్రీంకోర్టు తెలిపింది. ఆలయ నిధులను రహస్య వినియోగించే పద్ధతిని సుప్రీంకోర్టు వ్యతిరేకించింది. ఈ అంశంలో యూపీ సర్కారు వైఖరిని కోర్టు తప్పుపట్టింది. జస్టిస్ సూర్య కాంత్, జస్టిస్ జోయ్‌మాలా బాగ్చి ఈ ప్రతిపాదన చేశారు. ఆలయ నిధులను వాడుకోవాలని మే 15వ తేదీన ఇచ్చిన తీర్పును విత్‌డ్రా చేసుకోవాలని సుప్రీం తెలిపింది. గతంలో ఇచ్చిన తీర్పును రద్దు చేస్తున్నామని కోర్టు చెప్పింది. ట్రస్టీ సభ్యుల్లో మాజీ హైకోర్టు జడ్జీ లేదా సీనియర్ రిటైర్డ్ న్యాయవాది ఉంటారని పేర్కొన్నది. కమిటీ ఆదేశాల మేరకు ఆలయ వ్యవహారాలు కొనసాగుతాయని కోర్టు తెలిపింది. బంకి బిహారీ ఆలయ పునరుద్ధరణ కోసం వినియోగించే నిధులపై తాత్కాలిక కమిటీకి అవకాశం ఇవ్వనున్నట్లు కోర్టు వెల్లడించింది. బంకి బిహారీ ఆలయాన్ని 1862లో నిర్మించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు ఆ ఆలయాన్ని విజిట్ చేస్తుంటారు. షిబాయితీలు ఆ టెంపుల్‌ను మ్యానేజ్ చేస్తున్నారు. వారసత్వ పురోహితులు అక్కడ పూజలు, నిర్వహణ చేస్తున్నారు. 2022 జన్మాష్టమి వేడుకల వేళ తొక్కిసలాట ఘటన జరిగింది. దీంతో అక్కడ ఆలయ పునరుద్ధరణ చేపట్టాలని డిమాండ్ వచ్చింది. భక్తుల తాకిడిని తగ్గించేందుకు, రక్షణ చర్యలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించాలని యూపీ సర్కారును 2023 సెప్టెంబర్‌లో అలహాబాద్ కోర్టు ఆదేశించింది.

## పాకిస్థాన్‌ను కుదిపేస్తున్న ప్రకృతి వైపరీత్యాలు

**కుంభవృష్టి వర్షాలతో 299 మంది మృతి**

**ఇస్లామాబాద్, ఆగస్టు 4:** పాకిస్థాన్‌లో రుతుపవనాలు పెను విషాదాన్ని కలిగించాయి. జూన్ చివరివారం నుంచి కురుస్తున్న కుండపోత వర్షాల కారణంగా దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 299 మంది ప్రాణాలు కోల్పోగా, వీరిలో 140 మంది చిన్నారులే ఉండటం అందరినీ కలచివేస్తోంది. భారీ వర్షాల వల్ల సంభవించిన ఆకస్మిక వరదలు, కొండచరియలు విరిగిపడటంతో తీవ్రమైన ఆస్తి, ప్రాణ నష్టం సంభవించింది. జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ (ఎన్‌డీఎంఏ) విడుదల చేసిన తాజా గణాంకాల ప్రకారం, మృతుల్లో 140మంది చిన్నారులతో పాటు 102 మంది పురుషులు, 57మంది మహిళలు ఉన్నారు. ఈ ప్రకృతి విపత్తులో మరో 715 మంది గాయపడగా, వారిలోనూ 239 మంది చిన్నారులు ఉండటం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. వర్షాల ప్రభావం తూర్పు పంజాబ్ ప్రావిన్స్‌పై అత్యధికంగా ఉంది. ఇక్కడ ఒక్కచోటే 162 మంది మృతి చెందారు. దీని తర్వాత ఖైబర్ పఖ్తుంఖ్వాలో 69, సింధ్‌లో 28, బలూచిస్థాన్‌లో 20 మంది చొప్పున ప్రాణాలు కోల్పోయారు. ఈ వరదల కారణంగా 1,676 ఇళ్లు దెబ్బతినగా, వాటిలో 562 ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. సుమారు 428 పశువులు కూడా మృత్యువాత పడ్డాయని అధికారులు తెలిపారు. రానున్న రోజుల్లో పరిస్థితి మరింత



తీవ్రంగా ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఆగస్టు 4 నుంచి రుతుపవనాలు మరింత బలపడి దేశంలోని ఉత్తర, మధ్య ప్రాంతాల్లో ఆకస్మిక వరదలు సంభవించవచ్చని అంచనా వేసింది. దీంతో సహాయక బృందాలను, అత్యవసర సేవల విభాగాలను అధికారులు అప్రమత్తం చేశారు.




## పోషణ ఖర్చులకింద తల్లికి రూ.2వేలు నెలవారీ చెల్లించాల్సిందే

**కుమారుడికి చీవాట్లు పెట్టిన కేరళ హైకోర్టు**

**కోచి, ఆగస్టు 3 :** శతాధిక వృద్ధురాలైన తల్లికి పోషణ ఖర్చులకింద నెలకు రూ.2 వేలు చెల్లించాలంటూ ఆమె కుమారుడిని ఆదేశిస్తూ ఫ్యామిలీ కోర్టు జారీ చేసిన ఆదేశాలను కేరళ హైకోర్టు సమర్థించింది. ఈ మేరకు 57 ఏండ్ల కుమారుడికి చీవాట్లు పెట్టింది. తల్లి బాగోగులు చూడకపోవడంపై సిగ్గుపడాలని జస్టిస్ పీవీ కున్హికృష్ణన్ వ్యాఖ్యానించారు. తల్లిని సంరక్షించడం ప్రతి కుమారుడి విధి అని, అది దాతృత్వం కాదని పేర్కొన్నారు. ఫ్యామిలీ కోర్టు తీర్పుకు వ్యతిరేకంగా పిటిషనర్ దాఖలు చేసిన అప్పీల్‌ను జడ్జికొట్టివేశారు. శతాధిక వృద్ధురాలైన తల్లి నిర్వహణ ఖర్చుల కింద నెలకు రూ.5 వేలు కావాలని కోరడం, ఆమెకు అంత అవసరం లేదంటూ దానిని చెల్లించడానికి కొడుకు నిరాకరించడం, దానిపై కోర్టు కెక్కడం చూస్తుంటే ఈ సమాజంలోనిసభ్యుడిగా తాను సిగ్గుపడుతున్నానని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. తల్లిని చూడటం కుమారుడిగా పిటిషనర్ బాధ్యత అని, అలాచేయకపోతే అతడు మనిషేకాదని అన్నారు.

## యెమెన్ సముద్రజలాల్లో పడవ బోల్తా 68 మంది ఆఫ్రికన్ వలసదారులు జలసమాధి

**సనా, ఆగస్టు 4:** యెమెన్ తీరంలోని సముద్ర జలాల్లో మరో పడవబోల్తా పడింది. దీంతో 68 మంది ఆఫ్రికన్‌వలసదారులు జలసమాధి అయ్యారు. మరో 74మంది గల్లంతైనట్లు ఐక్యరాజ్యసమితి వలసదారుల సంస్థ వెల్లడించింది.



154మంది ఇథియోపియన్ జాతీయులతో వెళ్తున్న పడవ అడెన్ గల్ఫ్‌తీరంలో నీట మునిగిందని సౌథర్న్ యెమెనీ ప్రావిన్స్ సీనియర్ హెల్త్ ఆఫీసర్ అబ్దుల్ ఖాదిర్ బజామిల్ తెలిపారు. ఇప్పటివరకు 10మంది మాత్రమే ప్రాణాలతో బయటపడ్డారని చెప్పారు. వారిలో తొమ్మిది మంది ఇథియోపియన్ జాతీయులు ఉండగా, ఒకరు యెమెన్‌కు చెందిన వారని వెల్లడించారు. ఖన్‌ఫర్ జిల్లా తీరానికి 54 మృతదేహాలు కొట్టుకొచ్చాయని, మరో 14 మృతదేహాలు వేరేప్రాంతంలో గుర్తించినట్లు చెప్పారు. వాటిని స్థానిక దవాఖానకు తరలించామని పేర్కొన్నారు. ఇంకా 74 మంది ఆచూకీ తెలియ రాలేదని తెలిపారు. గల్లంతైన వారి కోసం రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతున్నదని యెమెన్‌కు చెందిన అబ్యాన్ భద్రతా విభాగం పేర్కొంది. బలమైన అలల కారణంగా గాలింపు చర్యలు కష్టంగా మారిందన్నారు.



## చైనా ఆక్రమించిందని మీకెలా తెలుసు?

**రాహుల్ వ్యాఖ్యలపై సుప్రీం ఆగ్రహం**

**బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** భారత భూభాగాన్ని చైనా ఆక్రమించిందంటూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. మీరు నిజమైన భారతీయులే అయితే ఇలాంటి మాటలు మాట్లాడరని ఘాటు వ్యాఖ్యలు చేసింది. 'చైనా మన దేశ భూభాగాన్ని ఆక్రమించింది'అని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై దాఖలైన కేసు విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు పై వ్యాఖ్యలు చేసింది. జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసు విచారణ చేపట్టింది. 'మీరు ప్రతిపక్ష నేత. పార్లమెంటులో చెప్పాల్సిన విషయాలను సోషల్ మీడియాలో ఎందుకు ప్రస్తావిస్తారని ప్రశ్నించింది. 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని చైనా ఆక్రమించుకుందని మీకు ఎలా తెలుసని రాహుల్ గాంధీని ధర్మాసనం ప్రశ్నించింది. దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వార్నింగ్ ఇచ్చింది. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్రసందర్భంగా 2022 డిసెంబర్‌లో గల్వాన్ ఘర్షణలపై మాట్లాడారు. గల్వాన్ ఘర్షణల తర్వాత చైనా సుమారు 2,000 చదరపు కిలోమీటర్ల భారత భూభాగాన్ని ఆక్రమించిందని ఆరోపించారు. ఈ వ్యాఖ్యలపై ఓ రిటైర్డ్‌రక్షణ అధికారి లక్నో కోర్టులో పరువునష్టం కేసు వేశారు. ఈ కేసు విచారణను రద్దుచేయాలని కోరుతూ రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌ను గతంలో అలహాబాద్‌హైకోర్టు తిరస్కరించింది. దాంతో రాహుల్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సోమవారం రాహుల్‌గాంధీ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం లక్నో కోర్టులో జరుగుతున్న విచారణపై స్టే విధిస్తూ రాహుల్ గాంధీకి తాత్కాలిక ఊరటనిచ్చింది. అయితే రాహుల్ గాంధీ వ్యాఖ్యలను మాత్రం తీవ్రంగా తప్పుబట్టింది. జాతీయ నాయకులు బాధ్యతాయుతంగా ఉండాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా గుర్తుచేసింది.

## రెండు ఓటరుకార్డుల వివాదం.. ఆర్జేడి నేత తేజస్వి యాదవ్‌పై ఫిర్యాదు

**పాట్నా, ఆగస్టు 4:** ఓటర్ల జాబితాలో తన పేరు లేదంటూ ఆర్జేడి నేత తేజస్వీయాదవ్ చేసిన వ్యాఖ్యలపై ఓవైపు ఎన్నికల కమిషన్ నోటీసు జారీ చేయగా, మరోవైపు వేర్వేరు నెంబర్లతో రెండు ఓటరుకార్డులు కలిగి ఉన్నారంటూ ఆయనపై తాజాగా ఫిర్యాదు నమోదైంది. పాట్నాలోని డిఘా పోలీసు స్టేషన్‌లో రాజీవ్‌రంజన్ అనే న్యాయవాది ఈ ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదుపై ఇంకా ఎఫ్ఐఆర్ నమోదు కాలేదు. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు అక్టోబరు-నవంబరులో జరగాల్సి ఉండగా ఎన్నికల కమిషన్ చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై విపక్షాల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. అయితే ఎస్ఐఆర్ ప్రక్రియను కొనసాగించిన ఇసి ఈ నెల 1న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఈ క్రమంలో తేజస్వీయాదవ్ గత శనివారం మీడియా సమావేశంలో తన ఓటర్ ఐడిని చూపిస్తూ తన పేరు ఓటర్ల జాబితాలో లేదని చెప్పారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. పాట్నాలోని బీహార్ యానిమల్ సైన్సెస్ యూనివర్సిటీలోని 204వ పోలింగ్ స్టేషన్‌లో సీరియల్ నంబరు 416లో తేజస్వీ పేరు ఉందని తెలిపింది. ఆయన ఎపిక్ నెంబర్ ఆర్ఎబి



0456228 అని తెలిపింది. అయితే తేజస్వీ యాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ నెంబరు ఆర్ఎబి 2916120గా ఉంది. 2015 నుంచి 2020 పోల్స్ వరకూ ఆ కార్డు చెల్లుబాటును కలిగి ఉంది. రెండు ఎపిక్‌లు కలిగి ఉండటం క్రిమినల్ నేరమని బిజెపి తప్పుపట్టడంతో ఇసి స్పందించింది. తేజస్వీయాదవ్ మీడియా సమావేశంలో చూపించిన ఎపిక్ వివరాలను తమకు అందజేయాలని తేజస్వీకి ఇచ్చిన నోటీసులో ఇసి కోరింది. వివరాలు అందజేస్తే దానిపై దర్యాప్తు జరుపుతామని తెలిపింది.

## సంక్షిప్తంగా..


### ఇజ్రాయెల్ బందీలకు మానవతా సాయంపై మెత్తబడిన హమాస్

**టెల్అవీవ్, ఆగస్టు 4:** ఇజ్రాయెల్ భీకర దాడులతో గాజాలో దుర్భర పరిస్థితులు తలెత్తాయి. అక్కడి ప్రజల పరిస్థితి అత్యంత దారుణంగా మారిపోయింది. మరోవైపు హమాస్ చెరలో ఉన్న ఇజ్రాయెల్ బందీలు ఆకలితో అలమటిస్తున్నారు. ఇటీవల అక్కడి బందీలకు సంబంధించిన పలు దృశ్యాలు, విడియోలు బయటకు వచ్చాయి. వాటిలో ఇజ్రాయెలీలు ఎముకల గూళ్లుగా మారిన శరీరాలతో దారుణస్థితిలో కనిపించడంపై ఆ దేశ ప్రధాని నెతన్యాహు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. హమాస్ చెరలోని తమ బందీలు మానవతా సాయం అందేలా చూడాలని రెడ్‌క్రాస్ సంస్థను కోరారు. ఇన్నాళ్లు ఇజ్రాయెల్ బందీలను తీవ్ర హింసలకు గురిచేసిన హమాస్ సైతం ఈ



విషయంలో కొంతమేరకు మనసు మార్చుకున్నట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ తమ షరతులకు అనుగుణంగా వ్యవహరిస్తే తమ వద్ద ఉన్న ఇజ్రాయెల్ బందీలనకు సాయం చేసేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ సహాయాన్ని అందించడానికి కేవలం అంతర్జాతీయ రెడ్‌క్రాస్ కమిటీని మాత్రమే అనుమతిస్తామని వెల్లడించింది.

### ఢిల్లీ విజయవాడ ఎయిర్‌విస్తారాలో సాంకేతికలోపం




**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** ఢిల్లీ-విజయవాడ ఎయిర్ విస్తారా విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. ఢిల్లీ నుంచి విజయవాడకు బయలుదేరాల్సిన విమానంలో సమస్య తలెత్తడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. షెడ్యూల్ ప్రకారం సోమవారం ఉదయం 9:30 గంటలకు టేకాఫ్ కావాల్సిన ఈ విమానం రన్‌వేపై ఉన్నప్పుడే సమస్య తలెత్తింది. వేగం పుంజుకున్న విమానాన్ని అకస్మాత్తుగా వేగం తగ్గించి రన్‌వే పైనుంచి పక్కకు తీశారు. దాంతో సుమారు 160 మందికిపైగా ప్రయాణికులు మూడు గంటలకుపైగా విమానంలోనే నిరీక్షించాల్సి వచ్చింది. మధ్యాహ్నం 12 గంటల తర్వాత ప్రయాణికులను విమానం నుంచి దింపి ప్యాసింజర్ లాంజ్‌కు తరలించారు. ఆ విమానంలో ఆంధ్రప్రదేశ్ హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ బట్టు దేవానంద్ కూడా ప్రయాణిస్తున్నారు.

### ట్రంప్ గోల్ఫ్‌కోర్స్ క్లబ్ సమీపంలో ప్రయాణికుల విమానం

**న్యూజెర్సీ,ఆగస్టు 4:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ గోల్ఫ్‌రిసార్ట్ వద్ద భారీ భద్రతా వైఫల్యం బయటపడింది. న్యూజెర్సీలో గోల్ఫ్ క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ఓ ప్రయాణికుల విమానం దూసుకొచ్చింది. వెంటనే అప్రమత్తమైన ఫైటర్ జెట్స్ రంగంలోకి దిగాయి. ఫాక్స్ న్యూస్ ప్రకారం ఆదివారం మధ్యాహ్నం 12:50 గంటలప్రాంతంలో (స్థానిక కాలమానం ప్రకారం) ఈ ఘటన చోటు చేసుకుంది. బెడ్‌మినిస్టర్‌లోని ట్రంప్ గోల్ఫ్‌క్లబ్ సమీపంలో నోఫ్లైజోన్ ప్రాంతంలోకి ప్రయాణికుల విమానం ఒక్కసారిగా



దూసుకొచ్చింది. విమానం రాకను గమనించిన ఫైటర్ జెట్స్ వెంటనే రంగంలోకి దిగి ఆ విమానాన్ని అడ్డుకున్నాయి. ఓ రకమైన జ్వాలతో ప్రయాణికుల విమానం పైలట్‌ను అప్రమత్తం చేశాయి. దాన్ని నోఫ్లైజోన్ నుంచి పంపించేశాయి.

### మార్నింగ్ వాక్‌చేస్తున్న మహిళా ఎంపి మెడలో చైన్ చోరీ

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** దేశ రాజధాని ఢిల్లీలోని అత్యంత సురక్షితమైన ప్రాంతంలో కూడా మహిళలకు రక్షణ కరువవుతోందని మరో సారి రుజువైంది. కాంగ్రెస్ ఎంపీ సుధా రామకృష్ణన్ ఉదయం వాకింగ్‌కు వెళ్లగా గుర్తు తెలియని



దుండగులు ఆమె నుంచి బంగారు గొలుసును లాక్కెళ్లారు. అది కూడా ఢిల్లీలోని హైసెక్యూరిటీ డిప్లొమాటిక్ ఎన్‌క్లేవ్ అయిన చాణక్యపురిలో చోటు చేసుకోవడం దేశవ్యాప్తంగా కలకలం రేపుతోంది. కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు ఈ విషయంపై లేఖ రాస్తూ దేశ రాజధానిలో శాంతిభద్రతలపై ఆందోళన వ్యక్తం చేశారు.

### ఎయిరిండియా విమానంలో బొద్దింకలు

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 4:** శాన్‌ఫ్రాన్సిస్కో ముంబై విమానంలో ప్రయాణికులు బొద్దింకల కారణంగా ఇబ్బందికి గురయ్యారు. శాన్‌ఫ్రాన్సిస్కో నుంచి కోల్‌కతా మీదుగా ముంబై బయలుదేరిన విమానంలో ఇద్దరు ప్రయాణికులు అసౌకర్యానికి గురయ్యారని, చిన్న బొద్దింకల కారణంగా వారు ఇబ్బందిపడ్డారని ఎయిరిండియా ప్రతినిధి ఒక ప్రకటనలో తెలిపారు. సిబ్బంది వెంటనే స్పందించి అదే క్యాబిన్‌లో వేరేచోట వారికి సీట్లు కేటాయించినట్లు వెల్లడించారు.

05-8Pg6exHMNWJQE.qxd:05-8Pg6exHMNWJQE.qxd 1/1/02 7:23 AM Page 1



# గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తున్న ఆప్కాబ్


**- సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి..ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే లక్ష్యం: మంత్రి అచ్చెన్నాయుడు - ఘనంగా ఆప్కాబ్ 62వ వ్యవస్థాపక దినోత్సవ ం**



**విజయవాడ ఆగస్ట్ 4,ప్రభాతవార్తప్రతినిధి:** ఆప్కాబ్ రాష్ట్రంలోని సహకార రంగాన్ని బలోపేతం చేస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు నాడి వంటి సేవలందిస్తోందని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. విజయవాడలో గవర్నర్ పేటలోని ఎంబీ విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంక్ 62వ స్థాపన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి అచ్చెన్నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ బ్యాంక్ ద్వారా ప్రయోజనం పొందుతున్న రైతులకు, మహిళా సమాఖ్యలకు, యువతకు, సహకార సంఘాల సభ్యులకు, అధికారులు, సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. రైతులకు విత్తనాలు, ఎరువులు, పెట్టుబడుల కోసం సకాలంలో రుణాలు అందిస్తూ, వ్యవసాయ అభివృద్ధికి ముఖ్య భుజంగా ఆప్కాబ్ నిలుస్తోందని తెలిపారు. సహకార వ్యవస్థను మరింత శక్తివంతం చేసి, ప్రతి రైతు కుటుంబాన్ని ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ఈ బ్యాంకు వ్యవస్థ పట్ల ప్రభుత్వం సంపూర్ణ నిబద్ధతతో ఉందని, సాంకేతిక ప్రగతితో సహకార బ్యాంకుల సేవలను మరింత ప్రజలతో మమేకం చేసే దిశగా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. డీసీసీబి, పిఏసిఎస్, ఆప్కాబ్‌లు వంటి సంస్థలు కమర్షియల్ బ్యాంకులు రాని గ్రామీణ ప్రాంతాలలో ఎన్నో సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నాయని కొనియాడారు. గ్రామాల్లో పేదవారికి ఆర్థిక తోడ్పాటు ఇవ్వడం, వారి అభివృద్ధికి ఆప్కాబ్ వ్యవస్థ ఎంతో దోహదం చేసిందన్నారు. ఈ విషయాన్ని మనందరం గుర్తుకు తెచ్చుకోవాలని అన్నారు. ఒకప్పుడు కేంద్రంలో ఈ వ్యవస్థకి వీడిగా మంత్రిత్వ శాఖ ఉండేది కాదని,
2014లో మోడీ ప్రధానమంత్రి అయిన తర్వాత ఈ శాఖ యొక్క విలువలను తెలుసుకొని ఒక ప్రత్యేకమైనటువంటి మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు వ్యవసాయం,
కోపరేటివ్ అని ఈ రెండు రంగాలను అభివృద్ధి చేయాలంటే ఆర్థికంగా వారికి సహాయం చేయాలని, ఆర్థికంగా సహాయం చేయాలంటే ఆప్కాబ్ చాలా ముఖ్యమైనటువంటి వ్యవస్థగా రూపుదిద్దుకోందని తెలిపారు.

# రాష్ట్రంలో నాణ్యమైన జీవన ప్రమాణాల లక్ష్యంగా ప్రణాళికతో అభివృద్ధి

**పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత: సిఎం చంద్రబాబు**



**విజయవాడ, ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో నాణ్యమైన జీవన ప్రమాణాలు అందించే దిశలోనే ప్రణాళిక యుతంగా అభివృద్ధి చేపడుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు.మంచి లక్ష్యంతో భవిష్యత్తు తరాలకు ప్రయోజనం కలించే దిశలో కార్యచరణ ఉంటుందన్నారు.ప్రజలు, విజన్, పీపుల్, నేచర్, టెక్నాలజీలకు ప్రాధాన్యత ఇచ్చి పాలన చేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని అన్నారు. నాణ్యమైన జీవన ప్రమాణాలను సాధించే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సీఎం సూచించారు. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ పై ప్రణాళికా శాఖతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సోమవారం సమీక్ష నిర్వహించారు. తలసరి ఆదాయం పెంచడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెంచాలని సీఎం అన్నారు. 202526 ఆర్థిక సంవత్సరంలో తలసరి ఆదాయం రూ. 3,47,871 సాధించాలని, దానికి అనుగుణంగా 2029 నాటికి రూ. 5.42 లక్షలు తలసరి ఆదాయం వచ్చేలా లక్ష్యంగా పెట్టుకోవాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. "ప్రభుత్వ శాఖలు ఆయా రంగాల్లో ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలి. స్వల్ప, మధ్య, దీర్ఘ కాలిక లక్ష్యాలకు అనుగుణంగా విజన్ తో పనిచేయాలి. ప్రపంచం పోకడలను గమనిస్తూ అవకాశాలను అందుకోవాలి. ప్రజలను, సమాజాన్ని, కుటుంబాలను, వ్యక్తులను దృష్టిలో పెట్టుకుని కార్యక్రమాలు అమలు చేయాలి. ఫ్యామిలీ ఒక యూనిట్ గా తీసుకుని పథకాలు, కార్యక్రమాలు రూపొందించాలి... కనీస అవసరాలు అందించాలి. పథకాలతో పాటు వారి ఆదాయాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలి. పర్యావరణానికి మేలు చేసే విధంగా ప్రభుత్వ విధానాలు, ప్రజల ఆలోచనలు ఉండాలి. సహజ వనరులను రక్షించుకుంటూ ప్రకృతిని కాపాడుకోవాలి. ఒక పరిశ్రమలో తయారైన వేస్ట్ మరో పరిశ్రమకు ముడి సరుకు అయ్యేలా చేసి సర్క్యులర్ ఎకానమీకి నాంది పలకాలి. సహజ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలి. అత్యుత్తమ టెక్నాలజీని పాలనకు అనుసంధానించి మెరుగైన సేవలు అందించాలి. ఆరోగ్యం నుంచి వ్యవసాయం వరకు టెక్నాలజీని భాగస్వామి చెయ్యాలి. ప్రజల కోసం.. విజన్ రూపొందించుకుని పర్యావరణం దెబ్బతినకుండా చూసుకుంటూ టెక్నాలజీని అనుసుంధానం చేస్తూ పాలన సాగిస్తే మంచి ఫలితాలు వస్తాయి. అందుకే పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యం ఇస్తూ సమన్వయంతో పనిచేస్తే అత్యుత్తమ ఫలితాలు వస్తాయని అధికారులు, ఆయా శాఖలు పనిచేయాలి.

## ముందస్తు హెచ్చరికలతోనే భక్తులకు, భగవంతుని ఆలయానికి మూడంచెల భద్రత

**- అసత్యప్రచారం మానుకోవాలని భూమనకు భాను ప్రతిస్పందన**

**తిరుమల, ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందూ పుణ్యక్షేత్రం తిరుమలకు, శ్రీవారి ఆలయంతోబాటు భక్తుల భద్రతకు మూడంచెల భద్రత కల్పిస్తున్నట్లు టిటిడి బోర్డు సభ్యుడు భానుప్రకాశ్‌రెడ్డి తెలిపారు. కేంద్రనిఘావర్గాల హెచ్చరికల నేపథ్యంలో తిరుమలను మరింత నిఘావలయంలో ఉంచడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే తిరుమలలోని మఠాలకు నోటీసులు ఇవ్వడం జరిగిందని, దాన్ని వైసిపి నేత,మాజీ టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి తప్పుపట్టడం తగదన్నారు. పుణ్యక్షేత్రాన్ని రాజకయ పునరావాసంగా మార్చింది వైసిపియేనని భాను మండిపడ్డారు. ఏదో జరిగిపోతోందని అసత్యాలు ప్రచారం చేయడం మంచిదికాదన్నారు. భక్తుల భద్రతలో భాగంగానే మఠాలకు నోటీసులు ఇచ్చామన్నారు. మఠాల వద్ద సిసికెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించామన్నారు.

## విజయవాడలో ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు పోలీసులు అందుబాటులోకి తెచ్చిన ' అస్త్రం యాప్'

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ట్రాఫిక్‌ను రద్దీని నియంత్రించేందుకు పోలీసులు పలు సాంకేతికంశాలను వినియోగిస్తున్నారు. ఇంటెలిజెన్స్ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్ సిస్టంతో జంక్షన్ల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడుతున్నారు.రద్దీపై నిఘా ఉంచేందుకు అస్త్రం యాప్‌ను తీసుకొచ్చారు. ట్రాఫిక్ నియంత్రణకు ముందస్తు ప్రణాళిక: విజయవాడ నగరంలోని ఫంక్షన్ హాళ్ల వివరాలను ఈ అస్త్రం యాప్‌లో పొందుపరిచారు. ఏదైనా ప్రాంతంలో కార్యక్రమం జరుగుతుంటే ముందుగానే నిర్వాహకులు అందుకు సంబంధించిన వివరాలను యాప్ లో నమోదు చేస్తారు. కార్యక్రమానికి ఎన్ని వాహనాలు వస్తాయి? వీఐపీల వివరాలు ఇలా అన్నీ ఇందులో ఉంచుతారు. తద్వారా పోలీసులు ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ మళ్లింపులు వంటి జాగ్రత్తలు తీసుకునేందుకు వీలుంటుంది. ముందుగానే సమాచారం రావడంతో ట్రాఫిక్ జామ్‌లు గణనీయంగా తగ్గినట్లు తెలుస్తోంది. విజయవాడ నగరంలోని ట్రాఫిక్ సమాచారం తెలుసుకునేందుకు పోలీస్ యంత్రాంగం ఈ అస్త్రం యాప్‌ను రూపొందించారు. నగరంలో ఎక్కడైనా వాహనాలు నిలిచిపోతే ఈ యాప్ కి తక్షణం సమాచారం వస్తుంది. 300 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే'మోడరేట్', 300 నుంచి 500 మీటర్ల వరకు వాహనాలు నిలిచిపోతే'హై లెవల్ అని, 500 మీటర్లు మేర ట్రాఫిక్ నిలిచిపోతే 'సివియర్' అని మెసేజ్ చూపిస్తుంది. ఈ సందేశాలకు సంబంధిత ప్రాంతాల ట్రాఫిక్ సీఐలు, ఇతర యంత్రాంగం తక్షణం స్పందిస్తారు. 'మోడరేట్' లెవల్ లో ఉన్నప్పుడే ఆ ప్రాంతానికి హుటాహుటిన చేరుకుంటారు. 'మోడరేట్' లెవల్ ట్రాఫిక్‌ను 'హై వరకు చేరకుండా ఉండేలా చర్యలు తీసుకుంటారు. సమాచార విశ్లేషణకు కమాండ్ కంట్రోల్: అస్త్రం యాప్ పంపించే సమాచారాన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో విశ్లేషిస్తారు. దీని కోసం'వెర్టికల్ మేసేజ్ సిస్టం అందుబాటులోకి తీసుకొచ్చారు. ప్రతి 15 నిమిషాలకు ఒకసారి ట్రాఫిక్ వివరాలు రికార్డు అవుతూ ఉంటాయి. ఏదైనా ప్రాంతంలో తరచూ వాహనాలు నిలిచిపోతుంటే అందుకు గల కారణాలను అన్వేషిస్తారు. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం కనుగొంటారు. ధర్నా, ర్యాలీ, ఆగిపోయిన వాహనం ఇలా తదితర విషయాలను నమోదు చేస్తారు. ట్రాఫిక్ క్లియర్ అయిన తర్వాత ఆ ఫొటో తీసి దాన్ని సైతం అప్‌లోడ్ చేస్తారు.

## ఘాట్‌రోడ్ కామధేను మాత ఆలయం వద్ద ప్రసాదాల కొత్త కౌంటర్ ప్రారంభం

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 4, ప్రభాతవార్త** దుర్గమ్మ వారి కి భక్తులు హుండీల ద్వారా సమరి ్పంచిన కానుకలు లెక్కింపును సోమవారం ఇఓ వికె శీనా నాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రు.3,34,70,370 ల నగదుతో పాటు 265 గ్రాముల బంగారం, 7కెజిల 10 గ్రాముల వెండి లభించినట్లు తెలిపారు. అలాగే పాత రు.2వేల నోట్లు 7తో పాటు,విదేశీ కరెన్సీ యుఎస్ఎ డాలర్స్ 707, ఇంగ్లాండ్‌పౌండ్స్ 130, సింగపూర్ డాలర్స్ 60, ఆస్ట్రేలియా డాలర్స్ 255, యుఎఇ దిర్హమ్స్ 210, సౌదీ రియాల్స్ 11, ఒమన్ బైసా 400, నేపాల్ రూపాయలు 340, మలేషియా రింగెట్లు 12010, యూరోస్ 30, ఒమన్ రియాల్ 1, కెనడా డాలర్స్ 100 కూడా ఈ లెక్కింపుల్లో లభించాయన్నారు. భక్తులు 19 రోజుల్లో ఈ కానుకలు సమర్పించారన్నారు. కార్యక్రమంలో సహాయ కమీషనర్ రంగారావు, దేవదాయ శాఖ అధికారులు, వన్‌టౌన్ పోలీస్, ఆలయ సిబ్బంది, సేవాదారులు, ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు. భక్తులకు త్వరితంగా ప్రసాదాలందించడానికి వీలుగా దుర్గమ్మవారి ఆలయం ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను మాత ఆలయం వద్ద ప్రసాదాల కౌంటర్ సోమవారం ఇఓ వికె శీనా నాయక్ ప్రారంభించారు. ఆ కౌంటర్లో సేవా టికెట్లు, కొబ్బరికాయలు, వాహన పూజ టికెట్లు కూడా అందిస్తామన్నారు. దుర్గమ్మవారి ఆలయంలో జరిగే నిత్యాన్నదానంలో ప్రతిరోజూ 10 మందికి అన్నప్రసాదం అందించడం కోసం రు.5లక్షలను తిరుపతికి చెందిన సిఎంఆర్ ఇన్ఫాటెక్ ఎండి సి నాగేశ్వరరావు సోమవారం ఆలయ ఇఓ వికె శీనా నాయక్‌కు విరాళంగా అందించారు. అలాగే భక్తులకు ఉచిత ప్రసాదం పంపిణీ స్కీంనకు రు.1,50,000లను విరాళంగా సోమవారం హైదరాబాద్‌కు చెందిన బి నారాయణస్వామి నాయుడు, లక్ష్మి పొన్నమ్మ దంపతులు విరాళం అందించారు. దాతలకు దుర్గమ్మ వారి దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసా దం, శేషవస్త్రం, మెమెంటోలు అందిం చారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.



వెండివస్తువులు కానుకగా ఇఓకు అందిస్తున్న దాతలు

## సుప్రీం కోర్టులో రఘురామాపై కేసు కొనసాగించలేను , ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూర్ భాష

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్, మాజీ ఎంపీ రఘురామ కృష్ణరాజుపై పెట్టిన కేసును ఇక కొనసాగించలేనని సుప్రీంకోర్టుకు ఫిర్యాదుదారు కానిస్టేబుల్ ఫరూక్‌భాష తెలిపారు. 2022 జూన్‌లో రఘురామ, ఆయన కొడుకు భరత్‌పై ఇంటెలిజెన్స్ కానిస్టేబుల్ ఫరూక్‌భాష కేసు పెట్టారు. బౌల్డర్‌హిల్స్‌లో ఉన్న రఘురామ ఇంటి వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని సీఆర్‌పీఎఫ్ సిబ్బంది పట్టుకున్నారు. స్థానిక గచ్చిబౌలి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి రఘురామ, ఆయన భద్రతా సిబ్బంది ఫిర్యాదు చేశారు. డ్యూటీలో ఉన్న తనపై దాడికి పాల్పడ్డారని రఘురామ, ఆయన కొడుకు భరత్, సీఆర్‌పీఎఫ్ సిబ్బందిపై అదే పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదు చేశారు. కానిస్టేబుల్ ఫరూక్‌భాష ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న గచ్చిబౌలి పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. గచ్చిబౌలి పోలీసులు తమ ఫిర్యాదును పట్టించుకోకుండా... తమపైనే ఎఫ్ఐఆర్ నమోదు చేయడాన్ని హైకోర్టులో సవాలు చేశారు రఘురామ. హైకోర్టు తిరస్కరించడంతో సుప్రీంకోర్టును రఘురామ ఆశ్రయించారు. రఘురామ పిటిషన్‌పై జస్టిస్ జేకే మహేశ్వరి, జస్టిస్ విజయ్ బిష్ణోయ్ ధర్మాసనం విచారణ జరిపింది. ఎంపీగా ఖివైఖి క్యాటగిరిలో సీఆర్‌పీఎఫ్ భద్రత ఉన్న సమయంలో అనేక ఘటనలు జరిగాయని ధర్మాసనం దృష్టికి తీసుకువచ్చారు రఘురామ తరపు సీనియర్ న్యాయవాది ఆదినారాయణరావు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని పట్టుకుని పోలీసు స్టేషన్‌లో అప్పజెప్పి. ఫిర్యాదు చేస్తే పోలీసులు తమపైనే ఎదురు కేసు పెట్టారని రఘురామ న్యాయవాది వివరించారు.

## వైసిపి నేతలకు ఇక నిద్రలేని రాత్రులే - మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** బ్రాండెడ్ మద్యాన్ని అందుబాటులో లేకుండా చేసి,లిక్కర్ దందాలు నడిపిన వైసిపి నేతలకు నిద్రలేని రాత్రులు మొదలయ్యాయని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. 'నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడిన వైకాపాకు దిమ్మతిరిగేలా సిట్ తిరుగులేని ఆధారాలు సంపాదించింది. మద్యం కుంభకోణంలో డొంక కదిలి నేతల నిజ స్వరూపం బయటపడుతోంది. రోజులో పరిణామం వెలుగుచూస్తోంది. తప్పుడు పనులు చేసిన వైకాపా నేతల మైండ్ బ్లాంక్ అవుతోంది' అని ఆయన ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో విమర్శించారు. 'గత ప్రభుత్వంలో ప్రజల ఆరోగ్యాన్ని గుల్ల చేస్తూ విషపూరిత మద్యం విక్రయించారు. కూటమి ప్రభుత్వంలో తక్కువ ధరలోనే నాణ్యమైన బ్రాండ్‌లతో పాటు విదేశీ బ్రాండ్లు దొరుకుతున్నాయి. అత్యుత్తమ విధానాలతో కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త పాలసీ బాగుంది. ప్రజలకు నాణ్యమైన మద్యం అందిస్తున్నాం. మద్యం డిపోల నిర్వహణ,ట్రాక్ అండ్ ట్రేస్ విధానం...మద్యం సరఫరా ఆర్డర్ల జారీలో పారదర్శకతకు పెద్ద పీట వేశాం'అని మంత్రి వివరించారు.

## మహిళల ఉచిత బస్సు ప్రయాణంపై ఆర్టీసి ఉద్యోగసంఘాలతో యాజమాన్యం సమావేశం

**విజయవాడ,ఆగస్టు 4,ప్రభాతవార్త ప్రతినిధి:** స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ నెల 15 నుంచి ఆర్‌టిసిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించనున్న నేపథ్యంలో ఈ నెల 5న విజయవాడ ఆర్‌టిసి భవన్‌లో ఎమ్‌డి ద్వారకా తిరుమలరావు నేతృత్వంలో ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ మేరకు ఆర్‌టిసి అధికారులు ఉద్యోగ సంఘాలకు సమాచారాన్ని అందించారు. ఈ సమావేశానికి ఒక్కో సంఘం నుంచి ఇద్దరు సభ్యులు హాజరుకావాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఉచిత బస్సు ప్రయాణం, డ్రైవర్లు, కండక్టర్లు, టిమ్ ఆపరేటింగ్, టిమ్ ఛార్జింగ్, బస్సుల్లో సిట్టింగ్, బస్సుల నిర్వహణ, ప్రయాణికులతో ఎలా వ్యవహరించాలి? సిబ్బంది కొరతను ఎలా అధిగమించాలనే అంశాలపై ఆర్‌టిసి ఉద్యోగ సంఘాలతో ఆర్‌టిసి యాజమాన్యం చర్చించనున్నట్లు సమాచారం.
ఇప్పటికే ఆర్‌టిసి పాలకవర్గం, ఉన్నతాధికారులు జిల్లాలు, జోన్‌లు వారీ పర్యటించారు. పర్యటనల నేపథ్యంలో ఆయా జిల్లాల నుంచి సేకరించిన సమాచారంతో పాటు ఆర్‌టిసి ఉద్యోగ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లనున్నట్లు సమాచారం.

# కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ వైద్యం

**-వైద్య ఆరోగ్య మంత్రి సత్యకుమార్ యాదవ్**

**పాలసముద్రం, ఆగస్టు 4 ప్రభాతవార్త:** రాష్ట్రంలో కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు నిరుపేద ప్రజలకు అదించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాయని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్‌యాదవ్ అన్నారు. చిత్తూరు జిల్లా జిడినెల్లూరు నియోజకవర్గం పాలసముద్రం మండలం పాలసముద్రంలో అప్‌డేట్ చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ విఎం థామస్‌తో కలిసి మంత్రి సత్యకుమార్‌యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో 3,500 విలేజ్ లెవల్ హెల్త్ క్లినిక్‌లు పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ పనులు నాణ్యతతో చేపట్టి పూర్తి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం 1,095 కోట్ల రూపాయల నిధులు ఖర్చు చేయడానికి అనుమతి ఇవ్వడం జరిగిందన్నారు. ఈ పనులకు సంబంధించి త్వరలో టెండర్ ప్రక్రియ పూర్తి చేసి నిర్మాణ పనులను వేగవంతంగా చేపడతామన్నారు. అలాగే రాష్ట్రంలో సమాజ అభివృద్ధికి పూర్తి నిబద్ధతను చూపుతున్న హిందూస్థాన్ కోకా-కోలా బేవరేజెస్‌ను అభినందిస్తున్నానన్నారు. ఆరోగ్య సంరక్షణ సదుపాయాల లభ్యత, పారిశుధ్యం, నైపుణ్యాభివృద్ధి వంటి కీలకమైన రంగాలపై వారి దృష్టి నేరుగా స్వావలంబన ఆంధ్రప్రదేశ్ అనే మా ఉమ్మడి లక్ష్యానికి దోహదపడుతుందన్నారు. ఈ సంస్థ కార్యాక్రమాలైన గ్రామీణ ఆరోగ్యం, మహిళా సాధికారిత, పర్యావరణ అనుకూల వ్యర్థాల నిర్వహణపై రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వున్నాయన్నారు. తమ ప్రజా ఆరోగ్య కేంద్రాలను ఆధునీకరించడం, స్వచ్ఛమైన మంచినీటి పొందడం, స్వయం సహాయక బృందాలకు చురుకుగా మద్దతు ఇవ్వడం ద్వారా హెచ్‌సిసిబి ప్రజల శ్రేయస్సును మెరుగుపరుస్తోందన్నారు. తన నియోజకవర్గం ధర్మవరంలో వీరి సహకారంతో సుమారు 20 పాఠశాలల్లో ఆర్ఓ ప్లాంట్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సుమారు 100 మందులు అందుబాటులో వుంటాయని, త్వరలో కత్తిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులకు భూమి పూజ నిర్వహించడం జరుగుతుందన్నారు.



పాలసముద్రంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

## రిటైరైన డైరెక్టర్‌ను తిరిగి నియమించడం రాజ్యాంగ విరుద్ధం

**యానిమల్ హాస్బండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా సిహెచ్‌ఎస్ కృష్ణారావు**

**విజయవాడ, ఆగస్టు 4, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ పశు సంవర్ధక శాఖలో డైరెక్టర్‌గా పనిచేసి రిటైరైన టి దామోదర నాయుడును తిరిగి అదే పదవి బాధ్యతలు అప్పగించడం రాజ్యాంగ విరుద్ధమని ఏపి యానిమల్ హస్బండరీ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డా సిహెచ్‌ఎస్ కృష్ణారావు అన్నారు. సోమవారం విజయవాడలో ఆయన మీడియాతో మాట్లాడుతూ డైరెక్టర్ పదవికి అర్హులు పశుసంవర్ధక శాఖలో అధికారులున్నప్పటికి వారిని నియమించకుండా, ప్రభుత్వం 2025 జూలై 31న రిటైరైన దామోదర నాయుడును తిరిగి డైరెక్టర్‌గా కాంట్రాక్ట్ పద్ధతిలో నియమించిందన్నారు. సీనియారిటి నియామకాలు, ప్రమోషన్ రూల్స్, స్పష్టమైన నియామక ప్రక్రియలను పాటించకుండా ప్రభుత్వం ఈ నియామకం చేయడాన్ని పశుసంవర్ధక సంఘాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయ న్నారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 16 ప్రకారం ఈ నియామకం రాజ్యాంగ ఉల్లంఘన అవుతుందన్నారు. ఫండమెంటల్ రూల 56(ఎ) ప్రకారం 62 సంవత్సరాలు సరిగా పనిచేయాల్సిన అవసరముందన్నారు.

# చైన్‌స్నాచింగ్ గ్యాంగ్ దొంగలు అరెస్టు

**తిరుమల,ఆగస్ట్ 4ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో పలుప్రాంతాల్లో కార్లలో ,మహిళల బ్యాగ్‌లను తస్కరించి విలువైన బంగారు చైన్‌లు చోరీచేసిన మహారాష్ట్రకు చెందిన ఆరుగురి నిందితులను తిరుమల 1టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పట్టుబడిన వారినుండి 87గ్రాముల బంగారు చైన్లు, ఒక కట్టర్, మహారాష్ట్ర రిజిస్ట్రేషన్ వాహనం స్వాధీనం చేసుకున్నట్లు తిరుమల 1టౌన్ సిఐ విజచకుమార్ తెలిపారు. 2017,2024వ సంవత్సరంలో తిరుమల,మహారాష్ట్రల్లో నేరాలు చేశారు. తప్పించుకుతిరుగుతున్న వారిని తిరుమల 1టౌన్ పోలీసులు పట్టుకున్నారు. వీరంతా జల్సాలాకు అలవాటుపడి చెడువ్యసనాలతో సులభంగా డబ్బుసంపాదనకు దొంగతనం అలవాటుకు బానిసలయ్యారని తెలిపారు. గతనెలలో ఆలయం లోపల వెండివాకిలి వద్ద ఆరుగురు కలసి కృష్ణగిరికి చెందిన భక్తురాలు మెడలో బంగారుతాళిబోట్టుచైనును కట్‌చేసి దొంగతనం చేశారు. వీరిపై నిఘా ఉంచిన పోలీసులు ఎట్టకేలకు మహారాష్ట్ర నిందితులు అర్జున్‌లక్ష్మణ్‌మసాల్కర్, భగవాన్‌బావురావు గైక్వాడ్, గనేశ్‌సునీల్‌గైక్వాడ్, రవిజనార్ధన్ జాదవ్, ఆకాశ్‌బబన్‌గైక్వాడ్, వికాస్‌విజయ్ జాదవ్‌లను అరెస్టుచేశారు.
తదుపరి రిమాండ్‌కు తరలించారు. ఇదిలా ఉండగా తిరుమలలో డిటైప్‌క్వార్టర్స్‌లో మహేంద్ర వ్యాపారి ఇంట్లో దొంగతనం జరిగింది. సిసికెమెరాల ఆధారంగా పోలీసులు విచారణచేపట్టారు.

## సీమకు దక్కిన రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం కోశాధికారి పదవి

**- కొత్త పాలక మండలి ఎన్నిక**



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 4,ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ, కర్ణాటక,మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల పరిధిలోని దక్షిణ మధ్య రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం జోనల్ కోశాధికారి పదవి ఈదఫా జరిగిన సార్వత్రిక ఎన్నికలలో రాయలసీమ రైల్వే డివిజన్ అయిన గుంతకల్లు డివిజన్‌కు దక్కింది. రానున్న మూడేళ్ల కాలవ్యవధికిగాను జూలై 30న సికింద్రాబాద్‌లోని రైల్వే ఎస్‌సి,ఎస్‌టి ఉద్యోగుల సంఘం జోనల్ కార్యాలయంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో కొత్త జోనల్ కమిటీని సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మేరకు డిప్యూటీ సిపిఓ/లైజన్ అధికారి సోమవారం ఆదేశాలు జారీ చేశారు. జోనల్ అధ్యక్షుడుగా గుంటుపల్లి వర్క్‌షాప్‌లో సీనియర్ అకౌంటెంట్‌గా పనిచేస్తున్న ఎ వినోద్ ఎన్నిక కాగా,జోనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నాందేడ్ సీనియర్ డిసిఎం కార్యాలయంలో సిటిఐగా పనిచేస్తున్న ధర్మానాయక్,జోనల్ కార్యదర్శిగా సికింద్రాబాద్‌లోని పిఎఫ్ఎ కార్యాలయంలో ఎఎఫ్ఎగా పనిచేస్తున్న జి దశరథిక్రిష్ణ,జోనల్ అదనపు కార్యదర్శిగా లాలాగూడ వర్క్‌షాప్‌లో సీనియర్ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న కెపి హరిప్రసాద్,జోనల్ కోశాధికారిగా గుంతకల్లు బిఆర్ఐ నార్త్ కార్యాలయంలో పనిచేస్తున్న యస్ సాయిబాబాలు ఎన్నికైనట్లు సంబంధిత కార్యాలయంలో పనిచేస్తున్న యస్ సాయిబాబాలు ఎన్నికైనట్లు సంబంధిత అధికారులు తమ ఆదేశాల్లో పేర్కొన్నారు.

# ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు వచ్చే దెన్నడో?

**- కొత్తగా దరఖాస్తు చేసుకున్నా లైసెన్స్ మంజూరులో అంతులేని జాప్యం**

**అనంతపురం, ఆగస్టు 4 ప్రభాతవార్త బ్యూరో** ఎన్నో దశాబ్దాలుగా ప్రతి ఏటా కోట్లాది రూపాయల ఖర్చుతో సేవా, అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ప్రముఖ స్వచ్ఛంద సంస్థ రూరల్ డెవలప్‌మెంట్ ట్రస్ట్ (ఆర్‌డిటి)భవితవ్యం ఆగస్టు 16వ తేదిలోగా తేలే అవకాశం కనిపిస్తోంది. ఆర్‌డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులను కేంద్ర ప్రభుత్వం ఇస్తుందా లేదా అన్నది ఆగస్టు 16వ తేదీలోగా తేల్చే అవకాశం ఉందని తెలియవచ్చింది. ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తరుపున టిడిపి ఎంపిలల బృందం ఎఫ్‌సిఆర్ఏ ఉన్నతాధికారులను కలిసి అనుమతులు ఇప్పించే విషయంలో స్పందించకపోతే అనంతపురం జిల్లాకు పెద్ద నష్టం వాటిల్లే అవకాశం ఉంది. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నందున మన ఎంపిలు అందరూ ఆగస్టు 15వ తేది వరకు ఢిల్లీలోనే ఉండే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే టిడిపి కూటమి ప్రభుత్వం తరుపున ఎంపి శ్రీకృష్ణదేవరాయలు నేతృత్వంలో ఎంపిలు ఎఫ్‌సిఆర్ఏ అధికారులను, కేంద్ర మంత్రులను కలిసి ఉన్నారు. సిఎం చంద్రబాబునాయుడు కూడా ఆర్డిటి విషయంలో స్పందించి కేంద్రానికి లేఖ కూడా రాశారు. వైసిపి తరుపున మాజీ ఎంపి తలారి రంగయ్య, కళ్యాణదుర్గం ప్రాంతంలో ఆర్డిటి కోసం పాదయాత్ర చేశారు. ఈ కార్యక్రమంలో పాలువురు వైసిపి మాజీ ఎంపిలు, కార్యకర్తలు పాల్గొన్నారు. పలు ప్రజా సంఘాలతోపాటు, స్వచ్ఛంద సంస్థలు, అన్ని రాజకీయ పార్టీలు మద్దతుగా నిలిచి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి పెంచుతూ వచ్చారు. ఈ నేపథ్యంలో అధికార తెలుగుదేశం పార్టీ ఎంపిలు, ఎమ్మెల్యేలు కూడా ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతుల విషయంలో సంపూర్ణమద్దతు ప్రకటించి, వారు కూడా గట్టి ప్రయత్నాలు చేస్తూ వచ్చారు. ఈ నేపథ్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు కూడా గట్టిగా స్పందించి ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు ఇప్పిస్తామని ఇందుకోసం కూటమిప్రభుత్వం గట్టిగా ప్రయత్నిస్తుందని బహిరంగంగా ప్రకటించారు. ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులు ఇప్పించే విషయంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర ఎంపిలు, ఎమ్మెల్యేలను కలుపుకుని అవసరమైతే ఢిల్లీకి కూడా వెళ్తామని ప్రకటించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ప్రముఖ స్వచ్ఛంద సంస్థ ఆర్డిటికి ఎఫ్‌సిఆర్ఏ అనుమతులను పునరుద్దరించలేమని కొత్తగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.

# పిజి, వైద్యవిద్య ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యులకు రిజర్వేషన్

**ఆరోగ్యశాఖ ప్రతిపాదనను ఆమోదించిన సిఎం చంద్రబాబు**

**విజయవాడ,ఆగస్టు4,ప్రభాతవార్తప్రతినిధి:** 2025-26 విద్యా సంవత్సరానికి పోస్ట్ గ్రాడ్యుయేట్ (పి.జి) వైద్య విద్య కోర్సుల ప్రవేశాల్లో ప్రభుత్వ వైద్యుల రిజర్వేషన్ కోటాను రాష్ట్ర ప్రభుత్వం నిర్ధారించింది. ఈ విషయంలో వైద్యారోగ్య శాఖ ప్రతిపాదనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదించారు. 2028-29 సంవత్సరంలో ప్రభుత్వాసుపత్రుల్లో క్లినికల్ మరియు నాన్ క్లినికల్ స్పెషలిస్టుల అవసరాలను మదింపు చేసి ప్రభుత్వం రిజర్వేషన్ కోటాపై నిర్ణయం తీసుకొంది. దీంతో పాటు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పి హెచ్ సీ లు ) పనిచేసే వైద్యుల ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని రిజర్వేషన్ కోటా విషయంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు వైద్యరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ తెలిపారు. 7 క్లినికల్ కోర్సుల్లో 15 రిజర్వేషన్
202526 సంవత్సరంలో జరిగే పి. జి. వైద్య విద్య కోర్సుల్లో జరిగే ప్రవేశాలల్లో 7 క్లినికల్ సబ్జెక్టుల్లో ప్రభుత్వ పిహెచ్ సీ వైద్యులకు 15 రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పిడియాట్రిక్స్, గైనకాలజీ, ఎనస్తీషియా, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు రైడియాలజీ కోర్సుల్లో ఈ మేరకు రిజర్వేషన్ కల్పించారు. మొత్తం 17 కోర్సుల్లో పి. జి ప్రవేశాలు జరుగుతాయి. ప్రవేశాలు జరిగే మొత్తం 9నాన్ క్లినికల్ కోర్సులో 30 రిజర్వేషన్ కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ విభాగాలు హాస్పిటల్ అడ్మినిస్ట్రేషన్, బయో కెమిస్ట్రీ, ఏనాటమీ, ఫిజీయాలజీ, ఫారెన్సిక్ మెడిసిన్, మైక్రోయ్బాలజీ, పాథాలజీ, సోషల్ ప్రివెంటివ్ మెడిసిన్.
1144 ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేసే 2288 వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా దృష్టిలో పెట్టుకుని రిజర్వేషన్ పై నిర్ణయం తీసుకున్నామని వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. మంత్రిత్వ శాఖ కార్యదర్శి తో కూడిన ఆరుగురు ఉన్నతాధికారుల కమిటీ 2028 29 సంవత్సరంలో స్పెషలిస్ట్ ల అవసరం పై మదింపు చేసి వివిధ విభాగాల్లో అవసరాలను గుర్తిస్తూ నివేదిక ఇచ్చిందని మంత్రి వివరించారు. ఉన్నత విద్య పొందాలనే ప్రభుత్వ వైద్యుల ఆశలు, ఆకాంక్షలను కూడా పరిగణలోకి తీసుకుని అవసరాల కంటే ఎక్కువగా ప్రభుత్వ వైద్యులకు పి.జి కోర్సుల్లో రిజర్వేషన్లు కల్పించాలని ఆరోగ్యశాఖా మంత్రి వెల్లడించారు. రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రవేటు వైద్య కళాశాలల్లో కన్వీనర్ కోటా (ప్రభుత్వ కోటా ) కింద లభించే 50 పి.జి కోర్సుల్లో ప్రభుత్వం నిర్ణయించిన రిజర్వేషన్ కోటా మేరకు ప్రభుత్వ వైద్యులకు ప్రవేశాలు లభిస్తాయి.

## శృంగధార గిరిజన గ్రామంలో నాటు తుపాకీ కాల్పుల కలకలం

## భార్య, భర్తలకు తీవ్ర గాయాలు

**శంఖవరం ఆగస్టు 4 ప్రభాతవార్త** శంఖవరం మండలంలోని సబ్ ప్లాన్ ఏజన్సీలోని పెదమల్లాపురం పంచాయతీ పరిధిలో గల శృంగధార గిరిజన గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి సమయంలో నాటు తుపాకీ కాల్పులు కలకలం రేపాయి. సునిసిత గ్రామాల్లో తుపాకీ కాల్పులు జరగడంతో గ్రామమంతా నిశరాత్రి వేళ ఉలిక్కిపడింది. అర్ధరాత్రి వేళ కాల్పుల శబ్ధంతో నిద్రలేచిన గ్రామస్తులు శబ్దం వినిపించిన ప్రాంతానికి చేరుకోగా అగంతకుడు కాల్చిన కాల్పులకు భార్య, భర్తలకు తీవ్ర గాయాలై రక్తస్రావంతో పడిపోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శృంగధార గ్రామానికి చెందిన కాకూరి చంద్రయ్య (31), కాకూరి సూర్యవతి (28) భార్యభర్తలు కాగా, వీరికి ముగ్గురు పిల్లలు ఉన్నారు. సూర్యవతి తనకు పూర్వ పరిచయం ఉన్న రంప చోడవరం ఏరియాకు చెందిన మణికంఠ అనే వ్యక్తితో భర్తను, పిల్లలను వదిలేసి వెళ్ళిపోయింది.

Main tab page 7_Main tab page 7.qxd 8/5/2025 1:33 AM Page 1



# ఎమ్మెల్యే కప్ ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా



**అనకాపల్లి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**

ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 18. 19.20. తేదీలలో జరుగనున్న రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీల ఎమ్మెల్యే కప్ ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. నాగులాపల్లిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోదరుడు, నా సహచర ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జన్మదినం పురస్కరించుకొని నాగులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల యువతకి ఆసక్తి కలిగించడంతో పాటు వాళ్లలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి తద్వారా వాళ్లకు క్రీడల ద్వారా రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా వేలాది రూపాయలు మిగతా 8లో..



విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు

# వార్త

26

# అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి

- 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు
- ఈకెవైసి ప్రక్రియ వేగవంతం చేయాలి
- పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్




**పాడేరు, ఆగష్టు 4, ప్రభాతవార్త**

అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలి, ఆగష్టు 25వ తేదీ నుండి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి రానున్నాయని పౌర సరఫరాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ అన్నారు. సోమ వారం కలెక్టరెట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. పౌర సరఫరాల శాఖామాత్యులు మాట్లాడుతూ జిల్లా లో క్షేత్ర స్థాయిలో వాస్తావ పరిస్థితులు పరిసిలించడానికి, రేషన్ సరఫరా జరుతున్న పనితీరు పరిసిలించడానికి ఈ రోజు అధికారులు , ప్రజా ప్రతినిధులతో కలిసి పర్యటించడం జరిగిందన్నారు. వయో వృద్దులకు ఇంటికే నిత్యావసర సరుకులు అందిసచడం జరుగుతుందన్నారు. ఎఫ్ పి షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి తెచ్చుకోవచ్చని, ఈ అవకాశాన్ని అందరికి సంతృప్తి కరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ఆగష్టు 25వ తేదీ నుండి (స్మార్ట్) కొత్త రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా 1,46,00000 అందజేయడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్ప డిన తరువాత పౌరసరఫరాల శాఖ నుంచి అనేక సంస్కరణలు, కొత్త విధానం ప్రజలకు మరింత మేలైన సేవలు అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నమన్నారు. భారతదేశం లోనే 96.4 శాతం ఈకెవైసి పూర్తి చేస్కుని ఆంధ్రప్రదేశ్ అగ్ర స్థానంలో నిలిచిందన్నారు. 1400 టవర్స్ నిర్మాణం అందుబాటులో ఉన్నా యని, ఇంకా కొన్ని టవర్స్ త్వరలోనే రానున్నాయని అన్నారు. దీపం పథకం గ్యాస్ డెలివరీ విషయంలో ఎటువంటి అవకత వకలు జరగకూడదన్నారు. ప్రతి లబ్ధిదారుణి కి రూ. 851 లకు మూడు సైలింద్రేస్ డెలివరీ జరగాల్సిందే అన్నారు. గిరిజనాలు కస్టపడి సృష్టిస్తున్న గిరిజన సంపదను 29 వేల ఎఫ్ పి షాపుల్లో అందుబాటులోకి తేవడం జరుగుతుంది అన్నారు. రాబోయే రోజు లలో మరింత మెరుగైన సేవలు నాణ్యమైన సరుకులు ఇవ్వడానికి చెర్యలు చేపడతామన్నారు. మంచి సంస్కహరణలు తీసుకురా వడం జరిగిందని, మేలురకమైన బియ్యం అందజేయడం జరుగు తుందన్నారు. సంతల వద్దకు వెళ్లి అక్కడ దీపం పథకం, నిత్యా వసర సరుకులు ఎలా అందుతున్నాయి అన్న అంశాలపై ఆరాతి యాలన్నారు. ప్రధానంగా కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత చాలా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు ముందుగా జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్, జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ జిల్లాలో మండలాల వారీగా చౌక ధర దుకాణాలు, ఆన్లైన్, డోర్ టు డోర్ ద్వారా నిత్యావసర సరుకుల పంపిణి వివరాలు వివరించారు. అలాగే ఈకెవైసి స్టేటస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పౌరసర్ఫరాల కమిషనర్ సౌరబ్ గౌర్ పలు సూచనలు అందజేశారు. పౌర సర్ఫరాల కమిష నర్ సౌరబ్ గౌర్ మాట్లాడుతూ ఎల్ పిజికి కూడా ఈకెవైసి తప్పక చేయించాలని, ఈకెవైసి చేస్తేనే లబ్దిదారులు పెరుగుతారన్నారు. జిల్లాలో నేటికీ 25 శాతం మాత్రమే ఈకెవైసి జరిగిందని ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో జి.సి.సి మేనేజింగ్ డైరెక్టర్ కల్పనా కుమారీ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, సహాయ కలెక్టర్ సాహిత్, వర్చ్యువల్ ద్వారా రంపచోడవరం,చింతూరు ప్రాజెక్ట్ అధికారులు కట్టా సింహాచలం, అపూర్వ భారత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ,ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి ఝాన్సీ రామ్, డిఇఓ పి. బ్రహ్మాజీ సంబంధిత శాఖాధికారులు,అన్ని మండలాల తహసీల్దార్లు, సిఎస్డిటిలు పౌరసర్ఫరాల, అధికారులుసిబ్బంది పాల్గొన్నారు.

## రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి: జిల్లా వైసీపీ అధ్యక్షులు కె.కె.రాజు

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**



రైతు సమస్యల్ని తక్షణమే పరిష్కరించాలని సోమవారం విశాఖపట్నం వైసీపీ జిల్లా అధ్యక్షులు కె.కె. రాజు ఈ మేరకు జిల్లా కలెక్టర్ హారీందర్ ప్రసాద్ ను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రైతులకు అనేక హామీలు ఇచ్చిందని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ రూపంలో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకపోగా రైతులను మరిన్ని కష్టాలకు గురిచేస్తోందని అన్నారు. రైతులకు పెట్టుబడి సహాయం కింద సంవత్సరానికి రూ. 20వేలు ఇస్తామని, జూన్, 2024 నుంచే దీన్ని అమలు చేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చి మాట తప్పిందని అన్నారు. ఈ రెండు సంవత్సరాలకు గాను ప్రతి రైతుకు రూ.40వేలు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.5 వేలు మాత్రమే ఇచ్చారని, రైతులను ఈ రకంగా మోసం చేశారని, అంతేకాక 7లక్షల మందికి ఈ పథకాన్ని కోసేశారని అన్నారు. దీనివల్ల వ్యవసాయ పెట్టుబడుల కోసం రైతులు అధిక వడ్డీలతో ప్రైవేటు అప్పుల మీద ఆధారపడే పరిస్థితిని సృష్టించారని అన్నారు. వీటితోపాటు ఏరైతుకూ గిట్టుబాటు ధర దొరకడంలేదని, రైతు తాను పండించిన పంటలను రోడ్డుమీద వేయాల్సిన పరిస్థితి నెలకొందని అన్నారు. ఉచిత పంటల బీమాను రద్దుచేశారని, . గత ఏడాది ఇన్సూరెను చెల్లించకపోవడంతో రైతులకు బీమా డబ్బులు రాని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. అంతే కాదు రైతులకు సున్నావడ్డీ పథకాన్నికూడా ఎత్తివేశారని అన్నారు. రైతుకు విత్తనం నుంచి పంట అమ్మకం వరకూ అండగా ఉన్న ఆర్బీకేల వ్యవస్థను పూర్తిగా నీరుగార్చారని, గ్రామస్థాయిలో రైతులకు చేదోడుగా ఉన్న వ్యవస్థలను ధ్వంసం చేశారని అన్నారు. వీటన్నింటితోపాటు రైతులకు ఎరువులను పంపిణీచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని, ఎరువుల కొరతతో రైతులు అష్టకష్టాలు పడుతున్నారని అన్నారు. ఎరువులకోసం మళ్లీ రైతులు క్యూలో నిలబడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని, రైతులకు అందుబాటులో ఎరువులు ముఖ్యంగా యూరియా దొరక్కపోవడంతో ఎక్కడకు వెళ్లాలో రైతులకు అర్థం కాని పరిస్థితి నెలకొందని అన్నారు. ఈ పరిస్థితులను ప్రైవేటు వ్యాపారులు సిండికేట్గా ఏర్పడి రైతులను దోపిడీ చేస్తున్నా రని అన్నారు. యూరియా కేటాయింపులకు, సరఫరాకు మధ్య చాలా వ్యత్యాసం ఉంది. పొటాష్ కలిసిన కాంప్లెక్స్ ఎరువుల ధరలు అమాంతం పెరిగిపోయాయని అన్నారు. బఫర్ స్టాక్ నిర్వహణ లోపం కారణంగా యూరియా ధరలను సైతం వ్యాపారస్తులు పెంచేస్తున్నారు. యూరియా బస్తాపై బ్లాక్ మార్కెట్లో రూ.60 నుంచి రూ.100 వరకు అదనంగా డిమాండ్ చేస్తున్న పరిస్థితులు నెలకొన్నాయని అన్నారు. పరిస్థితులు కళ్లముందు కనిపిస్తున్నా, ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా దీనిపై కథనాలు వస్తున్నా. ప్రభుత్వం మాత్రం స్పందించడంలేదని అన్నారు. రైతులు ఓవైపు కష్టాలు పడుతున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కనీసం సమీక్షలు చేసే పరిస్థితికూడా కనిపించడంలేదని అన్నారు. అధికారులతో అత్యవసర సమావేశాలు ఏర్పాటు చేసి, గ్రామస్థాయి వరకూ పంపిణీపై దృష్టిపెట్టాలి. ఎప్పటి కప్పుడు సమాచారం తెప్పించుకుని, కొరత ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిపెట్టాలి. గ్రామాల్లోనే రైతు భరోసా కేంద్రాల్లో నిల్వలు ఉంచాలి. అక్కడే రైతులందరికీ అందజేయాలని డిమాండ్ చేశారు.

## తెల్లవారుజాము వేళ అష్టదిగ్బంధనం



## లూపిన్ ఫార్మాలో విష వాయువులు లీకు

- ఆరుగురు ఉద్యోగులకు అస్వస్థత
- ప్రమాదంపై సమగ్ర విచారణ జరిపించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్



8 లో...

## పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**



దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 35వ వార్డు పరిధిలో ఉన్న సిబిఎం స్కూలు వెనక పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమాలు నిర్వహించారు. 35వార్డ్ పరిధిలో కల్లుపాకలు ఏరియా నందు 19.90లక్షల నిధులతో ఎస్.డబ్ల్యూ డ్రైన్ నిర్మాణం, 35వార్డ్ పరిధిలో సీబీఎం స్కూల్ వెనుక రోడ్డు ఏరియా నందు 19.85లక్షల నిధులతో సి.సి. డ్రైన్స్ నిర్మాణం, అలాగే దుర్గాలమ్మ గుడి నుండి రామకృష్ణ జంక్షన్ రెండువైపుల 18.85లక్షల నిధులతో సి.సి. డ్రైన్స్ నిర్మాణం, అలాగే ఫ్రూట్ మార్కెట్ ఏరియా నందు19.95లక్షల నిధులతో సి.సి. రోడ్లు నిర్మాణం శంఖుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పాయింట్ ఆఫ్ కాంట్రాక్టర్ శివ ప్రసాద్ రెడ్డి, స్థానిక కార్పొరేటర్ విల్లూరి భాస్కర్, కూటమి నేతలు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ 35 వార్డు పరిధిలో 80 లక్షల నిధులతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ తీవ్ర ఇబ్బందులు పడేవారని, కూటమి ప్రభుత్వము అధికారంలోకి వచ్చి మేజర్ రోడ్ల రిపేరు పనులు పూర్తి చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం చిన్న బజార్ రోడ్ల మరమ్మత్తులు టేక్ ఆఫ్ చేయడం జరిగింది, సుమారు మరో సంవత్సరం ,ఆరు నెలల్లో మొత్తం అన్ని పనులు పూర్తి చేస్తామని తెలిపారు.నియోజకవర్గ పరిధిలో డ్రైనేజీ వ్యవస్థ రూపు రేఖను పూర్తిగా మారుస్తాంగత ప్రభుత్వానికి ,ఈ ప్రభుత్వానికి తేడా ప్రజలకు గమనించాలినియోజకవర్గ ప్రజలకు ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తాములక్ష్మీ నగర్ హౌసింగ్ త్వరలోనే తయారు కాబోతోంది ప్రజలకు అనుకూలంగా ప్రజా పరిపాలన సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్, నారా లోకేష్ కోరిక ప్రజలకు ఆర్థిక సంస్కరణ ,సంక్షేమం రెండు సమపాలలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంమేము కూడా అభివృద్ధి, సంక్షేమం ప్రధాన ఎజెండాగా ముందుకు పోతున్నాంవిశాఖపట్నంకి మెట్రో ప్రాజెక్టు, పరిశ్రమలు ,ఆర్సి మిట్టల్ వంటి పరిశ్రమలున్నాయిప్రజలు రాక్షస పాలన నుంచి బయటికి వచ్చామని ఆనందంగా ఉన్నారని తెలిపారు.

# ఛీ..ఛీ గలీజు దందా

**పైకేమో అవి మసాజ్ సెంటర్లు.. లోపల జరిగే యవ్వారమే వేరు. స్పా పేరుతో నిర్వహిస్తూ అమ్మా యిలతో అట్రాక్ట్ చేస్తారు. అక్కడికి వెళ్తే చాలు వలపు వలలో మిమ్మల్ని ఊరిస్తూ ఉంటారు. కాస్త కమిట్ అయితే సర్వసుఖాలు ఉంటాయని ఆఫర్ చేస్తారు. టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడుల్లో కొన్ని స్పా సెంటర్లలో జరిగిన చీకటి భాగోతం ఇప్పటికే వెలుగులోకి వచ్చిన సంగతి తెలిసిందే..స్పా ముసుగులో ఇతర రాష్ట్రాల అమ్మాయిలతో అసాంఘిక కార్య కలాపాలు నిర్వ హిస్తున్నట్లు,కనీసం అనుమతులు కూడా తీసు కోకుండా వీటిని నిర్వహిస్తున్నట్లు ఇటీవల తనిఖీల్లో బయటపడినప్పటికీ ఇంకా చాలా స్పా సెంటర్లలో గుట్టు చప్పుడు కాకుండా ఆ గలీజు దందా సాగిపోతూనే ఉంది... తాజాగా విశాఖలో మరో స్పా సెంటర్ పై టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడులు చేశారు.**

- స్పా సెంటర్లపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపుదాడులు
- యాక్షన్ బ్యూటీ జోన్ యుని సెక్స్
- సెలూన్‌లో బయటపడ్డ అసాంఘిక కార్యకలాపాలు
- పోలీసుల అదుపులో ఇద్దరు ఆర్గనైజర్లు, ఇద్దరు విటులు
- రెస్క్యూ హోంకు ఆరుగురు యువతలు



**విశాఖ క్రైమ్ ప్రభాతవార్త**

విశాఖలో ఇటీవల కాలంలో స్పా సెంటర్లపై పోలీసులు మెరుపు దాడులు చేస్తున్నారు. అయితే..ఈ చీకటి కార్యకలాపాలు కాస్త తగినట్టు అనిపించినా.. గుట్టుగా మరికొంతమంది అనైతిక కార్యకలా పాలకు స్పా సెంటర్లను అడ్డాలుగా మార్చేస్తున్నారు. తాజాగా టాస్క్ ఫోర్స్ పోలీసులకు కీలక సమాచారం అందడంతో.. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ సీఐలు భాస్కరరావు, అప్పలనాయుడుల ఆదేశాలు మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్సై భరత్ కుమార్ రాజు తన బృందంతో కలిసి ఎంవిపి సీఐ మురళి అతని టీం సంయుక్తంగా సోమవారం ఎంవిపి, సెక్టార్ 5, గిరిజన్ భవన్ దగ్గర ఉన్న యాక్షన్ బ్యూటీ జోన్ యుని సెక్స్ సెలూన్‌పై మెరుపుదాడులు చేశారు. స్పా మాటున సాగిపోతున్న చీకటి కార్యకలాపాల వ్యవహారం బయటపెట్టారు. ఆరుగురు యువతులను రెస్క్యూ చేసిన టాస్క్ ఫోర్స్ పోలీసులు.. ఇద్దరు నిర్వాహకులు సాయి, కిరణ్‌లతో పాటుగా మరో ఇద్దరు విటులను అరెస్టు చేశారు. తెలుగు రాష్ట్రాల నుండి యువతలను తీసుకొచ్చి అసాంఘిక కార్యకలాపాలకు ప్రోత్సహిస్తున్నట్లు గుర్తించారు. మసాజ్ కోసం వచ్చేవారికి యువతులతో ఎరవేసి ట్రాప్ చేస్తున్నట్లు టాస్క్ ఫోర్స్ పోలీసులు నిర్ధారణకు వచ్చారు.

## ఉక్కు శాఖా మంత్రి కుమారస్వామిని కలిసిన ఎంపీ శ్రీభరత్



- తొలగించిన కాంట్రాక్టు ఉద్యోగులను మళ్లీ పునర్నియామకం చేయాలి అని కోరిన ఎంపీ శ్రీభరత్స్టీల్ ప్లాంట్ కు పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం చేయాలి అని విజ్ఞప్తి

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**

విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు మతుకుమిల్లి శ్రీభరత్ సోమవారం న్యూఢిల్లీలో కేంద్ర ఉక్కు, పరిశ్రమల మంత్రి హెచ్.డి. కుమారస్వామిని కలిసి, విశాఖ స్టీల్ ప్లాంట్ కు సంబంధించిన ముఖ్యమైన సమస్యలను ఆయన దృష్టి కి తీసుకువెళ్లారు.ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ స్టీల్ ప్లాంట్ అభివృద్ధికి కీలకంగా పనిచేసిన ఆర్ కార్డులు కలిగిన కాంట్రాక్ట్ ఉద్యోగుల పునర్నియామ కాన్ని కేంద్రం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. అలాగే, స్టీల్ ప్లాంట్ లో ఉన్న కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖకు బదిలీ చేయాలని, తద్వారా విద్యార్థులకు స్థిరమైన విద్యా సదుపాయాలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇక ప్లాంట్ పరిధిలో నడుస్తున్న విమల విద్యాలయం సిబ్బందికి వాలంటరీ రిటైర్మెంట్ స్కీం అమలుచేయాలని, తద్వారా వారికి ఆర్థిక భద్రత కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ శ్రీభరత్ , సంస్థలో పూర్తిస్థాయి ఉద్యోగుల నియామకం అత్యవసరమని, దీనివల్ల ప్రమోషన్లు, ఉత్పత్తి సామర్థం, ముడిసరకుల లభ్యత వంటి వ్యూహాత్మక అంశాలను సమర్థంగా ముందుకు తీసుకెళ్లే అవకాశం ఉంటుందని మంత్రికి వివరించారు. ఎంపీ శ్రీభరత్ తీసుకెళ్లిన ప్రతిపాదనలను సానుకూలంగా పరిగణించి చర్యలు తీసుకుంటామని ఉక్కు శాఖా మంత్రి పేర్కొన్నారు. ఈ సమస్యల పరిష్కారానికి మంత్రిత్వ శాఖ తరఫున పూర్తి మద్దతుతో ముందుకు వస్తామని ఆయన హామీ ఇచ్చారు.



## మూడు దశల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్

8

## ఎమ్మెల్యే కప్ ఆవిష్కరించిన టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా

**తరువాయి..** అక్రమంగా దోచుకుని గ్రామీణ క్రీడలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ యువతకు క్రీడల్లో మంచి అవకాశాలు ఏర్పడే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలు ప్రోత్సహించడం ద్వారా శారీరక మానసికంగా దృఢంగా తయారు చేసి వాళ్లకు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి అవసరమయ్యే అన్ని అవకాశాలను కల్పించడం ద్వారా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబాడీ కార్యనిర్వహణ కార్యదర్శి. ఊరుకుటి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, శరగడం యోగి నాగేశ్వరరావు, ఆడారి ఆనంద్, సన్యాసినాయుడు, పొలమరశెట్టి మురళి, ఆడారి గణేష్, ఆడారి జనార్ధన్ రావు, పొలమరశెట్టి నాగు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి కోటేశ్వరరావు, జిల్లా టెక్నికల్ కోచ్ లు ఎం గణపతి, ఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏసియన్ రోలర్ స్కేటింగ్ గోల్డ్ మెడలిస్ట్ సాయి సంహితను అభినందించిన వి.సి

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**



20వ ఏసియన్ రోలర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు సౌత్ కొరియాలో జరిగాయి. ఈ పోటీలు కొరియా రోలర్ స్పోర్ట్స్ ఫెడరేషన్ నిర్వహించారు. ఈపోటీల్లో ఏ యూ విద్యార్థి సాయి సంహిత గోల్డ్ మెడల్ తోపాటు సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది. ఈ స్కేటింగ్ పోటీలలో ఆకుల సాయి సంహిత ను ఏ యూ వి సి ప్రొఫెసర్ జి.పి. రాజశేఖర్ తన ఛాంబర్లో అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ, జాతీయ స్థాయిలో 120 పతకాలు సాదించారు. ప్రస్తుతం ఏయూ కాలేజ్ ఆఫ్ మ వాళా ఇంజనీరింగ్ లో నాల్గవ సంవత్సరం మెఖానికల్ ఇంజనీరింగ్ చదువుతుంది. ఏసియన్ రో లర్ స్కేటింగ్ ఛాంపియన్ షిప్లో పతకం సాదించడం పట్ల ఏయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య జీపీ రాజశేఖర్, రెక్టార్ ఆచార్య కిషోర్ బాబు, ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఈఎన్ ధనుంజయరావు, మవాళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్ పద్మశ్రీ, ఏయూ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్, విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ప్రొఫెసర్ ఎన్ ఎం యుగంధర్, గోల్డ్ మెడలిస్ట్ సాయి సంహిత తల్లి పాల్గొన్నారు.

## మహా స్కెచ్....జెడ్పీ చైర్ పర్సన్ సీటు కు ఎసరు ?

### - నేడు అసమ్మతి వాదుల రహస్య సమావేశం

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 4, ప్రభాతవార్త**

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ సుభద్రను పదవీ గండం వెంటాడుతూనే ఉంది. ఆమెను దించేయడానికి సొంత పార్టీ వర్గాలే కృషి చేయడం, పార్టీ సీనియర్ నాయకులు బొత్స సత్యనారాయణ దగ్గర గత నెల పంచాయతీ జరగడం తెలిసిందే. విషయం జగన్ దృష్టికి తీసుకువెడతానని బొత్సా హామీ ఇవ్వడం తెలిసిందే. నెలరోజులు అయినప్పటికీ ఎటువంటి స్పందన లేకపోవడంతో జెడ్పీటీసీలు అవమానంగా భావించారు. దీంతో అధిష్టానంతో తాడో పెడో తేల్చుకోవాలని డిసైడ్ అయ్యారు. వాస్తవానికి జిల్లా పరిషద్ లో 39 జెడ్పీటీసీ లకు గాను టీడీపీ ఒకస్థానం, సిపిఐ ఒక స్థానం, వైసీపీ 37 స్థానాలను గెలుచుకుంది. దీంతో ఏకగ్రీవంగా వైసీపీ అభ్యర్థి జల్లిపల్లి సుభద్ర చైర్ పర్సన్ గా ఎన్నికయ్యారు. ఈ స్థానం ఎస్టీ మహిళ కు రిజర్వు కావడం వల్ల అప్పట్లో ఈ పదవి కి పెద్ద పోటీ లేకుండానే ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిపోయింది. అయితే తరువాత భీమిలి, పాడేరు జడ్పీటీసీ లు టీడీపీ లో చేరారు. ఇప్పుడు టీడీపీ అధికారంలోకి వచ్చాక వైసీపీ జెడ్పీటీసీ ల్లోనే ఒకవర్గం సుభద్ర ను పదవి నుంచి దింపేసి పరిషత్ చైర్ పర్సన్ స్థానాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నం చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో దేవరాపల్లి దగ్గర మామిడిపల్లి రిసార్ట్స్ లో రేపు మంగళవారం రహస్య సమావేశం ఏర్పాటుకు వైసీపీ అసమ్మతి జెడ్పీటీసీ లు ఏర్పాట్లు చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. చైర్ పర్సన్ స్థానాన్ని ఆశిస్తున్న జి. మాడుగుల జెడ్పీటీసీ వెంకట లక్ష్మి ఇప్పటికే కొంతమంది సభ్యులతో ఒప్పందం చేసుకున్నట్లు తెలిసింది. ఈ ఒప్పందంలో భాగంగా ఒక్కో సభ్యునికి 5 లక్షల రూపాయల చొప్పున ఇవ్వడానికి కూడా సిద్ధమైనట్లు సమాచారం. ఇప్పటికే 13 మందికి లక్ష రూపాయల చొప్పున అడ్వాన్స్ కూడా ఇచ్చేసినట్లు పుకార్లు షికార్లు చేస్తున్నాయి. జులై 26 న కొంతమంది సభ్యులు జెడ్పీ సీఈఓ కి లేఖ రాస్తూ చైర్ పర్సన్ సుభద్ర దగ్గర పనిచేస్తున్న సీసీ ప్రసాద్ ను అక్కడి నుంచి తప్పించి ఆయన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని డిమాండ్ చేసినట్లు సమాచారం. ఈ లేఖ లో సుమారు 24 మంది సంతకాలు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం జరిగే అసమ్మతి సమావేశానికి పదిహేను మంది సభ్యులను మించి హాజరయ్యే అవకాశం లేదని సుభద్ర వర్గీయులు భావిస్తున్నారు. మరి ఇంత జరుగుతున్నా వైసీపీ అధిష్టానం ఇప్పటికీ దీనిపై దృష్టి సారించక పోవడం విచిత్రం.

## టిడిఆర్ బాండ్లు వద్దని వినతి

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అనకాపల్లి నుండి అచ్యుతాపురం రోడ్డు విస్తరణలో భూములు, ఇల్లు, షాపులు కోల్పోతున్న నిర్వాసితులకు టిడిఆర్ బాండ్లు వద్దని ,2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం అందించాలని సోమవారం ఉదయం ప్రజా దర్బార్ లో వీఎంఆర్డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ కి వినతిపత్రం అందజేశారు. సిపిఎం కార్పొరేటర్ బొడ్డు గంగారావు, నిర్వాసితుల సంఘం కన్వీనర్ ఆర్ రాము, కో కన్వీనర్ కే రాజ నడాకవరపు, రైతు సంఘం నాయకులు కర్రి అప్పారావు, బాబూరావు తదితరులు పాల్గొని మాట్లాడారు. రహదారి విస్తరణలో ఇల్లు పూర్తిగా పోతున్న వారికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ లో ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరారు. చిరు వ్యాపారం చేస్తూ ఆదాయం కోల్పోతున్న చిరు వ్యాపారులను నిర్వాసితులు గా పరిగణించి ప్యాకేజి ఇవ్వాలని, ఉపాధి కల్పించాలని కోరారు. గత ఒప్పందం ప్రకారం నిర్వాసితులకు నగదు చెల్లింపులు చేయాలని కోరారు. దీనిపై చైర్మన్ ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ నిర్వాసితుల సమస్యను అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చారు.

## బ్రాండిక్స్ ఇంటిమేట్ ఇండియాలో మహిళల భద్రతా అంశాలపై అవగాహన కార్యక్రమం

**విశాఖపట్నం ప్రతినిధి, ఆగస్ట్ 4, ప్రభాత వార్త**

బ్రాండిక్స్ ఇంటిమేట్ ఇండియా కంపెనీలో సోమవారం వెయ్యిమంది మహిళా ఉద్యోగులతో భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ ఈ. శ్రీనివాసులు, ఎస్ఐ పి. రాములమ్మ, అచ్చుతాపురం పోలీస్ స్టేషన్ సీఐ గణేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు ఉద్యోగాలు చేయడం, స్వయంగా జీవనం సాగించడం వంటి మార్పులు జరుగుతున్న నేపథ్యంలో వారి భద్రత కోసం మద్దతు ఇచ్చే వాతావరణం, రక్షణ ప్రమాణాలు అవసరమని అన్నారు. అత్యవసర ప్రమాదకర పరిస్థితులు ఎదురైనపుడు ఖశక్తిఖ యాప్ ద్వారా లేదా 112 నెంబర్‌కు కాల్ చేయడం ద్వారా అప్రమత్తత పాటించాలన్నారు. ప్రతీ మహిళా తమ మొబైల్ లో ఖశక్తిఖ యాప్ ను డౌన్ లోడ్ చేసుకోవాలని చెప్పారు. అదే విధంగా "వన్ స్టాప్ సెంటర్స్" గురించి వివరిస్తూ, అవి మహిళలకు అవసరమైన సహాయం, మానసిక, వైద్య మరియు న్యాయ మద్దతు ఏవిధంగా అందజేస్తాయో వివరించారు. ఎస్ఐ రాములమ్మ మాట్లాడుతూ తీవ్ర అవసర సమయాల్లో ఉపయోగించే టోల్‌ఫ్రీ నెంబర్ల గురించి వివరంగా తెలిపారు. పిల్లలతో మానసికంగా దగ్గరగా ఉండే విధంగా పెద్దలు, తల్లిదండ్రులు నడుచుకోవడం ద్వారా, వారు వేధింపులు లేదా లైంగికంగా ఇబ్బందులు ఎదుర్కొన్నప్పుడు ధైర్యంగా పరిస్థితులను అధిగమించేలా అవగాహన పెంపొందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్టరీ హెడ్ టీ. రాజేష్, హెచ్‌ఆర్‌ఎమ్ హేమంత్, కౌన్సిలింగ్ మెంటల్ వెల్‌బీయింగ్ మేనేజర్ శ్యామల, వెల్‌నెస్ హెడ్ డా. టి. వసుధ, మరియు ఇతర హెచ్‌ఆర్, వెల్‌నెస్ టీం సభ్యులు పాల్గొన్నారు. బ్రాండిక్స్ సంస్థ యాజమాన్యం తరఫున, మొబైల్ ఫోన్ కలిగిన ప్రతి ఉద్యోగి ఖశక్తి యాప్‌ఖ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకునేవిధంగా, అలాగే టోల్‌ఫ్రీ నెంబర్లపై మరింత అవగాహన కల్పించడానికి కృషి చేస్తామని వివరించారు.



## లూపిన్ ఫార్మాలో విష వాయువులు లీకు

### - ఆరుగురు ఉద్యోగులకు అస్వస్థత

### - ప్రమాదం పై సమగ్ర విచారణ జరిపించాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్

**అనకాపల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త**




పరవాడ జెన్ ఫార్మాసిటీలో లుపిన్ ఫార్మాలో సోమవారం తెల్లవారుజామున మూడున్నర గంటలకు పరిశ్రమలో ఒక రకమైన విష వాయువు విడుదల కావడంతో 6 గురు కార్మికులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. గత నెల 8వ తేదీన కూడా ఈ పరిశ్రమలో ఒక ప్రమాదం జరిగిఉంది. ఈ పరిశ్రమలో ఘటన జరిగిన కొద్దిరోజుల సమయంలోనే మరో మారు ప్రమాదం జరగడం కంపెనీ ప్రతినిధుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా చెప్పవచ్చు. విషవాయివులు లీక్ అయినప్పుడు ఫార్మా పరిశ్రమంలో పనిచేస్తున్న కార్మికులు ఉద్యోగులకు సరైన భద్రతా పరికరాలు లేకపోవడం వలన ఈ ప్రమాదం సంభవించింది. విష వాయువులు విడుదల కావడంతో ఆరుగురు కార్మికులు అస్వస్థతకి గురికావడం ఆసుపత్రికి తరలించారు. పరిశ్రమలలో సరైన భద్రతా ప్రమాణాలు పాటించడం లేదనే ఈ సంఘటనతో స్పష్టం అయింది. దీనిపై ఇన్స్పెక్టర్ ఫ్యాక్టరీ, రెవెన్యూ, పోలీస్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు సమగ్ర విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. విష వాయువులు పీల్చి అస్వస్థతకు గురైన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వాళ్లు కోలుకునే వరకు పూర్తిస్థాయి వేతనాలు చెల్లించాలని యాజమాన్యానికి నోటీసులు జారీ చేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లుపిన్ ఫార్మాలో విష వాయువులు పీల్చి ఆస్పత్రిలో చికిత్స పొందుతూ న్న కార్మికులను ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు పరామర్శించారు. ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం ప్రాణాలను ఫణంగా పెట్టి వ్యాపారాలు చేస్తే సహించం అని ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు స్పష్టం చేశారు. క్షతగాత్రులను పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ఇప్పటికే ఫార్మా యాజమాన్యాలతో సమావేశమై భద్రత చర్యలు తీసుకోవాలని చెప్పాం అని అన్నారు. విచారణ జరుపుతున్నామని, మానవ తప్పిదం వుంటే కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. మనుషుల ప్రాణాలు ఫణంగా పెట్టి వ్యాపారం చేసేవాళ్ళను క్షమించేది లేదని అన్నారు. త్వరలో అన్ని ఫార్మా కంపెనీ యజమానులతో సమావేశం పెడతామని, భద్రత చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని గట్టిగా చెబుతామని అన్నారు.

## తెల్లవారుజాము వేళ అష్టదిగ్బంధనం

### - ప్రత్యేక కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ - రౌడీ షీటర్ల ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు

### - సరైన పత్రాలు లేని వాహనాలు.. అక్రమ మద్యం స్వాధీనం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**



అది తెల్లవారుజాము సమయం. అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. ఉన్నట్టుండి ఆ ప్రాంతాన్ని పోలీసులు తమ అధీనంలోకి తీసుకున్నారు. ఎవరు తప్పించుకోలేని విధంగా పరిసర ప్రాంతాలను దిగ్బందనం చేశారు. ఖాకీ బూట్ల చప్పుడుతో ఆ కాలనీ మొత్తం దద్దరిల్లిపోయింది. పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు డీసీపీ 2 మేరీ ప్రశాంతి మార్గదర్శనంలో, వెస్ట్ సబ్ డివిజన్ ఏసిపి పృథ్వీ రాజు పర్యవేక్షణలో సోమవారం తెల్లవారుజామున పెందుర్తి సీఐ కె.వి. సతీష్ కుమార్ తన సిబ్బందితో కలిసి పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాథిచెరువు ప్రాంతంలో జేఎన్ఎన్యుఆర్ఎం కాలనీ ను ముట్టడించి ప్రత్యేక కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. పత్రాలు ఉన్నాయా? లేవా? : ఆ కాలనీలో ఉన్న ఇళ్లను జల్లెడ పట్టారు. అనుమానిత వ్యక్తుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల ముందున్న వాహనాలకు సంబంధించిన పత్రాలు సక్రమంగా ఉన్నాయా? లేవా? అని పరిశీలించారు. ఇతర రాష్ట్రాలు, జిల్లాలు నుంచి వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్న వ్యక్తులు ఎవరు? వారి ప్రస్తుత దినచర్య ఏమిటి ? తదితర విషయాలు ఆరా తీశారు. సరైన పత్రాలు లేని 11 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అనధికారంగా బెల్ట్ షాప్ నడుపుతున్న ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుండి 4 బీరు బాటిళ్లు,12 మద్యం సీసాలు స్వాధీనం చేసుకున్నారు, అతనిపై ఏపీ ఎక్సైజ్ ఆక్ట్ కింద కేసు నమోదు చేశారు.6 గురు రౌడీ షీటర్ల ఇళ్లపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు.ఈ ఆపరేషన్ నిర్వహణ ప్రధాన ఉద్దేశ్యం, ప్రజలలో భద్రతాభావాన్ని కల్గించడం మరియు అపరాధప్రవృత్తి గల వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేయడమే.అసాంఘిక శక్తుల సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఈ సందర్భంగా పెందుర్తి సీఐ సతీష్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మూడు దశల్లో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాలు

### - జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్


**విశాఖపట్టణం ప్రతినిధి, ఆగస్టు 04, ప్రభాతవార్త**

ఆజాదీకా అమృత్ మహోత్సవ్ లో భాగంగా మూడు దశల్లో వివిధ కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని, దేశభక్తి భావజాలాన్ని ప్రజల్లో నింపే విధంగా విస్తృత ప్రచార క్యాంపెయిన్లు నిర్వహించాలని సూచించారు. పౌరులు తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయుట, ర్యాలీలు చేపట్టుట, ఇతర కార్యక్రమాల నిర్వహణలో ప్రోత్సాహం అందించాలని చెప్పారు. ఈ మేరకు సోమవారం జరిగిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జారీ చేసిన ఉత్తర్వుల కాపీని అధికారులకు చదివి వినిపించారు. మొదటి దశ ఆగస్టు 02 నుంచి 08వ తేదీ వరకు, రెండోది 09 నుంచి 12వ తేదీ వరకు, 13 నుంచి 15వ తేదీ వరకు మూడో దశ ఉంటుందని వివరించారు. తిరంగతో సెల్ఫీ, ప్రభాత్‌ఫెరిస్, తిరంగ ర్యాలీలు (బైక్, సైకిల్ ర్యాలీలు సహా), తిరంగ ప్రదర్శనలు, ఇతర అట్టడుగు స్థాయి జనభాగీదారీ కార్యక్రమాలు ఇమిడి ఉంటాయని స్పష్టం చేశారు. ఆగస్టు 15న దేశవ్యాప్తంగా ఇళ్లు, ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యా సంస్థలు, బహిరంగ ప్రదేశాలలో తిరంగను ఎగురవేసేదాకా తిరంగా వేడుకలు కొనసాగుతాయని పేర్కొన్నారు. సెల్ఫీలను వెబ్ సైట్ ద్వారా అప్లోడ్ చేయవచ్చని సూచించారు. అధికారులు, ప్రజలు హర్ ఘర్ తిరంగా వేడుకల్లో భాగస్వామ్యం కావాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. జేసీ కె. మయూర్ అశోక్, డీఆర్వో భవానీ శంకర్, టూరిజం అధికారిణి జె. మాధవి పాల్గొన్నారు.

## గణపతి ఉత్సవాలను గాజువాక ఖ్యాతిని పెంచేలా ఏర్పాట్లు చేయండి

### - గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు

**గాజువాక,ఆగష్టు 4, ప్రభాతవార్త**



పాత గాజువాక లంకా మైదానంలో లక్ష చీరలతో రూపుదిద్దుకుంటోన్న శ్రీ సుందర వస్త్ర మహా గణపతి మండపాన్ని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు సోమవారం పరిశీలించారు. ఎస్వీ ఎంటర్ టైన్మెంట్స్ నిర్వహణలో తయారైన మండపాన్ని పరిశీలించిన అనంతరం నిర్వాహకుడు కొసిరెడ్డి గణేష్ కు పలు సూచనలు చేశారు. సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని,అన్ని శాఖలతో సమన్వయం ఏర్పరచుకొని ఉత్సవాలకు ఎలాంటి అవరోధాలు కలగకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఉత్సవాల నిర్వహణతో గాజువాక ఖ్యాతి అందరికీ తెలిసేలా తగినంత ప్రచారం చేయాలన్నారు. వాహనాల పార్కింగ్,క్యూ లైన్లు,ఫైర్ సేఫ్టీ,ప్రసాదాల కౌంటర్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట వార్డు తెదేపా అధ్యక్షుడు చట్టి గోపి,కొసిరెడ్డి పృథ్వి,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## 13వ వార్డులో సుపరిపాలనలో తొలిఅడుగు

**ఆరిలోవ ఆగస్టు 4 ప్రభాతవార్త**



తూర్పు నియోజకవర్గం 13వ వార్డులో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమం వార్డు కార్పొరేటర్ కెల్ల సునీత సత్య నారాయణ వార్డు అధ్యక్షులు పోత్రకొండ ధర్మారావు ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాతూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొన్నారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును బాధితుని కుటుంబానికి అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడచిన సందర్భంగా వార్డులో ఇంటింటికి వెళ్లి ప్రజలకు అందుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని, సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వార్డు కార్యదర్శి యల్లమిల్లి సురేష్, క్లస్టర్ ఇంచార్జ్ తురకపూడి బాలస్వామి, పార్టీ నాయకులు నల్లని వరలక్ష్మీ, వడిసెల శ్రీను తదితరులు పాల్గొన్నారు

## అన్నదాతకు అండగా నిలబడాలి: భీమిలి ఎమ్మెల్యే గంటా

**భీమిలి, ఆగస్టు 4, ప్రభాతవార్త**



దేశానికి అన్నం పెట్టే రైతు సంక్షేమానికి కృషి చేసి...వారికి అండగా నిలబడాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. భీమిలి వ్యవసాయ మార్కెట్ ఆఫీస్‌లో కొత్తకమిటీతో సోమవారం ప్రమాణ స్వీకారం చేయించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ రైతు కోసం పనిచేసే ఎన్డీయే ప్రభుత్వాలు అధికారంలో ఉన్నాయన్నారు. అన్నదాత సుఖీభవ కింద రాష్ట్ర ప్రభుత్వం రూ. 14వేలు పీఎం కిసాన్ కింద రూ. 6వేలు కలిపి ఏడాదికి రూ. 20వేల చొప్పున 46.85లక్షల మంది రైతులకు రూ. 9వేల కోట్లకు పైగా పెట్టుబడి సాయం అందిస్తున్నట్లు వెల్లడిరచారు. రైతు బిడ్డగా వ్యవసాయ కష్టం తనకు తెలుసునని అన్నారు. పండిరచే పంట ధర నిర్ణయించుకోలేని నిస్సహాయత రైతుదని ఆవేదన వ్యయక్తం చేశారు. భీమిలిలో బలమైన జనసేన నాయక్కుడైన పంచకర్ల సందీప్ కూటమి ధర్మానికి కట్టుబడి తనకు 93వేల రీసౌండ్ మెజారిటీ రావడంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. రాజకీయంగా భవిష్యత్ లో సందీప్ ఉన్నత స్దాయికి వెళ్తారన్నారు. అధికారంలో ఉండగా ఇంటో నుంచి బయటకు రాకుండా చంద్రబాబు గేటును తాళ్లతో కట్టేసిన విశాఖలో పవన్ కళ్యాణ్ ను హోటల్ నుంచి బయటకు రానివ్వని జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడిచిందన్నారు. చంద్రబాబు తలుచుకుంటే జగన్ ఇంట్లోంచి కాలు సైతం బయట పెట్టలేరని వ్యాఖ్యానించారు. కేవలం ప్రజా స్వామ్యం పై గౌరవంతో జగన్ పర్యటనలకు 2వేల నుంచి 3వేల మంది పోలీసులను రక్షణ కోసం ఉంచుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమం అభివృద్ధి ఇదే స్థాయిలో కొనసాగితే ఒక్క సీటు కూడా దక్కదనే ఫ్రస్టేషన్ లో జగన్మోహన్‌రెడ్డి పిచ్చి పీక్స్ కి వెళ్లిపోయిందని ఎద్దేవా చేశారు. ప్రధాన కేసుల్లో నిందితుడుగా ఉన్న దోషులను స్వాతిముత్యాలుగా ప్రజలకు పరిచయం చేసిన ఆణిముత్యం జగన్‌రెడ్డి అని విమర్శలు గుప్పించారు.ఈకార్యక్రమంలో లోకం మాధవి, మాజీ మంత్రి పడాల , కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు పంచకర్ల సందీప్ మాజీ ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, వ్యవసాయ మార్కెట్ కమిటీ ్కచెర్మన్ కురుమిన రామస్వామినాయుడు, డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరెడ్డి, జెడ్పీటీసీ గాడు వెంకటప్పడు సరగడ అప్పారావు, చెట్టిపల్లి గోపి, బొడ్డేటి రఘు, కైలాష్ రెడ్డి, అక్కరమాని వెంకటరావు, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తికి ఉండాలి

### - నగర మేయర్ పీలా శ్రీనివాసరావు

**విశాఖపట్నం ఆగస్టు 4 ప్రభాతవార్త**



ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ప్రతి వ్యక్తి వద్ద ఉండాలని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సోమవారం జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని సమావేశ మందిరం వద్ద విశాఖ జిల్లా కలెక్టర్ ఎమ్ ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశాల మేరకు జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగం అధికారులు ఏర్పాటుచేసిన ఎన్ సి డి స్క్రీనింగ్ పరీక్షల తోపాటు ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ పై జీవీఎంసీ ఉద్యోగుల తో పాటు ,ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చిన ఫిర్యాదుదారుల అవగాహన కొరకు ప్రత్యేక కార్యక్రమాన్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ ఎన్ వి.నరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి నగర మేయర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భారత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ ను ప్రతి వ్యక్తి కలిగి ఉండాలని నగర మేయర్ పేర్కొన్నారు. ఈ హెల్త్ ఐడి 14 నెంబర్లు కలిగి ఉంటుందని, ఇందులో వ్యక్తి యొక్క ఆరోగ్య పరీక్షలు, మందులు మొదలైనవి నిక్షిప్తమై ఉంటాయని తద్వారా ఆరోగ్య సమస్యలు ఏర్పడినప్పుడు ఏ హాస్పిటల్ కి వెళ్లిన ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డు చూపిస్తే మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలుంటుంది అన్నారు. అలాగే జీవీఎంసీ సిబ్బందికి, పి జి ఆర్ ఎస్ కు వచ్చిన అందరికీ ఎన్ సి డి స్క్రీనింగ్ టెస్ట్ లైన బీపీ, షుగర్ వంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అంటు వ్యాధులు కాని వ్యాధులను తొందరగా గుర్తించుటకు వీలుంటుందని తెలిపారు. డయాబెటిస్, హైపర్ టెన్షన్, క్యాన్సర్, నాన్ కమ్యూనికబుల్ వ్యాధులు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులు మొదలైనవి ప్రారంభ దశలోనే గుర్తించగలిగితే ఆ వ్యక్తికి మెరుగైన వైద్యం అందించేందుకు వీలుంటుందన్నారు. ఇటువంటి కార్యక్రమం మన జీవీఎంసీలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఇలాగే ప్రతి వార్డులో కూడా ఇటువంటి కార్యక్రమాలు ఏర్పాటు చేసి నగరంలోని ప్రతి పౌరుడికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డులు అందేలా చూడాలని అధికారులను మేయర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ డి.వి. రమణమూర్తి, డిపిఓఎన్ హెచ్ యు ఎం.శశి భూషణ్, ఏఎన్ఎంలు, ఇతర ప్రజా ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 29 న విశాఖలో ప్రో కబడ్డీ లీగ్

### - వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు వేదికలుగా కబడ్డీ సందడి

**విశాఖపట్నం, ఆగస్టు 4, ప్రభాతవార్త**

కబడ్డీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రో కబడ్డీ లీగ్ (పీకేఎల్) 12వ ఆగస్టు 29న న విశాఖ ప్రధాన వేదికగా ప్రారంభం కానుందని ఈ సందర్భంగా ప్రో కబడ్డీ లీగ్ రీజనల్ హెడ్ అనుపమ్ గోస్వామి తెలిపారు. ఈ మెగా టోర్నమెంట్, నాలుగు ప్రధాన నగరాల్లో అభిమానులకు అసలైన కబడ్డీ మజాను అందించనుందన్నారు. ఈసారి వైజాగ్, జైపూర్, చెన్నై, ఢిల్లీ నగరాలు 12 జట్లు తలపడే ఈ మెగా లీగ్‌కు ఆతిథ్యం ఇవ్వనున్నాయి అని చెప్పారు. 12వ సీజన్ ప్రారంభ వేడుకలు వైజాగ్‌లోని రాజీవ్ గాంధీ ఇండోర్ స్టేడియంలో అట్టహాసంగా జరగనున్నాయన్నారు. ఆగస్టు 29 శుక్రవారం జరిగే తొలి మ్యాచ్‌లో ఆతిథ్య జట్టు తెలుగు టైటాన్స్, తమిళ్ తలైవాస్‌తో తలపడనుందని, అదే రోజు జరిగే రెండో మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్, పుణేరి పల్టాన్‌ను ఢీకొట్టనుందన్నారు. ఆగస్టు 30న, తెలుగు టైటాన్స్ మరోసారి బరిలోకి దిగి యూపీ యోధాస్‌తో పోటీపడనుందని, ఆ తర్వాత జరిగే మ్యాచ్‌లో యు ముంబా, గుజరాత్ జెయింట్స్‌తో తలపడనుందన్నారు. ఇక సూపర్ సండే 31న తలైవాస్, యు ముంబా మధ్య హోరాహోరీ పోరు జరగనుండగా, డిఫెండింగ్ చాంపియన్ హర్యానా స్టీలర్స్ తమ టైటిల్ వేటను బెంగాల్ వారియర్స్ మ్యాచ్‌తో ప్రారంభించనుందన్నారు. దాదాపు ఏడేళ్ల విరామం తర్వాత పీకేఎల్ మళ్లీ వైజాగ్‌కు రావడం విశేషం అని, గతంలో 2018లో ఆరో సీజన్‌కు అంతకుముందు 1,3 వ సీజన్ పోటీలకు అతిథ్యం ఇచ్చిన ఈ నగరంలో ఇప్పుడు మళ్ళీ కబడ్డీ సందడి నెలకొననుందని చెప్పారు.

## ఆరిలోవలో వైయస్సార్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన కేకే రాజు

**ఆరిలోవ, ఆగస్టు 4, ప్రభాతవార్త**



స్థానిక 13వ వార్డ్ ఆరిలోవలో వార్డ్ అధ్యక్షులు సత్యాల వెంకట్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశాఖ జిల్లా అధ్యక్షులు కేకే రాజు హాజరై ఆయన చేతులు మీదుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో ప్రజలకు మేలు చేసే ఎన్నో సంక్షేమ పథకాలు అందేవని, కానీ కూటమి ప్రభుత్వంలో పథకాలు అందకా పేద ప్రజలు నానాహస్తులు పడుతున్నారని తెలిపారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ శ్రేణులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా అధ్యక్షురాలు పేడాడ రమణకుమారి, తూర్పు సమన్వయకర్త మొల్లి అప్పారావు, అల్లంపల్లి రాజ బాబు, శ్రీనివాస్ పాత్రో, వానపల్లి ఈశ్వరరావు, బేతా దుర్గారావు, ప్రసంగి వాసు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## బాలుడు అదృశ్యం

**విశాఖ క్రైమ్, ప్రభాతవార్త**

పీఎం పాలెం పోలీస్ స్టేషన్ లో బాలుడు మిస్సింగ్ కేసు నమోదు అయింది.. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం సిడగం నందకిషోర్(15) మధురవాడ గ్లోబల్ స్కూల్లో చదువుతూ హాస్టల్ లో ఉంటున్నాడు.. ఈ మేరకు ఈనెల నాలుగో తేదీ సాయంత్రం 6 గంటలకు స్కూల్ నుండి వెళ్ళిపోయి అదృశమయ్యాడు .దీంతో బాలుడు కోసం అన్నిచోట్ల వెతికినప్పటికీ ఆచూకీ తెలియకపోవడంతో పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు చేశారు.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.. బాలుడి వివరాలు ఎవరికైనా తెలిస్తే పీఎంపాలెం సీఐ 9440796060, పీఎంపాలెం ఎస్సై 9493515331, గ్లోబల్ స్కూల్ 9959250933, సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు

వార్త VAARTHA CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, RAJAM YARRAMMA W/O RAJAM APPA RAO, previously called RAJAMA ARRAMA R/O MAIN VEEDHI, THOTAPALLI, VAJRAPUKOTHURU, SRIKAKULAM now changed my name from RAJAMA ARRAMA to RAJAM YARRAMMA Henceforth I will be called as RAJAM YARRAMMA for all purposes. (Ro.No.17202)

★ I, RAJAM VARALAXMI W/O RAJAM LINGARAJU, previously called RAJAMA VARALAXMI R/O MAIN VEEDHI, THOTAPALLI, VAJRAPUKOTHURU, SRIKAKULAM now changed my name from RAJAMA VARALAXMI to RAJAM VARALAXMI Henceforth I will be called as RAJAM VARALAXMI for all purposes. (Ro.No.17205)

★ I, RAJAM LINGARAJU S/O RAJAM APPARAO, previously called RAJAMA SINAYA R/O MAIN VEEDHI, THOTAPALLI, VAJRAPUKOTHURU, SRIKAKULAM now changed my name from RAJAMA SINAYA to RAJAM LINGARAJU Henceforth I will be called as RAJAM LINGARAJU for all purposes. (Ro.No.17207)

★ I, GONNA SITARAM W/O GONNA MANGARAJU, previously called SEETHARAMU CHINNI R/O 6-60-22, SRAMIK NAGAR, GAJUWAKA, VIZAG now changed my name from SEETHARAMU CHINNI to GONNA SITARAM Henceforth I will be called as GONNA SITARAM for all purposes. (Ro.No.17208)

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Main tab page 62_Main tab page 62.qxd 8/5/2025 1:34 AM Page 1



# కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే రేషన్ డెలివరీ

**- నూతనంగా 69 సబ్ డిపోలు ఏర్పాటు**

**- రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్**

**- మినుములు జిసిసి డిపో మంత్రి తనిఖీ**

**పాడేరు,ఆగష్టు 4, ప్రభాతవార్త**

ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో 5వ తేదీలోగా ఇంటివద్దకే నిత్యావసర సరుకులు అందజేయడం జరుగుతుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. సోమవారం రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అల్లూరి సీతారామరాజు జిల్లా (పాడేరు) పర్యటనలో పాడేరు మండలం మినుములూరు లో డిఆర్ డిపో, అలాగే సుంద్రుపుట్టులో మండల స్థాయి గోదాములు (ఎం ఎల్ ఎస్ పాయింట్స్) మంత్రి పరిశీలించారు. అనంతరం మంత్రి నాదెండ్ల విలేకరులతో మాట్లాడారు. గిరిజన ప్రాంతాలలో పౌరసరపరాల శాఖ, గిరిజన కార్పోరేటివ్ వ్యవస్థ నుంచి ప్రతి గ్రామంలో రేషన్ అందుతుంది అనే అంశంపై క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేయడం కోసం ఈ పర్యటనకు రావడం జరిగిందన్నారు. రాబోయే రోజుల్లో ఈ వ్యవస్థను ఇంకొంచెం ప్రక్షాళన చేసి ఆధునీకీకరణ ఆలోచనతోటి తప్పకుండా వీళ్ళందరూ కోరినట్టు వాళ్ళకు కావలసిన నిత్యావసర సరుకులు ఇక్కడే తక్కువ ధరకు అందించడానికి కావలసిన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఒకటి రెండు కిలోమీటర్ల దూరం ఉన్న లబ్దిదారులకు కమెండో జిపుల్లో పద్ధతి ప్రకారం అందజేయుటకు అనుమతులు ఇవ్వడం జరిగిందని మంత్రి అన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎండిఓ వాహనాల ద్వారా పూర్తి స్థాయిలో పంపిణి సక్రమంగా జరగలేదని, ఎక్కడో ఒక్క చోట కొంత సమయం





అందుబాటులో ఉంచేవారని ప్రజలు చాలా ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. షాప్ ల ద్వారా పంపిణి చేయడం వలన 1వ తేదీ నుండి 15వ తేదీలోగా వెళ్లి సరుకులు తెచ్చుకోవచ్చని, ఈ అవకాశాన్ని మహిళలు సంతృప్తికరంగా మార్పును హర్షిస్తున్నారన్నారు. ప్రజలకు ఎటువంటి అసౌకర్యం ఉన్నా వాటిని పరిష్కరించడానికి కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందన్నారుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మన ర్నాష్ట్ర మరింత గిరిజన ప్రాంతాలను అభివృద్ధి చేయడానికి అహర్నిశలూ అందరం కృషి చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో సిఎం చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహిళలకు ఉచితంగా ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు పంపిణీ చేస్తున్నా మన్నారు.ప్రతి ఇంటికీ గ్యాస్ సిలెండర్ డెలివరీ ఖచ్చితంగా చేయాలన్నారు.మిను ములూరు మహిళలు పాడేరు వచ్చి గ్యాస్ తీసుకోవడం జరుగుతుందని ఇక నుంచి గ్యాస్ డోర్ డెలివరీ కి చర్యలు తీసుకు తామన్నారు.అలాగే గ్యాస్ డోర్ డెలివరీ అదనంగా డబ్బులు వసూలు చేస్తున్నారని మహిళలు పేర్కొన్నారని తక్షణమే డబ్బులు వసూలు చేసిన వారిపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామని మంత్రి నాదెండ్ల స్పష్టం చేసారు.గ్యాస్ పంపిణీ లో ఇటువంటి పొరపాట్లు జరగ కుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఉచిత గ్యాస్ కు అదనంగా డబ్బులు ఎవరు ఇవ్వవద్దని అలా ఎవరు అదనంగా డబ్బులు అడిగినా 1976 ఫిర్యాదు చేయాలన్నారు.భవిష్యత్ లో ఉచిత గ్యాస్ కు లబ్ధిదారులు ముందుగా డబ్బులు చెల్లించి కుండా మహిళలకు ఉచిత గ్యాస్ కు ముందుగా నగదు చెల్లించేలా చర్యలు తీసుకోనున్నామని మంత్రి వెల్లడించారు.డిపోల్లో తక్కువ ధరకే సరుకులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల కమీషనర్ సౌరబ్ గౌర్, జి సి సి మేనేజింగ్ డైరెక్టర్ కల్పన కుమారు, జాయింట్ కలెక్టర్, డా. ఎం.జె. అభిషేక్ గౌడ, జిల్లా పౌర సరఫరాల అధికారి బి.మోహన్ బాబు, మాజీ ఎమ్మెల్యే ఈశ్వరి, జనసేన ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య, టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు,సిఎస్డిటి ప్రశాంత్,జి సి సి డీఎం కృష్ణ ప్రసాద్, స్థానిక సర్పంచ్ లంకెల చిట్టెమ్మ, పౌర సరఫరాల అధికారులు సిబ్బంది ఉన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యం

- 53 లక్షల ఏంతో పెద్దపేట నుండి పెటమలిపుట్టు వరకు తారు రోడ్డు పనులు
- రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ప్రారంభించిన టిడిపి డివిజన్ నాయకుడు ధారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి

**ముంచంగిపుట్టు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో దారేల గ్రామపంచాయతీ పరిధిలో గల పెద్ద పేట నుండి పేట మాలిపుట్ వరకు సుమారు 53 లక్షల రూపాయల వ్యాయంతో ఒక కిలోమీటరు బీటీ రోడ్డు పనులను టిడిపి డివిజన్ నాయకుడు మరియు దారేల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి సోమవారం శంకుస్థాపన చేసి పనులు మొదలుపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మొదలుపెట్టినప్పటికీ రోడ్డు పనులు మాత్రం పూర్తి కాలేదని కూటమి ప్రభుత్వంలోనే ఈ పనులు పుర్తిగాకి తీసుకురావడం జరిగిందని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటు నుంచి అభివృద్ధి పనులు ఏమాత్రం ఆగకుండా సరా వేగంగా జరుగుతున్నాయని ఈ అభివృద్ధి పనుల్లో భాగంగా పేటమాలిపుట్టు రోడ్డు పనులు అని తెలిపారు, ఈ రోడ్డు వలన దారేల పంచాయతీలో గల పలు గ్రామాలకు చాలా ఉపయోగపడుతుందని రవాణా సౌకర్యం అందుబాటులో ఉండి రైతులకు వ్యవసాయ కూలీలకు మరియు వ్యాపారస్తులకు చాలా ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా అన్నారు. ఇది వరకే పేట మాలపుట్టు గ్రామంలో 40 లక్షల వ్యయంతో మైనర్ బ్రిడ్జిని నిర్మించామని 5 లక్షల వ్యయంతో 100 మీటర్లు సీసీ రోడ్డు కూడా నిర్మించామని, అదేవిధంగా మంచినీటి సౌకర్యం కోసం పది లక్షలతో ఎంపీ నిధులతో త్రాగునీటి సదుపాయాలు కనిపించామని ఇలాంటి అభివృద్ధి పనులెన్నో ఈ కూటమి ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందని కూటమి ప్రభుత్వానికి ప్రజలు ఎప్పుడు అండగా ఉంటారని ఈ సందర్భంగా సర్పంచ్ పాండురంగ స్వామి అన్నారు. , ఈ కార్యక్రమంలో ధారేల సిగ్నెంట్ ఎంపీటీసీ పాంగి మల్లికార్జునరావు ,ఇంజనీరింగ్ అసిస్టెంట్ గిరీష్ దొర , పంచాయతీ టిడీపీ అధ్యక్షుడు చవిటియ గోపాల్ , పిసా ఉపధ్యక్షుడు త్రినాథ్ టీడీపీ నాయకులు సహదేవ్, బలరాం తదితరూలు పాల్గోన్నారు.

## కేజీబీవీ ఉపాధ్యాయురాలు కృష్ణకుమారికి ఘన సత్కారం

**అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అరకులోయ మండలంలోని యండపల్లివలస గ్రామంలోని కేజీబీవీలో ఆంగ్లం ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న కె కృష్ణకుమారి ని తూర్పుగోదావరి జిల్లా రాజానగరం మండలం మల్లంపూడి గ్రామంలో ఆ జిల్లాకు చెందిన ఆర్దెటి నాగమణి ఘనంగా సత్కరించారు. మల్లంపూడి శ్రీ మాధవి ఇంజనీరింగ్ లో ఇన్ సర్వీస్ శిక్షణలో కృష్ణకుమారి పాల్గొన్నారు. అయితే కృష్ణకుమారి కేజీబీవీలో అందించిన సేవలను గుర్తించిన తూర్పుగోదావరి జిల్లా ఆర్దెటి నాగమణి ఆమెను ఘనంగా సన్మానించారు. ఆంగ్లం ఉపాధ్యాయులకు పని చేస్తున్న కృష్ణ మారి సేవా రంగంలో ముందుంటూ మంచి కార్యక్రమాలు చేపడుతున్న సంగతి విదితమే. సన్మాన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా జి డి ఎ వి, కారినాడ జీడిఏవీ, ఆర్దెటిఏలు పాల్గొన్నారు.

## వ్యక్తిగత, సామాజిక గ్యాప్ అనాలిసిస్ సిద్ధం చేయండి

**- జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్**


**పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



వ్యక్తిగత, సామాజిక గ్యాప్ అనాలిసిస్ సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ.ఎస్.దినేష్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ మందిరంలో వివిధ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. రానున్న మూడు సంవత్సరాలలో వ్యక్తిగత, సామజిక అవసరాలు హౌసింగ్ , తాగునీరు గృహ విద్యుదీకరణ, గ్యాస్ కనెక్షన్, ఆధార్ కార్డు, బియ్యం కార్డు, జాబ్ కార్డ్. రోడ్ కనెక్టివిటీ, నెట్ కనెక్టివిటీ, పాఠశాలు, అంగన్‌వాడి సెంటర్, ఆరోగ్య కేంద్రం, ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు గ్యాప డేటా సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇందు నిమిత్తం సంబంధిత శాఖల అధికారులు గ్యాప్ అనాలిసిస్ పూర్తి చేయడానికి కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, పాడేరు సబ్ కలెక్టర్ సౌర్య మాన్ పటేల్, జిల్లా రెవెన్యూ అధికారి కె పద్మలత, ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఝాన్సీ రామ్ పడాల్, జిల్లా విద్యాశాఖధికారి పి. బ్రాహ్మజీ, జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి.ఎస్.నంద్, డిఆర్డిఎ పిడి వి మురళీ సంబంధిత శాఖల అధికారులు ఉన్నారు.

## మంత్రి నాదెండ్ల ఘన సత్కారం

**పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



పాడేరు పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సమీక్ష నిర్వహించేందుకు వచ్చిన రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ కు జిల్లా కల్టర్ దినేష్ కుమార్ ఘనంగా స్వాగతం పలికారు.అలాగే మంత్రికి అల్లూరి సీతారామ రాజు ప్రతిమను అందజేసి ఘనంగా సత్కరించారు.

## డిఆర్ డిపోల సమస్యలను పరిష్కరించాలి

**- టీడీపీ డివిజన్ నాయకుడు,దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి**

**పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర పౌర సరఫరా మంత్రి వర్యులు గౌరవ నాదెండ్ల మనోహర్ ను టీడీపీ డివిజన్ నాయకుడు, దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి దుస్సలువతో కప్పి పూలబొక్కే ఇచ్చి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది ఈ సందర్భంగా టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో డి ఆర్ డిపోల సమస్యలను పరిష్కరించాలని గిరిజన ప్రాంతంలో అనేక చోట్ల డి ఆర్ డిపోలు శిదిలా వ్యవస్థకు చేరుకున్నాయని కొన్ని చోట్లా డి ఆర్ డిపోలు లేక అద్దె భవనాలలో నడుతుపుతున్నారని శిదిలా వ్యవస్థకు చేరుకున్న డి ఆర్ డిపోల భవనాలను తక్షణమే మరమ్మతు చేయాలని అలాగే డి ఆర్ డిపోలు లేని చోట్లా కొత్త డి ఆర్ డిపోలను మంజూరు చేయాలని రాష్ట్ర పౌర సరఫరా మంత్రి నాదెండ్ల మనోహర్ ను టీడీపీ డివిజన్ నాయకుడు దారెలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి టీడీపీ నాయకులు విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి గడుతుల మురళి, గోమాంగి పంచాయతీ అధ్యక్షులు జంపారంగి ధనుంజయ, టీడీపీ నాయకుడు జంపారంగి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## పచ్చకామెర్లతో కంటి వైద్య నిపుణులు మృతి

**రాజవొమ్మంగి, అగస్టు 4, ప్రభాతవార్త**



తంటికొండ పంచాయితీ వట్టిగడ్డ గ్రామానికి చెందిన కంటి వైద్య నిపుణులు లంకా వెంకటరమణ (45) సం. పచ్చకామెర్లతో కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలను పొందుతూ మూడో తేదీ అర్ధరాత్రి మరణించారని స్థానికులు తెలిపారు. తొమ్మిది రోజులు పాటు వైద్యసేవలను వెంకటరమణ పొందటం జరిగింది. సోమవారం మృతదేహం వట్టిగడ్డ స్వగ్రామం చేరుకోవడంతో అంత్యక్రియలను నిర్వహించారు. వెంకటరమణ అప్తాలామిక్ అసిస్టెంట్ గా మండలంలో మూడు పి. హెచ్.సిల పరిధిలో చాలామందికి కంటిపరీక్షలు చేసి కంటి వెలుగుని ఇవ్వడం జరిగింది.

## మంత్రి నాదెండ్ల ఘన స్వాగతం

**పాడేరు, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**

రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పాడేరు పర్యటనకు సోమవారం వచ్చారు.మంత్రికి ఈ సందర్భంగా జనసేన పార్టీ వీర మహిళలు పాడేరు అమ్మవారి పదాలు వద్ద ఘన స్వాగతం పలికారు.మంత్రికి శాలువా కప్పి,పూల బోకే ను అందజేసి ఘన స్వాగతం పలికారు.మంత్రికి స్వాగతం పలికిన వారిలో ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య,బొంకుల దివ్యలత,పద్మ,మర్ల మణి,సర్పంచ్ లకే పార్వతమ్మ, ఎ ఎం సి డైరెక్టర్ సుబ్బలక్ష్మి,టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొర్రా నాగరాజు టిడిపి, జనసేన,బిజెపి పార్టీకి చెందిన నాయకులు,కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నేడు గ్రామ కమిటీల ఎన్నిక

**పాడేరు, ఆగస్ట్ 4,ప్రభాతవార్త**



పాడేరు మండలం జి.ముం చంగిపుట్టు పంచాయతీ జల్లిపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ మోసం గ్యారంటీ మరియు గ్రామ కమిటీల ఎన్నిక కార్యక్ర మాలు సోమవారం నిర్వహిం చారు. చంద్రబాబు ఇచ్చిన హామీలు,మోసాలు ప్రజలకు వివరించటం జరిగింది. గతంలో రేషన్ సరుకులు ఇంటింటికి ఇచ్చేవారు, కానీ నేడు రోజుల తరబడి డిపోల్లో తిండి తిప్పట్లు లేక లైన్లో నిల్చొని ఇబ్బంది పెడుతున్నామని ప్రజలు వాళ్ళ బాధలు వివరించారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మజ్జి కొండబాబునీ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాడేరు మండల పార్టీ అధ్యక్షుడు సీదరి రాంబాబు, మండల ఉపాధ్యక్షులు వనుగు బసవన్నదొర, స్థానిక ఎంపిటిసి దూసురు సన్యాసిరావు,సర్పంచ్ గొల్లోరి నీలకంఠం,స్థానిక నాయకులు మాదేల మోహనరావు,కిల్డా బొంజుబాబు,కిల్లో సూర్యప్రకాష్, సీకరి బీంబాబు, జంగిడే రమేష్,జంగిడే సుమన్, మజ్జి ఈశ్వరమ్మ, జంగిడే కొండబాబు మరియు కార్యకర్తలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రిని కలిసిన ముంచంగిపుట్టు మండల జనసేన నాయకులు

**ముంచంగిపుట్టు, ఆగస్టు 4 ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా,అరకు పాడేరు నియోజకవర్గం పర్యటన కు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ను ముంచంగి పుట్టు మండల జనసేన నాయకులు. సోమవారం కలిశారు ఈ సందర్భంగా ముంచంగికూరు మండలంలో పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు ప్రధానంగా ..మండల కేంద్రంలో ఉన్న గిరిజన సహకార సంస్థ కార్యాలయము మరియు గోదాములు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయని ఇప్పటికే కొన్ని గోదాములు గోడలు కూలిపోయాయని తాత్కాలిక మరమ్మత్తులతో నెట్టుకు వస్తున్నారని ఈ సమస్యను పరిష్కరించాలని నూతన జిసిసి కార్యాలయం మరియు జిసిసి గోదాము వర్షాల కారణంగా శిధిల స్థితిలో ఉన్నందువలన పునర్నిర్మించాలని అదేవిధంగా మండల పరిధిలో ఉన్నటువంటి పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. .ఈ విషయం పై మంత్రి నాదెండ్ల మనోహర్ సానుకూలంగా స్పందించారని, సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ఆర్ శ్రావణ్ కుమార్,ఉపాధ్యక్షులు కే చందు,ఎం సూర్యనారాయణ,ప్రధాన కార్యదర్శి జి సతీష్ కుమార్,పి మురళి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బియ్యం ప్రతీ పేద కుటుంబానికి ఇవ్వాలి

**పాడేరు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రధాన మంత్రి గారిబ్ కళ్యాణ్ యోజన పథకం ధ్వారా ఉచిత బియ్యం ప్రతీ పేద కుటుంభానికి అందేటట్టు చూడాలని బీజేపీ నాయకులు విన్నపం :బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు పాడేరు,ఆగస్టు4, ప్రభాతవార్త: అల్లూరి జిల్లా పాడేరు మన్యం ప్రాంతంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆహార, పౌరసరఫరాలు, వినియోగదరుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ పర్యటన భాగంగా బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు కురుసా ఉమామహేశ్వరరావు, పాడేరు అసెంబ్లీ కన్వీనర్ కూడ కృష్ణారావు, బీజేపీ గిరిజన మోర్చా ఉత్తరంధ్ర జోనల్ ఇంచార్జ్ లకే భాస్కర్,రాష్ట్ర యువ మోర్చా కార్యవర్గ సభ్యులు మినుముల గోపాల్ పాత్రుడు, సీనియర్ నాయకులు లకే అబ్బాయి దొర, పాంగి రవి చంద్ర మరియు కార్యకర్తలు పాల్గొని మర్యాద పూర్వకంగా కలిసి మన దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారిబ్ కళ్యాణ్ యోజన పథకం ధ్వారా ఇస్తున్నా ఉచిత బియ్యం ప్రతీ పేద వాడికి అందే విధంగా చర్య తీసుకోవాలని కోరారు.

## అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి తెలియజేయడమే లక్ష్యం

**- ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిల్లో. సన్యాసమ్మ**

**ముంచంగిపుట్టు, ఆగస్టు 4 ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ఇంటింటికి వెళ్లి ప్రజలకు తెలియజేయడమే ప్రజల్లోకి సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని ముంచంగిపుట్టు మండల టిడిపి అధ్యక్షురాలు కిలో. సన్యాసమ్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ప్రజలకు అందించిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏడాదిలో కూటమి ప్రభుత్వం రాష్ట్రానికి ప్రజలకు చేసిన మేలును సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత కూటమి నాయకులు, కార్యకర్తలపై ఉందని ఆమె అన్నారు. 2014 నుంచి 2019 వరకు టిడిపి ప్రభుత్వం ప్రజలకు చేసిన మేలు, అందించిన సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించుకోలేకపోవటం, వైసిపి చేస్తున్న కుట్రలను ప్రజల్లోకి తీసుకు వెళ్లలేకపోవడంతో 2014లో పార్టీ ఓటమిని చవి చూడవలసి వచ్చింది అన్నారు. అలాంటి పరిస్థితి రాకుండా ఉండేందుకే సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల్లోకి వెళుతున్నామన్నారు. కూటమి ఏడాది పాలనలో ప్రజా సంక్షేమానికి ఎన్నో అద్భుత పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ బావుటా ఎగరవేయటమే లక్ష్యంగా నాయకులు కార్యకర్తలు క్షేత్రస్థాయి నుంచి కష్టపడి పని చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కోశాధికారి వంతల జగదీష్, క్లస్టర్ ఇంచార్జ్ బి. రామారావు, యూనిట్ ఇన్చార్జి కొండ సీమ .సింహాచలం, బూత్ కన్వీనర్ చెట్టి. నవీన్ కుమార్, వనుగు. నాగేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిశీల నుంచి గిర్లిగూడ వరకు రోడ్డు నిర్మించాలి: గిరిజనుల ఆవేదన

**డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త**



మండలంలోని చితలంగి పంచాయతీ పరిశీల గ్రామం నుంచి అరకులోయ మండలం బౌసుగూడ గ్రామం వరకు రోడ్డు నిర్మించాలని ఆ ప్రాంత గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో రూ, 3.95 లక్షలు రోడ్డు నిర్మాణానికి మంజూరైనప్పటికీ ఇప్పటివరకు రోడ్డు పనులు ప్రారంభించకపోవడం గిరిజనులకు శాపంగా మారిందని ఆ ప్రాంత గిరిజనులు పీస కమిటీ సభ్యులు పోతి, వైసిపి రామన్న డిమాండ్ చేశారు. గిరిజనుల సేకరించిన అటువైపు ఉత్పత్తులను, కాయగూరలను కించమండ వారపు సంతలో తీసుకెళ్లి విక్రయానికి అనేక ఇబ్బందులు పడుతున్నామని రోడ్డు నిర్మాణం చేపడితే అరకులోయ, డుంబ్రిగుడ మండలాల గిరిజనులకు ఎంతో ఉపయోగపడుతుందని వారు అన్నారు. తక్షణమే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తారు.

## 2కోట్ల వ్యాయాయంతో బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**- ఏడాదిగా కలెక్టర్ పీవోల చుట్టూ తిరిగిన సుజనకోట, పెదగూడ, సర్పంచులు వెంగడ.రమేష్, మండి. బాబురావులు**

**ముంచంగిపుట్టు, ఆగస్టు 4, ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలోని సుజన కోట, పెదగూడ పంచాయతీ పరిధిలో సుమారు రెండు కోట్ల రూపాయల పీఎం జన్మన్ నిధులతో బాకు బెడ జంక్షన్ నుండి గొడుగుల పుట్టు గ్రామం వరకు సుమారు రెండున్నర కిలోమీటర్ల బీటీ రోడ్డు పనులకు సోమవారం సుజన కోట పంచాయతీ సర్పంచ్ వెంగడ. రమేష్, పెదగూడ సర్పంచ్ మండి బాబురావు స్థానిక ఎంపీటీసీలు సుబ్బలక్ష్మి, గణపతి తదితరులు సోమవారం బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా పంచాయతీ పరిధిలో గల గ్రామాల ప్రజలు సరైన రహదారి సదుపాయం లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న అయితే గత ఏడాది క్రితం రోడ్డు పనులు ప్రారంభించినప్పటికీ పనులు వేగం పుంజుకోలేదు ఈ తరుణంలో ఇరు పంచాయతీల సర్పంచులు వెంగడ. రమేష్, మండి బాబురావులు ఇదే విషయమై గడచిన ఏడాది నుండి పాడేరులో ప్రతివారం జరిగే గ్రీవెన్స్ కార్యక్రమంలో అర్జీలు పెడుతూ జిల్లా కలెక్టర్ ను పాడేరు ఐటీడీఏ పిఓ ను పలుమార్లు కలిశారు. ఎట్టకేలకు స్పందించిన అధికారులు బీటీ రోడ్డు పనులకు నిధులు మంజూరు చేయడంతో ఇరు సర్పంచుల కృషి ఫలించి ఆయా గ్రామాల ప్రజలకు బీటీ రోడ్డు కష్టాలు తీరేందుకు మార్గం శుభమయింది. దీంతో సోమవారం ఇరు పంచాయతీల సర్పంచులు పలువురు ప్రజాప్రతినిధులు ఆయా గ్రామాల ప్రజలు బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి ఆనందం వ్యక్తం చేశారు. తమ గ్రామాలకు బీటీ రోడ్డు నిర్మాణానికి పోరాడి కృషిచేసి రోడ్డు నిర్మాణానికి మార్గం సుగమం చేసినందుకు ఆయా పంచాయతీల సర్పంచులు వెంగడ. రమేష్, బాబురావులకు ఆయా పంచాయతీల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రుక్మిణి, వైసీపీ నాయకులు రాధాకృష్ణ, రఘుపతి, లక్ష్మణ్, గ్రామస్తులు గణేష్ మహదేవ్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఘనస్వాగతం రాష్ట్ర వినియోగదారుల: మంత్రి నాదెండ్ల

**డుంబ్రిగుడ రూరల్, ఆగస్టు 4, ప్రభాతవార్త**



ఘన స్వాగతం లభించింది. కించుమండ గ్రామంలో దిచ్చేసిన ఆయనకు కూటమి నేతలు, గిరిజన మహిళలు పూలమాలలు, పుష్పగుచ్చాలతో ఘనంగా స్వాగతం పలికారు. గిరిజన సమస్యల పరిష్కారానికే కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. గిరిజనుల పలు సమస్యలపై అర్జీలను సమర్పించారు. ఆర్టీసీ రీజియన్ చైర్మన్ దొన్నుదొర, కూటమి నేతలు ఆనందరావు సుబ్బారావు, దన్నేశ్వరరావు, దన్నెరావు, రవి, భాస్కరరావు, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసులకు వంద శాతం రిజర్వేషన్

- ఆదివాసీ స్పెషల్ డిఎస్సీపై 9న ముఖ్యమంత్రి ప్రకటన చేయాలి
- ప్రత్యక డిఎస్సీ సాధన కమిటీ, ఆదివాసీ నిరుద్యోగుల సంఘం

**అరకులోయ, ఆగస్టు 4, ప్రభాతవార్త**




ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా షెడ్యూల్ ఏరియాలో ఆదివాసులకు వంద శాతం ఉద్యోగ, ఉపాధ్యాయ రిజర్వేషన్, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ పై రాష్ట్ర ముఖ్యమంత్రి స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 1 నుండి 8 వ తేదీ వరకు జరగనున్న జీపు జాత 400 కిలోమీటర్లు 300 గ్రామాల్లో భాగంగా సోమవారం అరకులోయ మండలం పద్మాపురం గ్రామం కు చేరుకుంది. ఈ సందర్భంగా సమావేశంలో జీపు జాత రథసారథులు ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్, సత్యనారాయణ, సాగిన ధర్మన్నపడాల్ భాను, నాయుడు మాట్లాడుతూ ఈ నెల 9వ తేదీన జరగనున్న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం రోజున ఆదివాసీ ప్రాంతంలో ఆదివాసీ షెడ్యూల్ ఏరియాలో రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసులకు ఇచ్చిన వంద శాతం రిజర్వేషన్ హామీ అమలు చేయాలని, ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆదివాసీ స్పెషల్ డిఎస్సీ నోటిఫికేషన్ ఆగస్టు 9 నే ప్రకటించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 5 వ షెడ్యూల్ పకడ్బందిగా అమలుచేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. 50 శాతం రిజర్వేషన్ వద్దు, ఆదివాసీలకు 100 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని, ఏజెన్సీలో దామషా పద్ధతి రిజర్వేషన్ వద్దు 100 శాతంరిజర్వేషన్ ఇవ్వాలని, మెగా డిఎస్సీ నుండి ఏజెన్సీ ప్రాంత టీచర్, గురుకులం పోస్టులు మినహాయింపు ఇవ్వాలని, ఏకలవ్య విద్యా సంస్థల్లో టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులు స్థానికులతో రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పద్మాపురం నాయకులు రాజకుమార్, ఉప సర్పంచ్ భగత్ రామ్, గ్రామ పెద్దలు సన్యాసీ, ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఐసుబాబు, రామారావు ,రాము ,కొండ , శ్రీను, ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

Main tab page 7_2_Main tab page 7_2.qxd 8/5/2025 1:33 AM Page 1



## క్లస్టర్ 2 పరిధిలో సూపర్ పాలనలో తొలి అడుగు
## ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం పూర్తి: కరణం రవికుమార్

**ఎలమంచిలి, ఆగస్టు 04, ప్రభాతవార్త**



మున్సిపాలిటీ పరిధిలోని పట్టణంలోని క్లస్టర్ 2 పరిధిలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని పూర్తి చేసినట్లు క్లస్టర్ కో కన్వీనర్ కరణం రవికుమార్ , బొద్దపు శ్రీనివాసరావుతెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, సీనియర్ తెలుగుదేశం నాయకులు పప్పల చలపతిరావు, రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, నియోజవర్గం ఇంచార్జ్ ప్రగడ నాగేశ్వరరావు, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గొర్ల నానాజీ ఆధ్వర్యంలో ఈ క్లస్టర్ 2 పరిధిలోని 100 పూర్తి చేసినట్లు రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలంలో ప్రజలకు ఏ ఏ అభివృద్ధి పనులు చేసాము సంక్షేమ పనులు చేసాము పూర్తి వివరాలు తో తెలియజేశామని అన్నారు రాబోయే కాలంలో ఏ ఏ అభివృద్ధి పనులు చేస్తామో కూడా వివరించామని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ సభ్యులు, వార్డు అధ్యక్షులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 76వ వార్డ్‌లో అభివృద్ధి పనులు శంకుస్థాపన

**అగనంపూడి,ఆగష్టు 4,ప్రభాతవార్త**



జీవీఎంసీ 76వ వార్డు గోపాల రెడ్డి నగర్ వద్ద డ్రైనేజీ నిర్మాణం కొరకు సుమారు రూ. 2 కోట్లు తో అభివృద్ధి పనులకు సోమవారం శంకుస్థాపన కార్య క్రమాన్ని నిర్వహించారు. వార్డు కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ అన్ని వార్డుల లో ఉన్న ప్రధాన గెడ్డలు అన్ని రిటర్నింగ్ వాల్ తో నిర్మాణ పనులు చేపడుతున్నామని అన్నారు. వీటి వలన వర్షా కాలంలో ముంపు సమస్య తప్పుతుందని డ్రైనేజీ సమస్య పూర్తిగా పరిష్కారం అవుతుందని అన్నారు. కార్పొరేటర్ గంధం శ్రీనివాసరావు మాట్లాడుతూ వార్డులో చాలా వరకు అన్ని లోతట్టు ప్రాంతాలు అని ఈ డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి చేయడం వలన ముంపు ప్రాంతాలు అన్నిటికీ చాలా వరకు మేలు జరుగుతుందని అన్నారు. ఈ కార్య క్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ శేషాద్రి,కూటమి నాయకులు కార్య కర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు.

## జీవీఎంసీ 85వార్డు బీసీ కాలనీ శిథిలా వాస్తవం ఉన్న ఎంపీపీ స్కూలు సందర్శించిన డిప్యూటీ డిఇఓ ఎం సునీత

**అగనంపూడి, ప్రభాతవార్త**



బీసీ కాలనీ ఎంపీపీ స్కూల్లో ఒక భవనం శిథిలావస్థలో ఉన్నది అది ఏమైనా పడిపోతే ప్రమాదం జరుగుతుందని స్థానిక విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామ పెద్దలు విద్యాశాఖ దృష్టికి తీసుకువెళ్లగా విశాఖ జిల్లా పరిషత్తు డిప్యూటీ డిఈఓ ఎం సునీత పాఠశాలలో ఉన్న భవనమును సందర్శించి ఇది ప్రమాదకరంగా ఉన్నదని కావున తక్షణమే తొలగించడానికి అనుమతి ఇచ్చారు. ఎడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఉక్కు నగరం విశాఖ విమల విద్యాలయం మూసి వెయ్యడం వల్ల అచ్చట చదువుచున్న 1700 వందల విద్యార్థులు 1 నుండి 10వ తరగతి వరకు చదువు చున్న విద్యార్థులు అగనంపూడి, వడ్లపూడి, దేశపాత్రునిపాలెం, దుర్గా నగర్, ఇస్లాంపేట ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చేరడం జరిగిందని, వారికి స్కూల్ యూనిఫారం, షూస్, బుక్స్ ఏర్పాటు చేయాలని, గత ప్రభుత్వంలో నాడు నేడు నిధులు ద్వారా పాఠశాలలో ఆధునీకరణ చేసి చివరిలో వదిలిపెట్టడం జరిగిందని కొన్ని స్కూల్ కి ఆ నిధులు వచ్చినప్పటికీ వాటని వాడరాదని విద్యాశాఖ వారు ఆదేశాలు ఇచ్చారు. కావున పెండింగ్ పనులు పూర్తి చేయాలని కోరారు. డిప్యూటీ డీఈవో ఎం సునీత మాట్లాడుతూ విద్యాభివృద్ధి ప్రభుత్వం పెద్దపీట వేయడం జరిగిందని. అంశాలు వారీగా ఒక్కొక్క పని చేసుకొని వస్తుందని ప్రభుత్వ పాఠశాలలో చేరిన ఉక్కు నగరం విశాఖ విమల విద్యాలయం విద్యార్థులకు షూస్ స్కూల్ యూనిఫారం బుక్స్ కి ఇండెంట్ పెట్టడం జరిగిందని త్వరలోనే వస్తాయని అన్నారు. పాఠశాలలో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను విద్యాశాఖ ప్రభుత్వ దృష్టిలో పెట్టడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా డీఎస్సీ నూతన ఉపాధ్యాయులను కూడా ఎంపిక చేయడమున్నదని అన్నారు. సమాజంలో కార్పొరేట్ పాఠశాలకి దీటుగా ప్రభుత్వ పాఠశాల లను తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తుందని కావున తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేని పాఠశాలలో తమ పిల్లలు చేర్చి నష్టపోవద్దని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుంగల ఇందిరా ప్రియదర్శిని సభ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో స్థానిక టిడిపి నాయకులు కొర్లయ్య జగదీష్, గంతకోరు సత్యవతి పాఠశాల పేరెంట్స్ కమిటీ చైర్మన్ కర్రి రాజబాబు వైస్ చైర్మన్ నల్లి సంతోషి మెంబరు శ్యామలక్ష్మి పాల్గొన్నారు.

## లక్కవరం స్కూల్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**చోడవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త**



చోడవరం మండలం లక్కవరం జిల్లా పరిషత్ హై స్కూల్లో 8 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు అమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్ ఎంఎం ఎస్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ఇంచార్జి హెచ్‌ఎం పద్మజ అధ్యక్షత వహించారు. ట్రస్ట్ సభ్యులు జూరెడ్డి దివాకర్ ఆధ్వర్యంలో విద్యార్థినీ విద్యార్థులు కు ఈ స్టడీ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు ఈర్లి రవి కుమార్,టి సాయి హేమంత్,ఏంపీ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి పార్టీకి జలక్

**అగనంపూడి, ప్రభాతవార్త**



జనసేన పార్టీ పిఏసి సభ్యులు, ఉమ్మడి విశాఖ జిల్లా డీసీసీబీ చైర్మన్ మరియు గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ కోన తాతారావు జనసేన పార్టీ జీవీఎంసీ 85 వ వార్డు అధ్యక్షులుగవర సోమశేఖర్ రావు సమక్షంలో జీవీఎంసీ 85వ వార్డులో చేరిన ఈ బోనంగి వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు గోల్లవిల్లి పైడిరాజు గారు (మాజీ వార్డ్ మెంబర్), గొల్లవిల్లి సతీష్ కుమార్, ఇందుల నరేష్, బుగిడి సతీష్ , సేనాపతి జువ్వాలు, వారి అనుచరులతో జనసేన పార్టీలో చేరారు. కోన తాతారావు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి పార్టీ నుంచి సీనియర్ నాయకులు జనసేన పార్టీలో చేరడం చాలా సంతోషకరం అని వార్డులో పార్టీ మరింత బలం పుంజుకుంటుందని కొత్తగా పార్టీలో జాయిన్ అయినవారు జనసేన పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ ఉంటే పార్టీ సముచిత స్థానం కల్పిస్తాది అని తెలియజేశారు. కార్యక్రమంలో ఈ బోనంగి జనసేన నాయకులు లంక శిరేష్, మంత్రి శివాజీ, శ్రీనివాసరావు, రమేష్, వార్డు జనసేన నాయకులు, జన సైనికులు, ధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య సమస్యపై స్పందించి అధికారులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన వెంకట్ నగర్ కాలనీ లో పారిశుధ్య పనులు, మురుగు నీరు పోవుటకు పూర్తి స్థాయి లో కాలువ నిర్మాణం చేపట్టాలని అధికారులకు మహిళలుపిర్యాదు చేయడంతో స్పందించిన మండల స్థాయి అధికారులు యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ఎంపీడీవో కొద్దిగా దెందుకూరు సీతారామరాజు ఆధ్వర్యంలో సోమవారం కాలువ పూడిక తీత, తీయించి శానిటేషన్ పనులు చేపట్టారు. ఈ సందర్భంగా సీతారామరాజు మాట్లాడుతూ మండలంలో పారిశుధ్యపనులపై ప్రత్యేకంగా దృష్టి పెట్టమని, గ్రామాలలో ఇప్పటికే సచివాలయం సిబ్బందితో ఆయా గ్రామాలలో ప్రతి రోజు పర్యవేక్షణ చేయాలనీ ఆదేశాలు జారీ చేశామని, ఈమేరకు వెంకట నగర్ కాలనిలో ఉన్న ప్రధాన సమస్య కాలువ నిర్మాణం చేపట్టడానికి కూడా సమబంధిత అధికారులు తో మాట్లాడి పరిష్కారాన్ని కృషి చేస్తామని చెప్పారు. ఆయనతోపాటు

# ఎమ్మెల్యే కప్ ఆవిష్కరించిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా

**అనకాపల్లి, ఆగస్ట్ 4, ప్రభాతవార్త**



ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా దొడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఈనెల 18. 19.20. తేదీలలో జరుగనున్న రాష్ట్రస్థాయి స్త్రీ, పురుషుల కబడ్డీ పోటీల ఎమ్మెల్యే కప్ ను టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు, రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ పల్లా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. నాగులాపల్లిలో సోమవారం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సోదరుడు, నా సహచర ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ జన్మదినం పురస్కరించుకొని నాగులపల్లి గ్రామంలో ఏర్పాటు చేస్తున్న రాష్ట్రస్థాయి స్త్రీ పురుషుల కబాడీ పోటీలు నిర్వహించటం అభినందనీయం అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో క్రీడల పట్ల యువతకి ఆసక్తి కలిగించడంతో పాటు వాళ్లలో క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసి తద్వారా వాళ్లకు క్రీడల ద్వారా రాబోయే రోజుల్లో మంచి భవిష్యత్తుకు తోడ్పాటు అందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర అనే కార్యక్రమం ద్వారా వేలాది రూపాయలు అక్రమంగా దోచుకుని గ్రామీణ క్రీడలను భ్రష్టు పట్టించారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం గ్రామీణ యువతకు క్రీడల్లో మంచి అవకాశాలు ఏర్పడే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో కూడా క్రీడలు ప్రోత్సహించడం ద్వారా శారీరక మానసికంగా దృఢంగా తయారు చేసి వాళ్లకు రాష్ట్రస్థాయి జాతీయ స్థాయి ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా ఎదగడానికి అవసరమయ్యే అన్ని అవకాశాలను కల్పించడం ద్వారా క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పించడంలో ఈ ప్రభుత్వం ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కబాడీ కార్యనిర్వహణ కార్యదర్శి. ఊరుకుటి శ్రీనివాసరావు, టెక్కలి పరశురాం, శరగడం యోగి నాగేశ్వరరావు, ఆడారి ఆనంద్, సన్యాసినాయుడు, పొలమరశెట్టి మురళి, ఆడారి గణేష్, ఆడారి జనార్దన్ రావు, పొలమరశెట్టి నాగు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ కార్యదర్శి పి కోటేశ్వరరావు, జిల్లా టెక్నికల్ కోచ్‌లు ఎం గణపతి, ఈ శివ తదితరులు పాల్గొన్నారు.

## గుర్రం రామకృష్ణకు అరుదైన పురస్కారం.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**




సహకార సంఘంలో 2024 25 సంవత్సరానికిగాను ఎస్ రాయవరం మండలం కొరుప్రోలు సహకార సంఘ ఆధ్వర్యంలో సొసైటీని లాభాల్లో నడిపించే విషయంలో రైతులకు సేవలందించే విషయంలో కృషిచేసిన సందర్భంగా పిఎసిఎస్ అధ్యక్షులు, రాష్ట్ర టిడిపి యువ నాయకుడు గుర్రం రామకృష్ణకు అరుదైన పురస్కారం లభించింది. ఈ మేరకు విజయవాడలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు చేతుల మీదుగా రామకృష్ణతోపాటు సొసైటీ కార్యదర్శి యారామటి వరప్రసాద్ కూడా అవార్డు అందుకున్నారు. సొసైటీలో బాధ్యతలు చేపట్టిన అనంతరం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత నాయకత్వంలో ఇటువంటి అవకాశం దాకడం ఎంతో సంతోషంగా ఉందని గుర్రం రామకృష్ణ స్థానిక విలేకరులకు తెలిపారు.

## కొప్పిశెట్టి బుజ్జిని సత్కరించిన కూటమి నేతలు


**నక్కపల్లి, ప్రభాతవార్త**



లాభాల బాటలో నడుస్తున్న నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి సోమవారం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టిడిపి శ్రేణులు, కూటమి నాయ కులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీని మరింత లాభాల్లో నడిపిస్తానని, సత్కరించిన వారికి సొసైటీ రైతులకు బుజ్జి హామీ ఇచ్చారు. సత్కరించిన వారిలో కూటమి నాయకులు తోట నగేష్, లాలం కాసినాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, గింజల లక్ష్మణరావు, అమలకంటి అబద్ధం, కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, గొర్ల రాజబాబు, గోసల శ్రీకాంత్, పోలినాటి నానాజీ, ఆకేటి గోవిందరావు, శాంతి, కర్రి వెంకట సత్యనారాయణ, అల్లాడ సన్యాసిరావు, పెద్దిరెడ్డి రమేష్, తాతారావు, కొల్లాటి శివ ,కోసూరి నాని, కొప్పిశెట్టి జగదీష్, దొరబాబు, తోలేటి శ్రీను, ఆకేటి సత్యనారాయణ, మునిషా బేగం తదితరులు బుజ్జి తోపాటు డైరెక్టర్లు కోసూరు శ్రీనివాసరావు, మన బాల కొండబాబు దేవరపు లోవ రాజు, నూకరాజు, మీసాల ఉమామహేశ్వరరావు, నడిగట్ల నరేష్ లతోపాటు సర్పంచులు, ఎంపీటీసీలు, పలువురు రైతులు కలిసి వారిని సత్కరించిన వారిలో ఉన్నారు.

## అట్టహాసంగా నక్కపల్లి సొసైటీ అధ్యక్షులుగా బాధ్యతలు చేపట్టిన "కొప్పిశెట్టి బుజ్జి".. తరలి వచ్చిన పార్టీ శ్రేణులు.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



లాభాల బాటలో నడుస్తున్న నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులుగా ఉపమాక దేవస్థానం మాజీ చైర్మన్ కొప్పిశెట్టి బుజ్జి తోపాటు డైరెక్టర్లు కోసూరి శ్రీనివాసరావు, మన బాల కొండబాబు లు కలిసి సోమవారం నియోజకవర్గ నలుమూలల నుంచి తరలివచ్చిన కూటమి నాయకులు సమక్షంలో అట్టహాసంగా బాధ్యతలు సొసైటీ కార్యదర్శి నుంచి చేపట్టారు. సందర్భంగా పాయకరావుపేట నియోజకవర్గ నలుమూలల నుండి వచ్చిన టిడిపి శ్రేణులు, కూటమి నాయకులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సొసైటీని మరింత లాభాల్లో నడిపిస్తానని, సత్కరించిన వారికి సొసైటీ రైతులకు బుజ్జి హామీ ఇచ్చారు. సత్కరించిన వారిలో కూటమి నాయకులు తోట నగేష్, లాలం కాసినాయుడు, కొప్పిశెట్టి వెంకటేష్, గింజల లక్ష్మణరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, అమలకంటి అబద్ధం, చింతలపు పద్దు, గుర్రం రామకృష్ణ ,జనార్ధన్ వెలగా శ్రీను, వెలగా సుధాకర్ ,చిక్కాల శ్రీను, కొప్పిశెట్టి కొండబాబు, కురందాసు నూకరాజు, గొర్ల రాజబాబు, గోసల శ్రీకాంత్, పోలినాటి నానాజీ, ఆకేటి గోవిందరావు, శాంతి, కర్రి వెంకట సత్యనారాయణ( కేవీ ),అల్లాడ సన్యాసిరావు, పెద్దిరెడ్డి రమేష్, తాతారావు, కొల్లాటి శివ ,కోసూరి నాని, కొప్పిశెట్టి జగదీష్, దొరబాబు, తోలేటి శ్రీను, ఆకేటి సత్యనారాయణ, మునిషా బేగం తదితరులు బుజ్జి తోపాటు డైరెక్టర్లు కోసూరు శ్రీనివాసరావు, మన బాల కొండబాబు, దేవరపు లోవ రాజు, నూకరాజు, మీసాల ఉమామహేశ్వరరావు ,నడిగట్ల నరేష్ లతోపాటు ఎలమంచిలి బుజ్జి, రమణబాబు, జి .సత్తిబాబు, సర్పంచ్ ప్రగడ వీరబాబు , కొప్పిశెట్టి వాసు ,నానేపల్లి రాఘవులు ,తోలేటి సత్తిబాబు గెట్టం గణేష్ ,కోసూరు శీను (బిసి) ఎంపీటీసీలు, పలువురు రైతులు కలిసి వారిని సత్కరించిన వారిలో ఉన్నారు.

## కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికి తెలియజేద్దాం: మాజీ ఎమ్మెల్యే "కంబాల"

**నక్కపల్లి, ప్రభాతవార్త**

ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆ విషయాన్ని మండలంలో ఉన్న ప్రతి గడపకు తెలియజేయాలని ఆ తెలియజేసే బాధ్యత ప్రతి కార్యకర్త ,నాయకులు గ్రామస్థాయిలో తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే కంబాల జోగులు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండపంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం



రామకృష్ణ అధ్యక్షతన జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ అనే కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, జాతీయ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వ మోసాలను ఇంటింటికి తెలియజేసి వారికి పూర్తిస్థాయిలో చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని మండలంలోని ప్రతి ఇంటికి ప్రతి కార్యకర్త పూర్తిస్థాయిలో తీసుకువెళ్లాలని ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియజేయకపోతే పూర్తిస్థాయిలో ఈ ప్రభుత్వంలో వారి మాటలకు నమ్మి మోసపోతారని అన్నారు. ఇచ్చిన మాట కట్టుబడి పని చేసిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి అని, ఈనాటికి ప్రజలు మర్చిపోవడం లేదని ప్రతి గడప జగన్ ని గుర్తు పెట్టుకుందని ఆయన రాకడ కోసం ఎదురుచూస్తున్నారని, రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా పథకాలు విషయంలో మోసపోయిన తీరును తెలియజేసేందుకు బ్రోచెర్ను విడుదల చేశారు. ఈ సమావేశంలో జిల్లా మండల పార్టీ నాయకులు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జడ్పిటిసి గోసల కాసులమ్మ ,వెలగా ఈశ్వరరావు, అయినంపూడి మణి రాజు, పొడగట్ల పాపారావు, లోడగల చంద్రరావు, గొర్ల బాబురావు, సురకాసుల గోవిందు, మన బాల తాతారావు, ఎల్లేటి సత్యనారాయణ, గొర్ల గోవిందు, గొర్ల నరసింహమూర్తి ,పొడగట్ల వెంకటేశ్వరరావు, బచ్చల రాజు, అయినంపూడి సురేష్ రాజు, కొలుకులూరి సురేష్ వర్మ, భార్గవ్, జిల్లా ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యం

### - శ్రీ ప్రకాష్‌లో విద్యార్థులకు, డ్రైవర్లకు జరిగిన అవగాహన సదస్సులో అప్పన్న

**పాయకరావుపేట ఆగస్టు 4 ప్రభాతవార్త**



రోడ్డు భద్రతా, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం చాలా ముఖ్యమని శ్రీ ప్రకాష్ లో విద్యార్థులకు, డ్రైవర్లకు జరిగిన అవగాహన సదస్సులో అప్పన్న పేర్కొన్నారు. ఇవి పాటించడం వలన రోడ్డు ప్రమాదాలను నివారించడం ప్రజల ప్రాణాలను కాపాడటానికి సహాయపడతాయని, రోడ్డు భద్రతా నియమాలను పాటించడం వల్ల రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని, ట్రాఫిక్ సులభతరం అవుతుందని తెలియజేశారు . ప్రజలందరికీ సురక్షితమైన ప్రయాణ అనుభవం లభిస్తుందని తెలియజేయడం జరిగింది. వేగ పరిమితిని పాటించాలని, బైక్ లపై వెళుతున్నప్పుడు హెల్మెట్, 4 వీలర్స్ పై వెళుతున్నప్పుడు సీట్ బెల్ట్ నియమాలు తప్పక పాటించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్, గుర్తులను గమనించాలని పేర్కొన్నారు. కార్యక్రమం లో విద్యార్థులు, డ్రైవర్స్,కానిస్టేబుల్స్ దేవమ్మ, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## టైక్వాండో విజేతలకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యేలు గంట, కే ఎస్ఎన్

**చోడవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త**



జాతీయస్థాయి టైక్వాండో పోటీల్లో విశాఖ జిల్లాకు రాష్ట్రానికి పథకాలు పంట పండించిన విజేతలను ఎమ్మెల్యేలు ఘంటా శ్రీనివాసరావు, కే ఎస్ ఎన్ రాజు అభినందించారు. గత నెల 25 నుండి 28 వరకు విజయవాడలో మున్సిపల్ ఇండోర్ స్టేడియంలో 10 వ ఓపెన్ జాతీయ స్థాయి తైక్వాండో క్యోరుగి, పూమ్ సే జరుగు పోటిలు జరిగాయి. ఈ పోటిలో ఉమ్మడి విశాఖ జిల్లా క్రీడాకారులు బంగారు,రజతం, కాంస్య పతకాలు సాధించారు. వారికి శిక్షణ ఇచ్చిన టైక్వాండో అసోసియేషన్ ఉపాధ్యక్షులు పల్లం మురళీకృష్ణ ఆధ్వర్యంలో వారంతా ఎమ్మెల్యేలను సోమవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. వారు సాధించిన విజయాలను ఎమ్మెల్యేలకు వివరించడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తూ రాష్ట్రానికి జిల్లాకు మంచి పేరు తెచ్చారని కొనియాడారు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయి కూడా ఎదగాలని వారు ఆశాభావం వ్యక్తం చేస్తూ ఇందుకు కృషి చేస్తున్న మురళీకృష్ణను ఇతర కోచ్ లను వారు అభినందించారు. పథకాలు సాధించిన వారిలో కొల్లిపార తన్విత్ ఉదయ్ 3 బంగారు పతకాలు, గండి కారుణ్య సందీప్ 2 బంగారు పతకాలు చుక్కల లాస్య 1బంగారు,1రజతం, యమ్ రవి చంద్ర బంగారు ఎ ధనుష్ 1 బంగారు, 2 రజతం,డి ధక్షిత రెడ్డి ,డి రుద్రాక్ష రెడ్డి, బి రాఘవ లు బంగారు పతకాలు సాధించగా,రజతం యమ్ శరణ్య 2 రజతం పతకాలు,జి వి శసి వర్ధన్ కుమార్, యన్ రిషితాంజాలి, బి పర్ని క అరోహి 2 కాంస్య ,యన్ కేశవర్ధన్,వి ఇషిత శారదా,షేక్ సభీన ఆజ్మీ లు కాంస్య పతకాలుసాధించారు.క్యోరుగి, పూమ్ సే లో పతకాలు సాధించిన క్రీడాకారుల ను, అలాగే సీనియర్ కోచ్ కె ప్రదీప్ కుమార్, కోచ్ గండి శేఖర్ బాబు లను మాజీ మంత్రి బిమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, చోడవరం ఎమ్మెల్యే కె యస్ యన్‌యస్‌రాజులు అభినందనలు తెలియజేశారు

## ఆరుగురు కానిస్టేబుల్ ఎంపి

**చోడవరం, ఆగస్టు 4, ప్రభాతవార్త**




చోడవరం మండలంలో రెండు గ్రామాల నుంచి ఆరుగురు నిరుద్యోగ యువకులు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలకు వారిలో ఖండిపల్లి గ్రామం నుండి నలుగురు నిరుద్యోగులు ఏపీ ఎస్పీ సివిల్ కానిస్టేబుల్ గా ఎంపికయ్యారు. వారిలో చప్పగడ్డి చంద్రరావు, చప్పగడ్డి గణేష్, కడిమి జనార్దన్ , వేపాడ రాజుబాబు, అలాగే లక్ష్మీపురం గ్రామం పెద్దాడ రాము, ఇల్లపు నూకరాజు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రెండు గ్రామాల సర్పంచ్ లు భవాని గణపతి, రాజ శేఖర్లు వారిని అభినందించారు. ఎందుకు కారకులై నమా గ్రామాలలో లైబ్రరీ స్థాపించి ఎందరో నిరుద్యోగ యువకులు ను ఉద్యోగాలు పొందే విదంగా సహకర్నిచిన పి బి ఎల్ సంస్థ ను మాకు పరిచయం చేసి సహకరించిన బూరె కొండయ్య కు ధన్యవాదాలు తెలిపారు.

## కమ్మెళ్ళను సత్కరించిన టిడిపి శ్రేణులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



సమండల తెలుగు యువత అధ్యక్షులుగా నియమితులైన మండలంలోని వేంపాడు గ్రామానికి చెందిన కమ్మెళ్ళ శివరామకృష్ణ రాజులను మండలంలోని దేవవరం శివారు ఒడ్డిమెట్ట గ్రామానికి చెందిన టిడిపి శ్రేణులు ఇందుకూరి రవి వర్మ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఘనంగా సత్కరించారు. కష్టపడినందుకు శివ రామకృష్ణంరాజుకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ నాయకత్వంలో గుర్తింపు లభించిందని రవివర్మ, సుధా రాజు, విజయ్ బాబు లు అన్నారు. శివరామకృష్ణంరాజును సత్కరించిన వారిలో అయినంపూడి రామకృష్ణంరాజు, శరత్ రాజు,ఒడ్డిమెట్ట దేవస్థానం చైర్మన్ పైలా నూకన్న నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కన్నారావు, భీమిరెడ్డి శివ, పోతుల గణేష్, పైలా సత్యనారాయణ, వెంకట గణేష్, పైలా వరాలు బాబు, పల్లా శ్రీనివాస్ , రామకృష్ణ, దుర్గాప్రసాద్ తదితరులు ఉన్నారు.

## వివాహం అయిన ఆడపిల్లలకు ప్యాకేజీ ప్రకటించాలి.!

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలం లో వైజాగ్ చెన్నై ఇండస్ట్రీయల్ కారిడార్ ఏర్పాటు లో భాగంగా భూములు, ఇల్లులు కోల్పోయిన కుటుంబాలలో 2016 అవార్డు ప్రకటించినప్పటికీ వివాహం అయిన ఆడ పిల్లలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఐదు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వాలని,భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ మూలపర్ర, పాటి మీద గ్రామాలకు చెందిన వివాహం అయిన ఆడ పిల్లలు నక్కపల్లి తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ నరసింహామూర్తికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్పందించిన తహశీల్దార్ సమస్యను జిల్లా కలెక్టర్ ,ఆర్ అండ్ ఆర్ అధికారి దృష్టికి తీసుకుని వెళ్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు మాట్లాడుతూ అవార్డు ప్రకటించిన ఆరునెలలోపుగా నిర్వాసితులకు పునరావాసం, పునర్నిర్మాణం చేపట్టవలసి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎం.రాజేష్,బాబ్జీ,చంటమ్మ, తుమ్మల భవాని, తుమ్మల శిరీషా,ఉప్పులూరి మానస,ఉప్పులూరి నాగదుర్గ,రావి హైమ తదితరులు పాల్గొన్నారు.

## మైన్స్ లీజు పునరుద్ధరించాలని కోరుతూ గని కార్మికులు ధర్నా



గరివిడి ఆగస్టు,4 ప్రభాతవార్త

గరివిడి, గుర్ల మండలాల పరిధి లోగల దేవాడ, సదానందపురం మైన్స్ లీజు పునరుద్ధరించి ఉపాధి కల్పించాలని కోరుతూ గని కార్మికులు ధర్నా చేపట్టారు. దశాబ్దాల తరబడి పనిచేస్తున్న తమకు గనులు లీజు ముగిసిందని ఉపాధికి దూరం చేయడం దారుణమని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దేవాడ,సదానందపురం మైన్స్ లీజు ముగియడంతో సంభంధిత యాజమాన్యం కార్మికుల కు పనినుండి తొలగిస్తున్నట్లు ఇటీవల ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కార్మికులు ఉపాది కోసం వీదికెక్కారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి నినాదాలు చేశారు. రెండు గనుల లీజుని ప్రభుత్వం పునరుద్దరించాలని ,తద్వారా వెయ్యి మంది కార్మికుల కు ఉపాది కల్పించాలని వారు నినదించారు. శ్రమ జీవులకు ఉపాదికి కల్పించండి,మైన్స్ లీజు పునరుద్దరించండి అంటూ గని కార్మికులు చేసిన నినాదాలు తో తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణం మార్మోగింది. సీఐటీయూ రాష్ట్ర నాయకులు టివి రమణ,జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు అంబళ్ల గౌరినాయుడు, సీనియర్ సీటు నాయకులు జె.విశ్వనాధరాజు,మైన్స్ నాయకులు అప్పలనాయుడు, పాపి నాయుడు, సన్యాసి నాయుడు నేతృత్వంలో జరిగిన ధర్నా లో పలువురు గని కార్మికులు పాల్గొన్నారు. అనంతరం తహశీల్దార్ చింత బంగార్రాజు కి వినతిపత్రం సమర్పించారు.

## 7న వానప్రస్థాశ్రమం ప్రారంభం



గరుగుబిల్లి, ఆగస్టు 4, ప్రభాతవార్త

ఉత్తరాంధ్రలో చిన తిరుపతి గా ప్రసిద్ధి చెందిన తోటపల్లి శ్రీవెంకటే శ్వరస్వామి ఆలయంలో ఈనెల 7వ తేదీ నుంచి వానప్రస్థాశ్రమంతో పాటు అన్నప్రసాద సత్రం, మరియు గోవిం దం గోశాలను ప్రారంభించడం జరుగుతుందని తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ ప్రధాన కార్య దర్శి డాక్టర్ డొల్లు పారినాయుడు తెలిపారు. ఈమేరకు ఆదివారం తోటపల్లి టెంపుల్స్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ కార్యాలయంలో స్థానిక విలేకరులతో మాట్లాడారు. వాన ప్రస్థాశ్రమంతోపాటు, అన్నప్రసాద సత్రం మరియు గోవిందం గోశాలను ఉదయం 9 గంటలకు ప్రారంభిం చడం జరుగుతుందని డాక్టర్ పారినాయుడు పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పార్వతీపురం మన్యం జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు, వ్యవసాయము మరియు సహకార శాఖ మాత్యులు కింజరాపు అచ్చం నాయుడు హాజరుకానున్నారని చెప్పారు. అదేవిధంగా విశిష్ట అతిధు లుగా గిరిజన సంక్షేమము మరియు మహిళా శిశు సంక్షేమ శాఖ మాత్యు గుమ్మడి సంధ్యారాణి హాజరవు తారని తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి సహాధ్యక్షులుగా కురుపాం నియోజకవర్గ%%% శాసన సభ్యులు మరియు ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి వ్యవహరించ సున్నారని పేర్కొన్నారు. ఈప్రారం భోత్సవ కార్యక్రమానికి తోటపల్లి టెంపుల్ డెవలప్మెంట్ సేవా ట్రస్ట్ సభ్యులతోపాటు, దాతలు, భక్తులు, హాజరుకావాలని డాక్టర్ పారినాయు డు కోరారు.

## తల్లి పాలు అమృతంతో సమానం



కొత్తవలస, ఆగస్టు 4, ప్రభాతవార్త

ప్రపంచ తల్లి పాలు వారోత్సవాలలో బాగంగా సోమవరం వియ్యంపేట లో గర్భిణీ లకి, బాలింతలకు తల్లి పాలు అవశ్యకత పై అవగాహన కల్పించినట్లు సూపర్ వైజర్ వెంకటలక్ష్మి తెలిపారు. పి.ఓ. ఉమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు లో విటమిన్లు, ఖనిజ లవణాలను కలిగి ఉంటాయని, రోగనిరోధక శక్తిని కలిగిస్తాయని, తల్లి పాలు బిడ్డ పుట్టిన వెంటనే త్రాగించాలని, ఆరు నెలలు వరకు తల్లి పాలు మాత్రమే త్రాగించాలని తెలిపారు. రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు త్రాగించాలని తెలిపారు. పి. హెచ్. ఎ సూపర్ వైజర్ వెంకటలక్ష్మి మాట్లాడుతూ తల్లి పాలు త్రాగించడం వలన తల్లి, బిడ్డ మధ్య ప్రేమ, అనుబంధం, కలుగుతాయని, అవగాహన కల్పించారు. హెల్త్ అసిస్టెంట్ సత్యారావు మాట్లాడుతూ తల్లిపాలు ప్రతి నాలుగు గంటలకి ఒకసారి త్రాగించాలని తెలిపారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించి హారతి ఇచ్చి దీవించారు. తల్లిపాలు అవశ్యకత పై ర్యాలీ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులిబంటి జ్యోతి, ఏ . సి.డి.పి.ఓ.లక్ష్మీ బాయి,ఐ. సి. డి ఎస్. సూపర్వైజర్స్ కె. రమణమ్మ, కె. వెంకటలక్ష్మి,సి. హెచ్. నాగమణి, పి. హెచ్. ఎన్. జగదాంబ, హెచ్. వి. పద్మావతి, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు,ఏ. ఎన్. ఎం. లక్ష్మీ, ఆశ వర్కర్ వరలక్ష్మి, అంగన్వాడీ వర్కర్స్, తులసీ, రమణమ్మ,సత్య లక్ష్మీ, చెల్లయ్యమ్మా, అప్పడమ్మ, నారాయణమ్మ లు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ మంత్రి శత్రుచర్ల జన్మదిన వేడుకలు



పార్వతీపురం, ఆగస్టు4, ప్రభాతవార్త:

మాజీ మంత్రి శత్రుచర్ల విజయరామరాజు పుట్టిన రోజు వేడుకలు సోమవారం నాడు చినమేరంగి గ్రామం లో తన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర ఆదేశాల మేరకు, మజ్జి బ్రదర్స్ విజయరామరాజుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పట్టణ కార్యదర్శి మజ్జి వెంకటేష్ విజయరామరాజుని శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్రకి మజ్జి బ్రదర్స్ ఫోన్ చేయడంతో శత్రుచర్ల విజయరామరాజుకి ఫోన్లో శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో బొబ్బిలి నియోజకవర్గం శాసనసభ్యులు బొబ్బిలి బేబినాయన, కురుపాం నియోజకవర్గం శాసనసభ్యురాలు శ్రీమతి తోయక జగదీశ్వరి, శత్రుచర్ల అభిమానులు, ఉమ్మడి పార్టీ శ్రేణులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతు సేవా కేంద్రం భవనమును ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ ముఖి



పాచిపెంట, ఆగస్టు4, ప్రభాతవార్త:

మండలంలో విశ్వనాధపురం సచివాలయం పరిధిలో విశ్వనాధపురం గ్రామంలో నిర్మాణం చేపట్టిన రైతు సేవా కేంద్ర భవనంను ఏఎంసీ చైర్మన్ ముఖి సూర్యనారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు నాయుడు రైతులకు పెద్దపీట వేస్తూ రైతు సంక్షేమానికి కోట్ల రూపాయలు నిధులు కేటాయిస్తున్న రని ఆయన అన్నారు. రైతు సేవ కేంద్రం ద్వారా రైతులకు అవసరమయ్యే ఎరువులు రాయితీపై వ్యవసాయ పరికరాలు అందజేసిందని ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో బి వి జె పాత్రో సర్పంచ్ గొర్లె సత్యవతి మండల టిడిపి అధ్యక్షులు జి యుగంధర్, మండల ప్రధాన కార్యదర్శి మతల బలరాం మండల యువత అధ్యక్షుడు చల్ల కనక బాబు, ఏం సి డైరెక్టర్ పూసర్ల నరసింగరావు సీనియర్ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కొరుపల్లి సురేష్ మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు కర్రివలస మాజీ సర్పంచ్ ఆర్ తిరుపతిరావు కిర్ల నాని, రైతులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## పత్తిలో రసం పీల్చు పురుగుల పట్ల రైతులు జాగ్రత్తగా ఉండాలి



పాచిపెంట, ఆగస్టు4, ప్రభాతవార్త

పత్తి పంటలో ప్రస్తుతం పేనుబంక ఉధృతి అధికంగా ఉందని పేను బంక ఆకుల అడుగుభాగాన ఆశించి రసం పీల్చడం వలన పత్తి పంట బలహీనంగా మారుతుందని పురుగులు పట్ల రైతులు అప్రమత్తంగా ఉండి తగు జాగ్రత్తలు తీసుకోవాలనివ్యవసాయ అధికారి కే తిరుపతి రావు అన్నారు. విశ్వనాథపురం గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు అశ్విని లావణ్య తో కలిసి పత్తి పంటను పరిశీలించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పుడు పత్తిలో ప్రశంపించు పురుగుల ఉధృతి అధికంగా అవుతుందని ప్రస్తుతం పత్తి పంటలో పేను బంక ఉధృతి అధికంగా ఉందని రైతులు పత్తి పంటపై నల్ల కండ చీమలు పాకడం చూసినట్లయితే పేను బంకగా గుర్తించాలని పెనుబంక ఉధృతంగా ఉంటే రసం పిలిచి ఆకుపై నల్లటి మసి పదార్థాన్ని ఏర్పరుస్తాయని దీనివలన పంటలలో కిరణజన్య సంయోగ క్రియ ప్రభావం తగ్గి పంట బలహీనంగా మారడం వలన దిగుబడి తగ్గుతాయని ఆయన అన్నారు. నివారించేందుకు తగిన క్రిమిసంహారము మందులు చేయాలని కోరారు. మెట్టవలసలో వరుసలలో వరి నాట్లపై శిక్షణ: వరుసలలో వరి నాట్లు వేసుకోవడం ద్వారా పంటలో గాలి వెలుతురు బాగా సోకుతుందని దీనివలన దోమపోటు ఉధృతి బాగా తగ్గుతుందని మొక్కల సంఖ్య సరిపడినంత ఉండడం వలన దిగుబడి బాగా పెరుగుతుందని తెలిపారు.

## మన్యం జిల్లాలో ఎరువుల కొరతను నివారించి రైతులను ఆదుకోవాలి



పార్వతీపురం, ఆగస్టు04, ప్రభాతవార్త:

రైతులు ఎదుర్కొంటున్న ఎరువుల కొరత సమస్యపై వైసిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, నియోజకవర్గాల మాజీ శాసనసభ్యులు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం కలెక్టర్ కార్యాల యం వెలుపల మీడియాతో సమావేశమైన జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ రైతన్నలు ఎదుర్కొని పరిస్థితి ఇప్పుడు ఎదుర్కోవడం జరుగుతుందని, ఖరీఫ్ సీజన్లో అవసరమైన ఎరువులు రైతున్నలకు అందక తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న నేపథ్యంలో టిడిపి కూటమి ప్రభుత్వం రైతులకు అవస రమైన ఎరువులను సరఫరా చేయడంలో విఫలం అవ్వడమే కాకుండా అందుబాటులో ఉన్న అరకొర ఎరువు లను కూడా వారి పార్టీ వారికి ఇస్తున్న ఫలితంగా మిగతా రైతులందరూ తీవ్ర ఎరువుల కొరతను ఎదుర్కొం టున్నారని అన్నారు. వైయస్సార్ సిపి గత రెండు నెలలుగా రైతుల పక్షాన నిలిచి రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర ఆందోళన చేపట్టిన నేపథ్యంలో నిన్న అన్నదాత సుఖీభవ ఇచ్చిందని అది కూడా పూర్తి స్థాయిలో అందజే యకుండా రైతులను నిలుఉనా ఈ కూటమి ప్రభుత్వం దగాచేస్తుంది అన్నారు. రైతులకు అందించే ఎరువులు విషయంలో కూడా పార్టీ జెండాలు, పార్టీ రంగులు చూసి ఇవ్వడం నిజంగా చాలా దురదృష్టకరమని కూటమి సిగ్గుమాలిన పాలనకు ఇంతకంటే నిదర్శనం ఇంకేముంటుందని యావత్ రైతాంగం చీదరించుకుంటుంది అన్నారు. ఉమ్మడి జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ మరిశర్ల బాబుజి నాయుడు, జిల్లా యువజన విభాగం పట్టణ , కురుపాం నియోజకవర్గ సీనియర్ నాయకులు, రైతు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే శిశువుకు అమృతం



నెల్లిమర్ల, ఆగస్టు 4 ప్రభాతవార్త

తల్లిపాలు శిశువుకు అమృతం వంటివని ఐసిడిఎస్ నెల్లిమర్ల ప్రాజెక్టు సూపర్వైజర్ త్రినాధ అన్నారు. తల్లిపాల వారోత్సవాలను పురస్కరించుకొని ఐసిడిఎస్ పిఓ ప్రసన్న ఆదేశాల మేరకు సోమవారం నగర పంచాయతీలోని జరజాపు పేటలో అవగాహన ర్యాలీ, సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ త్రినాధ మాట్లాడుతూ తల్లిపాలు ప్రాముఖ్యత వివరించారు. తల్లిపాలు పెట్టడం వల్ల తల్లికి ఎన్నో లాభాలు ఉన్నాయని, బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా ఉంటుందని ఆమె సూచించారు.తల్లి బిడ్డల మధ్య ప్రేమానురాగాలు పెరుగుతాయని అన్నారు. తల్లిపాలలో కొలెస్ట్రామ్ ఉంటుందని,దాని వలన వ్యాధినిరోధక శక్తి,జ్ఞాపకశక్తి కలుగుతాయని అన్నారు. ఏ విటమిన్ ఉండడం వల్ల కంటికి అందత్వం రాకుండా కాపాడు తుందని తల్లిపాలు పెట్టడం వల్ల నీళ్ల విరోచనాలు అవ్వకుండా శిశు మరణాలు జరగకుండా కాపాడవచ్చని వివరించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ నల్లి కృష్ణవేణి మహిళా సంరక్షణ కార్యదర్శి . సునీత, ఏఎన్ఎం అంగన్వాడీ బోధకులు శ్రీదేవి, సుజాత, పుష్ప, లక్ష్మి, సుబ్బలక్ష్మి,సరోజ, వెంకటలక్ష్మి, ఆశ వర్కర్లు గ్రామ పెద్దలు, గర్భిణీలు, బాలింతలు, తల్లులందరూ హాజరయ్యారు.

## సరస్వతీ నిలయంలో సమస్యల తిష్ట...

### మగ్గిపోతున్న విద్యార్థినీలు... పట్టించుకోని పాలకులు..

చీపురుపల్లి ఆగస్టు 4, ప్రభాతవార్త



అరకొరగా సౌకర్యాలు... అందులోనూ ఆడపిల్లలు... ఆహ్లాదకర మైన వాతావరణంలో విద్యాబోధనలు అందుకోవాల్సిన విద్యార్థులు పాఠశాలలో కనీస సౌకర్యాలు లేక అవస్థలు పడుతున్నారు. చీపురుపల్లి పట్టణంలోని కొత్త అగ్రహారంలో గల చీపురుపల్లి బాలికల ఉన్నత పాఠశాలలో సమస్యలు తిష్ట వేసినప్పటికీ పాలకులు కనీసం దృష్టి సారించక పోవడం పట్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యాభివృద్ధి తో పాటు పాఠశాల అభివృద్ధికి పెద్దపీట వేస్తామంటూ పాలకులు ఊకదంపుడు ఉపన్యాసాలు చేసే చేతులెత్తేయడంతో పాలకులు కి మా పిల్లలు పడుతున్న ఇబ్బందులు కాన రావడం లేదా అంటూ పలువురు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. కొత్త అగ్రహారంలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో సుమారు 525 మంది విద్యార్థినీలు బోధనల కొనసాగిస్తున్నారు. విద్యార్థులకు సరిపడగా మరుగుదొడ్లు గాని, క్రీడా మైదానం గాని, తరగతి గదులు కూడా లేకపోవడంతో విద్యార్థుల అవస్థలు పడుతు న్నారు. పాఠశాల చుట్టూ జనావాసాలు కలిగి ఉండడంతో పాఠశాల తరగతి గోధులకు గాలి కూడా ఆడక విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు. ప్రత్యేకించి మరుగుదొడ్ల సౌకర్యం పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఆడపిల్లలు అవస్థలు పడుతున్నారంటూ పిల్లలు విద్యార్థిని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాఠశాలకు తగిన క్రీడ మైదానం లేకపోవడంతో ఇక్కడ చదువుకుంటున్న ఆడపిల్లలు ఎటువంటి క్రీడలను పూర్తిస్థాయిలో రాణించలేకపోతున్నట్లు విద్యార్థులు తల్లిదండ్రులు వాపోతున్నారు. అదేవిధంగా పాఠశాలలో సరిపడిగా సైకిల్ పార్కింగ్ స్థలం లేకపోవడంతో విద్యార్థినిలు వారు తెచ్చుకున్న సైకిళ్లను స్కూల్ బయట ఎండలోనే పార్కింగ్ చేయవలసిందిగా ఉందంటూ వాపోతున్నారు. గత తెలుగుదేశం పార్టీలో అప్పటి ఎమ్మెల్యే కిమిడి మృణాళిని చీపురుపల్లి ఆర్టీసీ కాంప్లెక్స్ ఎదురుగా గల డి సి ఎం ఎస్ స్థలములో పాఠశాలకు నూతన పాఠశాల భవనాన్ని నిర్మించి మార్పు చేయడానికి ప్రణాళిక కూడా సిద్ధం చేశారు. అప్పటిలో పాఠశాల భవన నిర్మాణానికి డిసిఎంఎస్ పాలకులు స్థలాన్ని అందజేయుటకు నిరాకరించడంతో పాటు కోర్టు ఆశ్రయిం చడంతో ఆ ప్రతిపాదన కాస్త కనుమరుగైనట్లు విద్యార్థులు తల్లిదండ్రులు వివరిస్తున్నారు. ప్రస్తుత పాలకులు దృష్టి సారించగలిగితే గత కొన్ని సంవత్సరములుగా పట్టణ మధ్యలో ఖాళీగా ఉన్నత పాఠశాలకు సమీపం లోని ఖాళీగా నిర్లక్ష్యంగా గురవుతున్న పాత ఆసుపత్రి భవన సముదాయం బాలికల పాఠశాల ఏర్పాటుకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థుల తల్లిదండ్రులు సూచిస్తున్నారు. బాలిక ఉన్నత పాఠశాలకు భవిష్యత్తులో విద్యార్థుల సంఖ్య పెరిగిన సరే పాత ఆసపత్రి భవన సముదాయం సరిపోతుంది అని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రాంతంలో బాలిక ఉన్నత పాఠశాల మార్పు జరిగితే బాలికలకు మరుగు, వసతి, సౌకర్యాలతో పాటు పార్కింగ్ సమస్యలు పూర్తిస్థాయిలో కనుమరుగవుతాయి అని విద్యార్థుల తల్లి దండ్రులు సూచిస్తున్నారు. ప్రధానంగా పాత్ర ఆసుపత్రి సముదాయమునకు బాలికల పాఠశాలను మార్చ గలిగితే పాఠశాల క్రీడా మైదానం కూడా బాలికలకు ఎంతగానో ఉపయోగపడుతుందని విద్యార్థులు తల్లిదం డ్రులు సూచిస్తున్నారు. అధికారంలో గల కూటమి పాలకులు బాలికల ఉన్నత పాఠశాల సమస్యలపై ఆలోచన జరిపితే చరిత్రలో ఆ నాయకుల పేర్లు చిరస్థాయిగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## నేడు డా.బి.ఎస్.ఆర్ మూర్తి వర్ధంతి సందర్భంగా రక్తదాన శిబిరం



గజపతినగరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

ప్రముఖ వైద్యులు స్వర్గీయ డా.బి.ఎస్.ఆర్ మూర్తి రెండో వర్ధంతి సందర్భంగా స్థానిక శ్రీనివాస నర్సింగ్ హెూమ్లో మంగళవారం రక్తదాన శిబిరం నిర్వహించ నున్నట్లు బెల్లాన హాస్పిటల్స్ చైర్మన్ లక్ష్మి నరేన్ సోమవారం తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చనున్నామని, రక్తదాతలు ఈ శిబిరంలో పాల్గొని రక్త దానం చేయాలని కోరారు. రక్తదానం మహాదానమన్నారు. రక్తదానం చేసి మరొకరికి ప్రాణదాతలు కావాలని కోరారు.

## సెల్ ఫోన్లు ఆఫీస్‌కు అప్పగించిన అంగన్వాడీలు



కురుపాం,ఆగస్ట 2 ప్రభాతవార్త.

పనిచేయని,ఎందుకు పనికిరాని సెల్ ఫోన్లు తమకు వద్దు అంటూ కురుపాం ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలు ఐసీడీస్ కార్యాలయానికి అంద చేశారు. సోమ వారం ప్రాజెక్ట్ పరిధిలో గల సెక్టర్ల పరిధిలో గల అంగన్వాడీలు వినియోగిస్తున్న సెల్ఫోన్లో తమకు ఏ విధంగా ఉపయోగ పడట్లేదని కనుక వాటిని తీసుకొని ట్యాబులు అందజేయాలని కోరుతూ వాటిని అందజేశారు. ఐదవ తేదీ నుండి తాము ఆన్లైన్ కాకుండా ఆఫ్లైన్‌లోనే మా విధి నిర్వహణలు నిర్వహిస్తామని అన్నారు. ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారికి మెమరాండం అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు సరోజ తదితరు పాల్గొన్నారు.

## బీజేపీ 11 ఏళ్ల సుస్థిర పాలనపై ముమ్మర ప్రచారం

గుర్ల, ఆగస్ట 2 ప్రభాతవార్త.



దేశ ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ పదకొండు సంవత్స రాలు సుస్థిర పాలనలో విజయాలు ప్రజలకు జరిగిన మేలుపై మండల బీజేపీ నేతలు ముమ్మ రంగా ప్రచార చేస్తున్నారు. ప్రజావగహనా కార్యక్రమంలో భాగంగా సోమవారం బూత్ నెంబర్ 206,207,208,209 గుర్ల, పున్నపురెడ్డి పేట,గోసాడ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి కేంద్ర ప్రభుత్వం గత 11 ఏళ్లలో ప్రజలకు అందించిన కేంద్ర ప్రభుత్వ పథకాలను,దేశ ప్రగతినీ గ్రామస్తులకు, కిరాణా వ్యాపార వర్తకులకు వివరించారు. మండలం అధ్యక్షులు పోలిపల్లి కనకరాజు మం డలం ప్రధాన కార్యదర్శి ఆకుల మహేష్, కె.వి.నాయుడు, జిల్లా పార్టీ సభ్యులు బడిగంటి కాశి విశ్వ నాథం జిల్లా కార్యవర్గ సబ్యులు, జిల్లా కార్యదర్శి కొండపల్లి శ్రీనివాసరావులు పాల్గొని పజలకు వివరించారు.

## మీ ఫోన్లు మాకొద్దు.... తిరిగి వెనక్కిచ్చిన అంగన్వాడీలు

గజపతినగరం, ఆగస్టు 4, ప్రభాతవార్త



స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీలు తమకు ఇచ్చిన సెల్ఫోన్లను తిరిగి ఐసిడిఎస్ సూపర్వైజర్లకు అంద జేశారు. సోమవారం ప్రాజెక్ట్ అధ్యక్ష, కార్యదర్శులు సుభాషిని, జ్యోతి ఆధ్వర్యం లో అంగన్వాడీలు తమకు అందజేసిన ఫోన్లను వెనక్కి ఇచ్చి నిరసన చేపట్టారు. మీ ఫోన్లు మాకు వద్దు... యాప్ల బెడద ఎక్కువగా ఉండటం వల్ల ఈ ఫోన్లతో తాము పనిచేయలేమని సూపర్వైజర్లకు తిరిగి అందజేశారు. ఇకనుంచి ఆఫ్లైన్లోనే పనిచేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బొడ్డవర కార్యదర్శిపై కలెక్టరేట్‌లో ఫిర్యాదు

శృంగవరపుకోట, ఆగస్టు4, ప్రభాతవార్త

మండంలోని మూల బొడ్డవర పంచాయతీ కార్యదర్శిపై గ్రామ సర్పంచ్ వన్నెపురి మీనా సోమవారం కలెక్టరేట్‌లో పిర్యాదు చేశారు. ఇటీవల జరిగిన ఫించన్ల పంపిణీలో ఎటువంటి సమాచారం ఇవ్వలేదని ప్రొటోకాల్ పాటించాలేదని నేను గిరిజన మహిళా సర్పంచ్ ననే ఉద్దేశ్యంతో కనీసం సమాచారం ఇవ్వ కుండా కార్యదర్శి ఫించన్లు పంపిణీ చేయడం తగదన్నారు. అందువలన విచారణ చేపట్టి కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలని ఆమె పిర్యాదులో పేర్కొన్నారు. గిరిజన సంఘం నాయకులు వైసీపీ శ్రేణులు పాల్గొన్నారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
వార్త
25 Glorious years

## పనిచేయని ఫోన్లతో ఎన్నాళ్ళి అవస్థలు.. పిఓకి ఫోన్లు అప్పగించిన అంగన్వాడీలు..



చీపురుపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త

అంగన్వాడీలకు ప్రభుత్వం అందజేసిన సెల్ ఫోన్లు సరిగా పనిచేయక గత రెండేళ్లుగా ఇబ్బందులు పడుతున్నామంటూ అంగన్వాడీలు సోమవారం ఆందోళన వ్యక్తం చేశారు. చీపురుపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్త లంతా సిఐటియు నాయకులు ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం ముందు నిరసన కార్యక్రమం చేపట్టారు కార్యక్ర మం చేపట్టారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు టీవీ రమణ, మాలతి మాట్లాడుతూ మారుమల గ్రామాల్లో సైతం ఫై జి ఫోన్ఫో పనిచేస్తుండగా పాతకాలం నాటి ఫోన్లు పనిచేయలేక అంగన్వాడీ వ్యవస్థలు పడుతున్నప్పటికీ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని వారు ఆరోపించారు. ఫోన్లు పనిచేయన్నప్పటికీ గత వారం రోజులుగా ఆఫీస్ కార్య కళాపాలను మాన్యువల్‌గా కొనసాగిస్తున్నట్లు వారు ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలంతా నిరసన తెలుపుతూ సెల్ఫోన్లను ఆఫీసులకు అప్పగించి వాటి స్థానంలో ట్యాబ్లను అందజేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. కూటమి పాలకులు ఎన్నికలకు ముందు అంగన్వాడీలకి ఇచ్చిన హామీ అమలు చేసి కార్యకర్తలకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక అంగన్వాడి కార్యకర్తలు సిఐటియు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విష జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.. వైసిపి జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి..

చీపురుపల్లి, ఆగస్టు 4 ప్రభాతవార్త



విష జ్వరాల పట్ల వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలి రెడ్డి శ్రీనివాస నాయుడు కోరారు. చీపురుపల్లి మండలం విశ్వనాధపురం గ్రామానికి చెందిన 5 ఏళ్ళ బాలిక ధన్నాన జాస్మిన్ విష జ్వరంతో మృతి చెందినది.. విషయం తెలుసుకుని జిల్లా వైస్సార్ పార్టీ ప్రచారవిభాగం అధ్యక్షులు, జడ్పీటీసీ ప్రతినిధి,వలిరెడ్డి శ్రీనివాసనాయుడు సోమవారం విశ్వనాధపురం గ్రామానికి వెళ్లి జాస్మిన్ కుటుంబ సభ్యులు ను పరామర్శించి, ఓదార్చారు. అత్యంత టెక్నాలజీతో కూడిన మెడికల్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నప్పటికీ జ్వరంతో 5 సంవత్సరాల బాలికను కోల్పోవడం చాలా బాధాకరం అని ఆయన అన్నారు. ఇది జ్వరాల సీజన్ అని, ప్రతి గ్రామంలో జ్వరాలు విజృంభిస్తున్నాయి అని, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, అప్రమత్తంగా ఉండాలని ఆయన కోరారు, గ్రామాల్లో ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు జ్వరాల తీవ్రతను బట్టి డాక్టర్లకు ఎప్పటికి అప్పుడు సమాచారం ఇస్తూ జ్వరాల బారిన పడిన వారికీ మందులు, ఇంజక్షన్లు ఇస్తూ ప్రజలకు అవసరమైన సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన అన్నారు. గ్రామస్థాయిలో పరిస్థితి చేయి జారితే జ్వరం తీవ్రత ఎక్కువగా వున్న వారిని చీపురుపల్లి ప్రభుత్వ హాస్పిటల్‌కి పంపించి వైద్య అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు. అలాగే ఎంపీడీవో సురేష్‌కి, ఆర్‌డబ్ల్యుఎస్‌జేఈ రామకృష్ణకి ఫోన్ చేసి గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టి కాలువలు క్లీనింగ్ చేయించి, బ్లీచింగ్ చల్లాలని, మంచి నీటి ట్యాంక్ క్లీన్ చేయించాలని, కుళాయిలు కాలువల దగ్గరలో వెళుతున్న పైప్ లైన్లో లీకులు ఉంటే వెంటనే గుర్తించి బాగుచేయాలనీ ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి జిల్లా వైస్సార్ పార్టీ ప్రచారవిభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు రేవల్ల సత్తి బాబు, స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు కర్రోతు ప్రసాద్, రేవల్ల సత్యం, రవి, గణేష్, వెంకీ, శాంతకుమార్, నీల పాల్గొన్నారు.

## స్తంభించిన ట్రాఫిక్.. వాహనదారులకు తప్పని పాట్లు



గజపతినగరం, ఆగస్టు 4, ప్రభాతవార్త

గజపతినగరం నుంచి మెంటాడకి వెళ్లే దారిలో సోమవారం ట్రాఫిక్‌నకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఈ మార్గంలో గల రైల్వే గేట్ వద్ద రైల్వే ట్రాక్ నిర్వహణ పనులు సోమవారం రైల్వే శాఖ అధికారులు చేపట్టడంతో రైల్వే గేటు మూసివేశారు. దీంతో ఇరువైపులా వాహనాలు సుమారు రెండు గంటలపాటు నిలిచిపోయి, ట్రాఫిక్ స్తంభించుకుపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇక్కట్ల కు గురయ్యారు. అత్యవసర పని ఉన్నవారు వేరే మార్గాల గుండా వెళ్ళవలసి వచ్చింది. కొందరు నిరీక్షణ చేసి వెనిదిరిగారు. గజపతినగరం, మెంటాడ మండ లంలోని చాలా గ్రామాలకు ఇదే మార్గం కావడంతో, తమ తమ గ్రామాలకు వెళ్లే వాహనదారులు తీవ్ర అవస్థ లకు గురయ్యారు. రైల్వే అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా నిర్వహణ పనులు చేపట్ట డం వలన ఈ పరిస్థితి తలెత్తిందని, రైల్వే శాఖ తీరును స్థానికులు, వాహనదారులు తీవ్రంగాతప్పుపట్టారు.

## అంగన్వాడీకు ఇచ్చిన సెల్ ఫోన్లు వద్దు బాబోయ్ వద్దు

సాలూరు, ఆగస్ట 4, ప్రభాతవార్త



సాలూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధి లోని విధులు నిర్వహిస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు తమకు ఇచ్చిన సెల్ఫోన్లను తిరిగి సూపర్వై జర్లకు అందజేశారు. సోమ వారం ఉదయం ఐసిడిఎస్ కార్యాల యానికి వెళ్లి నిరసన చేపట్టి సూపర్వైజర్ అనురాధ కు సమస్యలతో కూడిన వినతి పత్రం ఇచ్చారు. అనంతరం వారు మాట్లాడుతూ సెల్ ఫోన్‌లో యాప్‌లు ఎక్కువగా ఉండడంతో ఈ ఫోన్లతో తమ సక్రమంగా విధులు నిర్వహించలేమన్నారు. అలాగే ఇకనుంచి ఆన్లైన్లో కాకుండా ఆఫ్ లైన్లో పని చేస్తామని స్పష్టం చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు గౌరీ, శశికళ, సెక్టార్ నాయకులు పార్వతి, అరుణ, నారాయణమ్మ, మరియమ్మ, తిరుపతమ్మ, పుష్ప, పద్మ, కుమారి,జానకి, ఇందిరా, మాణిక్యం పాల్గొన్నారు.

## విద్యలో ప్రతిభ గల విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు

గరివిడి, ఆగస్టు 4, ప్రభాతవార్త



గరివిడి, మెరకముడిదాం, గుర్ల మండలాలకు చెందిన శిష్ట కరణ సామాజిక వర్గ ప్రతిభ గల విద్యార్థులకు శిష్ట కరణ సంఘ ఆధ్వర్యంలో ప్రతిభా పురస్కారాలు ప్రధానం జరిగింది. మూడు మండలాల కు చెందిన పది, ఇంటర్‌లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు, జ్ఞాపికలను సంఘ ప్రతినిధులు ప్రధానం చేశారు. సంఘ జిల్లా అధ్యక్షులు ఎంపీ గౌరీశ్వరరావు, కార్యదర్శి ఆర్. సురేష్, రాష్ట్ర శిష్ట కరణ సంఘ అధ్యక్షుడు సుధాకర్ పట్నాయక్, గరివిడి సంఘ గౌరవ అధ్యక్షుడు వాండ్రంగి వెంకటేష్,రఘుపాత్రుని శ్రీనివాసరావు తదితరులు పాల్గొని పలు అంశాలపై ప్రసంగించారు. శిష్ట కరణ సామాజిక వర్గీయులు ఐఖ్యతతో పురిగమించాలని నేతలు కోరారు. వివాహ అంశంలో సానుకూలంగా ఆలోచన చేయాలని వారు సూచించారు.

## ఫలించిన జనసేన రాజీనామాల "డ్రామా"

### "మర్రాపు"చొరవతో వెనక్కి తగ్గిన జన సైనికులు

గజపతినగరం, ఆగస్టు 4, ప్రభాతవార్త



తమ రాజీనామాలతో ఆదివారం హడావిడి చేసిన జనసేన పార్టీకి చెందిన ఏఎంసీ, కోపరేటివ్ డైరెక్టర్లు సోమవారం వెనక్కి తగ్గారు. జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జ్ మర్రాపు సురేష్ రంగంలోకి దిగి జనసైని కులను బుజ్జగించడంతో తమ రాజీనామాల నిర్ణ యాన్ని వెనక్కి తీసుకున్నారు. దీంతో జనసేన రాజీ నామాల డ్రామాకు ఫుల్ స్టాప్ పడింది. ఈ సంద ర్భంగా సోమవారం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్ చార్జ్ మర్రాపు సురేష్ విలేకరులతో మాట్లాడుతూ, టిడిపి జనసేన మధ్య ఎటువంటి విభేదాలు లేవన్నారు. మా నాయకులు నామినేటెడ్ పదవులు కొనసాగుతారన్నారు. రాజీనామాలు ప్రసక్తే లేదన్నారు.కూటమి పాలనలో అభివృద్దే లక్ష్యంగా తామంతా కలసికట్టుగా ముందుకు సాగుతామన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు కలిగి పండు, పైల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

5-8pg10.qxd:5-8pg10.qxd 1/1/02 5:53 AM Page 1



# ఉత్కంఠ పోరులో.. టీమిండియా సంచలనం



## 6 రన్స్‌తో ఇంగ్లండ్ ఓటమి
## సిరీస్ 2-2తో సమం

**న్యూఢిల్లీ:** ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టులో టీమిండియా సంచలన విజయాన్ని నమోదు చేసింది. లండన్‌లోని ఓవల్ వేదికగా సోమవారం ఇంగ్లండ్‌తో జరిగిన ఐదో టెస్టు చివరి మ్యాచ్ ఉత్కంఠ పోరులో 6 పరుగుల తేడాతో టీమిండియా హ్యాట్రిక్ విక్టరీ కొట్టింది. దీంతో ఐదు మ్యాచ్‌ల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీని 2-2తో భారత్ సమంచేసింది. 374 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 367 పరుగులకు ఆల్‌ఔట్ అయింది. ఆఖరి రోజు ఆటలో భారత్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మహ్మద్ సిరాజ్ అద్భుతంచేశాడు. ఇంగ్లండ్ విజయానికి 35 పరుగులు, 3 వికెట్లు అవసరం కాగా, సిరాజ్ 3వికెట్లు పడగొట్టి ఇంగ్లండ్ పతనాన్ని శాసించాడు. ఓవరాల్‌గా సిరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. అతడితో పాటు, ప్రసిద్ధ్ కృష్ణ 4 వికెట్లతో సత్తాచాటాడు. ఇంగ్లండ్ బ్యాటర్లలో జో రూట్ (105), హ్యారీ బ్రూక్ (111) అద్భుతమైన సెంచరీతో రాణించారు. ఓ దశలో వీరిద్దరూ తమ జట్టును సునయాసంగా గెలిపించేలా కన్పించారు. కానీ ప్రత్యర్థి జట్టు వరుస క్రమంలో వికెట్లు కోల్పోవడంతో కథ తారుమారైంది.

ఇంగ్లండ్ ఓటమిపాలవ్వడంతో రూట్, బ్రూక్ సెంచరీలు వృధాఅయ్యాయి.కాగా తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 224 పరుగులకు ఆలౌట్ కాగా, ఇంగ్లండ్ తమ మొదటిఇన్నింగ్స్‌ను 247 పరుగులకు ముగించింది. ఆ తర్వాత సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం భారత్ అదరగొట్టింది. యశస్వి జైస్వాల్ (118) సెంచరీ, ఆకాష్ దీప్ (66), రవీంద్ర జడేజా (53), వాషింగ్టన్ సుందర్ (53) అర్థ సెంచరీలతో చెలరేగడంతో భారత్ 396పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో ఇంగ్లండ్‌కు 374 పరుగుల లక్ష్యాన్ని భారత్ నిర్దేశించింది. ఈ భారీ లక్ష్యాన్ని ఇంగ్లండ్ జట్టు ఛేదించడంలో చదికలపడింది. కాగా సిరీస్ డ్రా గా ముగియడంతో ట్రోఫీ ఇంగ్లాండ్‌లోనే ఉంటుందా లేదా టీం ఇండియాతో కలిసి భారత్‌కు వస్తుందా అనేది ప్రశ్న. సిరీస్ డ్రా అయినప్పుడు, చివరిసారి ఈ ట్రోఫీని గెలుచుకున్న జట్టుకు ట్రోఫీని అందజేస్తారు. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ మధ్య జరిగిన అండర్సన్ టెండూల్కర్ ట్రోఫీని గతంలో పటౌడి ట్రోఫీ అని పిలిచేవారు. ఈ సిరీస్ చివరిసారిగా 2021-22 సంవత్సరంలో జరిగింది. అప్పుడు డ్రాగా ముగిసింది. గతంలో ఈ సిరీస్ 2018లో జరిగింది. అప్పుడు ఇంగ్లాండ్ 4-1తో గెలిచింది. అప్పటి నుంచి ఈ ట్రోఫీ ఇంగ్లాండ్ వద్దే ఉంది. ఈసారి కూడా సిరీస్ డ్రా కావడంతో అది ఇంగ్లాండ్ వద్దనే ఉంటుంది.



## ట్రోఫీ విజేతగా రామ్-అనిరుధ్
### భారత్ ద్వయానికి తొలి టైటిల్

**న్యూఢిల్లీ:** టెన్నిస్ లెక్సింగ్టన్ ఛాలెంజర్-2025, డబుల్స్‌టైటిల్‌ను భారత టెన్నిస్ ఆటగాళ్ళు రామ్ కుమార్- అనిరుధ్ చంద్రశేఖర్ గెలుచుకున్నారు. ఈ భారత్ ద్వయం యు హ్సియో హ్సు-రే హో హువాంగ్‌లను ఓడించి తమ తొలి ఎటిపి ఛాలెంజర్ ట్రోఫీని కైవసం చేసుకుంది. కెంటుకీలో సోమవారం జరిగిన ఈ టోర్నమెంట్‌లో భాగంగా ఫైనల్‌లో రెండవ సీడ్‌గా నిలిచిన ఈ భారత జంట చైనీస్ తైపీ ద్వయం యు హ్సియో హ్సు మరియు రే హో హువాంగ్‌లను వరుస సెట్లలో 6-4, 6-4 తేడాతో ఓడించి ఛాంపియన్ షిప్‌ను కైవసం చేసుకుంది. రామ్-అనిరుధ్ ఒక్క సర్వీస్ గేమ్‌ను కూడా వదలలేదు. ప్రతి సెట్‌లో ఒకే ఒక్క సర్వీస్ బ్రేక్‌తో, వారు కేవలం 68 నిమిషాల్లో పోటీని ముగించారు.

ఈ విజయం రామ్‌కు 11వ ఎటిపి ఛాలెంజర్ డబుల్స్ టైటిల్. ఈ విజయంతో అనిరుధ్ తన 8వ ఛాలెంజర్ ట్రోఫీని అందుకున్నాడు. డబుల్స్ ఆటగాడు రామ్‌కుమార్, సాకేత్ మైనేనితో కలిసి హాంగ్‌జౌలో జరిగిన 2023 ఆసియా క్రీడల్లో పురుషుల డబుల్స్‌లో రజతం కూడా గెలుచుకున్నాడు. అలాగే రెండు ఎటిపి 250 టైటిళ్లను 2022లో రోహన్ బోపన్నతో కలిసి గెలిచాడు. ఇక లెక్సింగ్టన్‌డ్రాలో భారత ద్వయం కొలంబి యన్లకు చెందిన నికోలస్ మెజియా-క్రిస్టియన్ రోడ్రిగ్జ్‌పై 6-3,6-2 తేడాతో విజయం సాధించారు. క్వార్టర్‌ఫైనల్స్‌లో, అమెరికన్ వైల్డ్‌కార్డ్‌లు జాచరీ ఫుచ్స్-వాలీథేన్‌లను 7-6(5), 6-3 తేడాతో ఓడిం చారు. అమెరికాకు చెందిన ప్రణవ్-ఆస్ట్రేలియాకు చెందిన పియర్సన్‌తో జరిగిన సెమీ ఫైనల్స్‌లో భారత జట్టు మ్యాచ్ టైబ్రేక్‌లో తమ పట్టుదలను నిలుపుకుని, 7-6(3),4-6,10-3తేడాతో గెలిచి ఫైనల్‌కు చేరుకుంది.

## పురుషుల ట్రిపుల్ జంప్‌లో..
## అబ్దుల్లాకు స్వర్ణం



**న్యూఢిల్లీ:** పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారత్ అథ్లెట్ అబ్దుల్లా అబూబకర్ అద్భుత ప్రదర్శన చేశాడు. కజకిస్తాన్‌లోని అల్మట్టిలో సోమవారం జరిగిన 2025 కోసానోవ్ మెమోరియల్‌లో పురుషుల ట్రిపుల్ జంప్‌లో భారతదేశానికి చెందిన అబ్దుల్లా అబూబకర్ స్వర్ణం సాధించాడు. వరల్డ్ అథ్లెటిక్స్ కాంటినెంటల్ టూర్ కాంస్య స్థాయి ఈవెంట్‌లో పోటీ పడుతున్న అబూబకర్ తన మూడవ ప్రయత్నంతో పోడియంపై అగ్రస్థానంలో నిలిచేందుకు 16.08 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశాడు. 2025 ప్రపంచ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌కు ప్రత్యక్ష అర్హత కోసం పోటీ పడుతున్న అబూబకర్‌కు ఇది స్వల్ప విజయం. రెండవ మరియు మూడవ స్థానాల్లో నిలిచిన దక్షి ణ కొరియన్లు యు గ్యుమిన్, కిమ్ జాంగ్వూ ఇద్దరూ 16.07 మీటర్ల ఉత్తమ ప్రయత్నాన్ని నమోదు చేశారు, ఇది అబూబకర్ బంగారు పతకం గెలుచుకున్న లీపుకు కేవలం 1 సెం.మీ. దూరంలో ఉంది. యు మరియు కిమ్ వరుసగా వారి మొదటి మరియు రెండవ ప్రయత్నాలలో వారి ఉత్తమ జంప్‌లను నమోదు చేయగా, అబూబాకర్ తన మూడవ ప్రయత్నంతో మాత్రమే తన ఉత్తమ ప్రదర్శనను సాధించాడు. భారత ఆటగాడు తన మొదటి ప్రయత్నాన్ని ఫౌల్ చేశాడు మరియు అతని రెండవ ప్రయత్నానికి 15.94 మీటర్ల దూరం నమోదు చేశాడు. మూడవ రౌండ్‌లో పోటీలో ముందంజ వేసిన తర్వాత, అబూబకర్ తన నాలుగో ప్రయత్నాన్ని దాటవేసాడు. ఆ తర్వాత తన చివరి రెండు ప్రయత్నాలను కూడా ఫౌల్ చేశాడు. అదే మీట్‌లో పురుషుల ఇక లాంగ్ జంప్‌లో మురళీ శ్రీశంకర్ స్వర్ణం సాధించిన ఒక రోజు తర్వాత, కోసనోవ్ మెమోరియల్‌లో అబూబకర్ స్వర్ణం గెలుచుకున్నాడు.



## డ్యూరాండ్ కప్‌లో.. అగ్రస్థానంలో నామ్‌ధారి ఎఫ్‌సి

**న్యూఢిల్లీ:** ఒక గోల్ వెనుకబడిన నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్ (ఎఫ్‌సి) తిరిగి 134వ డ్యూరాండ్ కప్‌లో తమ విజయ పరుగును కొనసాగించింది. వివైబికెలో జరిగిన కీలకమైన గ్రూప్ ఎ పోరులో భారత వైమానిక దళ ఫుట్‌బాల్ జట్టుపై 4-2 తేడాతో విజయం సాధించింది. సామ్యూల్ 7వనిమిషంలో ఎయిర్‌మెన్‌కోసం స్కోరింగ్‌ను ప్రారంభించాడు. కానీ లీగ్ జట్టు క్లెడ్సన్ దసిల్వా (పెనాల్టీ, 37), అమన్‌దీప్ సింగ్ (45), ధర్మప్రీత్ సింగ్ (60), ప్రత్యామ్నాయ ఆటగాడు సీలెంతాంగ్ లోట్జెమ్ (74) రెండవ అర్ధభాగంలో గోల్స్ చేయడం ద్వారా మూడు పాయింట్లను సాధించింది. 78వ నిమిషంలో సంకిత్ చివరిగోల్ చేసినప్పటికీ, ఎయిర్‌మెన్ తిరిగి విజయం సాధించలేక పోయింది. రెండు జట్లు 4-4-2 ఫార్మేషన్‌లో దాడి చేసే ఉద్దేశ్యంతో బరిలోకి దిగాయి. భారత వైమానిక దళ కోచ్ ప్రియదర్శన్ అనుభవజ్ఞులైన సౌరవ్‌సాధుఖాన్, అమన్‌ఖాన్‌పై ఆధారపడ్డాడు. అయితే నామ్‌ధారి ఫుట్‌బాల్ క్లబ్‌ప్రధాన కోచ్ హర్‌ప్రీత్ సింగ్ బ్రెజిలియన్ స్ట్రైకర్ క్లెడ్సన్ దసిల్వా మరియు వింగర్ భూపిందర్ సింగ్ నేతృత్వంలో బలమైన 11ను రంగం లోకి దించాడు. సౌరవ్ ఇచ్చిన క్రాస్ తర్వాత మిడ్‌ఫీల్డర్ సామ్యూల్ బంతిని సద్వినియోగం చేసుకున్న 7వ నిమిషంలో ఎయిర్‌మెన్‌జట్టు మొదటగాస్కోరు చేసింది. నామ్ధారి వరుస దాడులతో 12వ, 35వ నిమిషాల్లో దసిల్వా రెండు స్పష్టమైన అవకాశాలను కోల్పోయాడు. 37వ నిమిషంలో డిఫెండర్ లామిన్ మోరోను అమన్ ఖాన్ బాక్స్‌లోపల ఫౌల్‌చేయడంతో వారిపట్టుదల ఫలించింది. దసిల్వా ముందుకు వచ్చి పెనాల్టీ కొట్టి స్కోరును సమం చేశాడు. 45వ నిమిషంలో, జస్కరన్‌ప్రీత్ సింగ్ చేసిన లాంగ్ త్రోఇన్‌ను అమన్‌దీప్ బాక్స్‌లోకి కొట్టగా, ఎయిర్ ఫోర్స్ డిఫెన్స్ దానిని అంచనా వేయలేకపోవడంతో నామ్‌ధారికి 2-1ఆధిక్యంలభించింది. 60వ నిమిషంలో ధరమ్‌ప్రీత్ 3-1కిపెంచాడు. 73వ నిమిషంలో దసిల్వా ఎయిర్‌మెన్ డిఫెన్స్‌ను ఛేదించి, బంతిని సమీప పోస్ట్‌లోకి కొట్టి 4-1తో స్కోరును సాధించాడు. నామ్ధారి విజయంతో రెండుమ్యాచ్‌ల్లో ఆరు పాయింట్లతో గ్రూప్ సునాయాసంగా అగ్రస్థానంలో నిలిచింది.

## కెనడియన్ ఓపెన్‌లో.. నెం.1 సీడ్
## గౌఫ్ సంచలన ఓటమి





**న్యూఢిల్లీ:** కెనడియన్ ఓపెన్-2025లో ప్రపంచ నెంబర్ 1 కోకో గౌఫ్ సంచలన ఓటమిని చవిచూసింది.విక్టోరియా ఎంబోకో ఓమ్నియం బాంక్ నేషనల్‌లో 6-1, 6-4 తేడాతో గౌఫ్‌ను ఓడించి సోమవారం క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది. రెండవ రౌండ్ మ్యాచ్‌లో గౌఫ్‌ను మూడు సెట్లకు నెట్టింది. ఎంబోకో అపారమైన సమతుల్యతను ప్రదర్శించింది. గౌఫ్‌పై బ్రేక్ పాయింట్లను మార్చు కుంటూ, ఐదు బ్రేక్ పాయింట్లను కాపాడుకోగలిగింది. మూడు సంవత్సరాల క్రితం గౌఫ్ తర్వాత ఇక్కడ ఎలైట్ ఎనిమిదో స్థానంలో నిలిచిన అతి పిన్న వయస్కురాలుగా నిలిచింది. 2006లో స్టెఫానీ దుబోయిస్ తర్వాత కెనడియన్ ఓపెన్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఓపెన్ ఎరాలో ఎంబోకో రెండవ వైల్డ్ కార్డ్ మాత్రమే. 2009లో ఫార్మాట్ ప్రవేశపెట్టినప్పటి నుండి డబ్ల్యూటిఎ 1000 ఈవెంట్‌లో టాప్ సీడ్‌ను ఓడించిన ఐదవ అతి పిన్న వయస్కురాలు కావడం విశేషం. పిఐఎఫ్ డబ్ల్యూటిఎ ర్యాంకింగ్స్‌లో 333వ స్థానంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన ఎంబోకో, ఇప్పుడు గౌఫ్‌పై విజయంతో 53వ స్థానానికి చేరింది. ఇక మరో క్వార్టర్ ఫైనల్లో 24వ సీడ్ మార్తా కోస్ట్యుక్, 3వ సీడ్ ఎలెనా రైబాకినా కోస్ట్యుక్ 2 గంటల 35 నిమిషాల పాటు సాగిన మారథాన్‌లో 28వ సీడ్ మెక్‌కార్ట్నీ కెస్లర్‌ను 5-7, 6-3, 6-3 తేడాతో ఓడించారు. ఇదే మ్యాచ్‌లో రైబాకినా 30వ ర్యాంకర్ దయానా యాస్ట్రెంస్కాను 5-7, 6-2, 7-5 తేడాతో ఓడించారు.

## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఆగస్టు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు, మెటల్, ఐటి, ఆటో స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో సూచీలు రాణించాయి. ముఖ్యంగా జూలై నెలకు సంబంధించి అమెరికా జాబ్స్ డేటా ఊహించిన దాని కంటే తక్కువగా వచ్చింది. దీంతో అమెరికా ఫెడ్ సెప్టెంబర్‌లో వడ్డీ రేట్లలో కోత విధిస్తుందన్న అంచనాలు దేశీయ మార్కెట్లలో జోష్ నింపాయి. అమెరికాలో వడ్డీ రేట్లు తగ్గితే ఆ మేర అక్కడి బాండ్లపై రాబడి తగ్గడంతో పాటు డాలర్ కూడా బలహీన పడుతుంది. ఇది భారత్ వంటి వర్ధమాన మార్కెట్లకు లాభించే అంశం. కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.4.5 లక్షల కోట్లు పెరిగి రూ.449 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 418.81 పాయింట్లు పెరిగి 81,018.72 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 157.40 పాయింట్లు పెరిగి 24,722.75 పాయింట్ల వద్ద నిలిచింది.



హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, హిందుస్థాన్ యూనిలీవర్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లు లాభాల్లో ముగిసాయి. టాటా స్టీల్ బిఇఎల్, అదానీ పోర్ట్స్, టెక్ మహీంద్రా, టిసిఎల్ వంటి షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి.

# ట్రంప్ సుంకాలు భారత్ ఆర్థిక వృద్ధికి ఎఫెక్ట్!

**ముంబై, ఆగస్టు 4:** అమెరికా సుంకాలు ప్రకటించిన తర్వాత భారత్ జిడిపి తగ్గుతుం దని గ్లోబల్ రేటింగ్స్, బ్రోకరేజి సంస్థలు అంచనాలు వేస్తున్నాయి. ఈ నెల నుంచే 25శాతం సుంకాలువిధిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించడంతో ఈ ప్రభావం జిడిపి వృద్ధిపై పడుతుందని గ్లోబల్ బ్రోకరేజి సంస్థ గోల్డ్‌మాన్ శాక్స్ అంచనా వేసింది. ప్రపంచం లోనే అత్యధిక దిగుమతి సుంకాలు వేసే దేశం భారత్ అని, ఇకపై రష్యా ఇంధనం ముడిచమురు కొనుగోలు చేస్తే మరింతగా పెనాల్టీలు ఉంటాయని కూడా ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. అయితే బ్రోకరేజి సంస్థలు మాత్రం తుదిదశలో టారిఫ్ కొంత తగ్గవచ్చని 15నుంచి 20శాతానికి ఉంటుందని అంచనా వేసారు. గోల్డ్‌మాన్ శాక్స్ భారత్ వాస్తవ జిడిపి వృద్ధి అంచనాలను 0.1 పర్సంటేజి పాయింట్ తగ్గుతుందని ఈ కేలండర్ సంవత్సరంలో తగ్గుదల కేవలం ట్రంప్ సుంకాల ఫలితమేనని పేర్కొంది. అలాగే 2026 కేలండర్ సంవత్సరంలో 0.2 పర్సంటేజి పాయింట్లు, ఆ తర్వాత సంవత్సరాల్లో 6.5శాతం, 6.4శాతం చొప్పున తగ్గుతుందని వెల్లడించింది. గ్రామీణ వినియోగం కొంత మేర స్థిరంగా ఉందని, వ్యవసాయ కార్యకలాపాలు పటిష్టంగా ఉన్నాయని, వేసవి పంటలసాగు నాట్లు పడుతున్నాయని, దీనివల్ల ఆహార ద్రవ్యోల్బణం తగ్గుతుందని ప్రకటించింది.




ఇక సేవలరంగ పిఎంఐ పటిష్టంగా ఉందని, ఎయిర్ ప్యాసింజర్ ట్రాఫిక్ వృద్ధి కొంతమేర తగ్గుతుందని అంచనా వేసింది. ట్యారిఫ్ సంబంధిత అనిశ్చితితోపాటు ద్రవ్యోల్బణం కూడా ఒకింత కారణం అవుతుందని గోల్డ్‌మాన్ శాక్స్ వెల్లడించింది. ఆర్‌బిఐ రెపోరేట్లు మరో 25 బేసిస్ పాయింట్లు కోత విధించే అవకాశం ఉందని, ఆగస్టు భేటీలో ఆర్బీఐ యధాతథ స్థితిని ప్రకటించవచ్చన్న అంచనాలు కూడా ఉన్నాయని తెలిపింది. ద్రవ్యోల్బణం ఆధారంగా రెపోరేట్లు తగ్గిస్తే కొంతమేర వృద్ధికి దోహదకారి అవుతుందని తేలింది. అలాగే ద్రవ్యోల్బణం పరంగా కూడా గోల్డ్‌మాన్ శాక్స్ 0.2శాతం పర్సంటేజి పాయింట్లు తగ్గవచ్చిని, వార్షికపద్ధతిలో అయితే 3శాతం రావచ్చన్న అంచనాలు వేస్తోంది. కూరగాయల ధరలు తగ్గితే ద్రవ్యోల్బణం కొంతమేర మారుతుందన్నది తెలిసిందే. ఆహార ద్రవ్యోల్బణం, ఇంధన ధరలు, కూరగాయల ధరలు వంటివి తగ్గితే గ్రామీణ ప్రాంతాల్లో వినిమయ ఖర్చు తగ్గడం ద్వారా పొదుపుపెరిగి జిడిపి వాటా పెరిగేందుకు దోహదంచేస్తుందని అంచనావేస్తున్నారు. ఆగస్టు సమావేశంలో ఆర్బీఐ యధాతథ స్థితిలో ఉండవచ్చని జూన్ సమీక్షనాటికి 50 బేసిస్‌పాయింట్లు తగ్గించినందున మరింతగా తగ్గించేందుకు ఆర్బీఐ ఆసక్తి చూపించక పోవచ్చని గోల్డ్‌మాన్‌శాక్స్ అంచనా.

## జుకర్‌బర్గ్‌పై మస్క్ ఘాటు వ్యాఖ్యలు..



**వాషింగ్టన్, ఆగస్టు 4:** మెటా వంటి కంపెనీలు ప్రపంచవ్యాప్తంగా జరుపుతున్న టాలెంట్ వార్‌పై ఎలాన్ మస్క్ మౌనం వీడారు. సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్స్ ఏర్పాటు కోసం మెటా సిఇఒ మార్క్ జుకర్ బర్గ్ ఎఐ టాలెంట్‌వార్‌ను ప్రారంభించారు. దాదాపు చాలా టాప్ టెక్నాలజీ కంపెనీల నుంచి ఉన్నతస్థాయి ఉద్యోగులను మెటాలో నియమించుకుం టున్నారు. అందుకోసం భారీగా వేతన ప్యాకేజీలు ప్రకటిస్తున్నారు. దీనిపై ఎలాన్ మస్క్ తాజాగా వ్యాఖ్యలు చేశారు. ఎక్స్ ఎఐలో చేరిన మెటా ఇంజినీర్లను ఉద్దేశించి ఎలాన్ మస్క్ మాట్లాడుతూ, కంపెనీ ఎఐ స్టార్టప్ ఎక్స్ ఎఐలో చాలా మంది మెటా ఇంజినీర్లు చేరారు. అయితే మెటా మాదిరిగా కాకుండా, ఎక్స్ ఎఐ వారిని అనైతికంగా కంపెనీలో చేరడానికి భారీ వేతనాలు ఇవ్వడం లేదు. మెరుగైన నైపుణ్యం కలిగిన చాలా మంది మెటా ఇంజినీర్లు ఎక్స్ ఎఐలో చేరుతున్నారు. మెటా కంటే ఎక్స్ ఎఐకి చాలాఎక్కువ మార్కెట్‌కేపిటల్ వృద్ధి సామర్థ్యం ఉంది. హైపర్ మెరిట్ ఆధారంగా నియమకాలు చేపడుతున్నాం. భారీ ప్యాకేజీల ఆశ చూపడం లేదు' అని ఎక్స్‌లో పోస్ట్ చేశారు. ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయడానికి ఉద్దేశించిన సూపర్ ఇంటెలిజెన్స్ ల్యాబ్ (ఎంఎస్‌ఎల్) అనే కొత్త విభాగాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ ఇప్పటికే ప్రకటించారు. ఈ విభాగంలో పనిచేసే మెటా ఎఐ మోడల్, ఉత్పత్తి బృందాలు ఫండమెంటల్ ఎఐరీసెర్చ్‌ను అభివృద్ధి చేస్తాయని చెప్పారు. ఎంఎస్‌ఎల్‌కింద కొత్త ల్యాబ్ తదుపరి తరం లార్జ్ ల్యాంగ్వేజ్ మోడళ్ల నిర్మాణంపై దృష్టిపెడుతుందని తెలిపారు.

## అనిల్ అంబానీ రుణదాతలకు ఇడి నోటీసులు!

**ముంబై, ఆగస్టు 4:** రిలయన్స్ గ్రూప్ అధిపతి అనిల్ అంబానీ కష్టాలు మరింత పెరిగాయి. ఇప్పటికే మనీలాండరింగ్ కేసులో ఆయన పాత్రపై దర్యాప్తు చేపట్టిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) తాజాగా పలు బ్యాంకులకు నోటీసులు జారీ చేసి వివరాలను కోరింది. వీటిల్లో ఆయన కంపెనీలకు చెందిన రుణ మంజూరు పత్రాలు వంటివి ఉన్నాయి. మొత్తం 1213 బ్యాంకులకు దర్యాప్తు సంస్థ నుంచి నోటీసులు వెళ్లినట్లు తెలుస్తోంది. వీటిల్లో పబ్లిక్ సెక్టార్, ప్రైవేటు సెక్టార్ బ్యాంకులు ఉన్నాయి. ఇవి రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్, రిలయన్స్ కమ్యూనికేషన్స్, రిలయన్స్ కమర్షియల్ ఫైనాన్స్ వంటి సంస్థలకు భారీగా అప్పులు ఇచ్చాయి. తాజాగా ఈడీ నోటీసులు అందుకొన్న జాబితాలో ఎస్‌బీఐ, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, యూకో బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, సింద్ బ్యాంక్ ఉన్నట్లు తెలిసింది. అనిల్ అంబానీ సంస్థలకు ఇచ్చిన అప్పుల్లో మొండి బకాయిలుగా మారిన కేసుల్లో కొందరు అధికారులకు ఈడీ నుంచి నోటీసులు వెళ్లాయి. వీరిని లోన్ క్లియరెన్స్‌లకు సంబంధించి అనుసరించిన ప్రాసెస్‌లను అడిగినట్లు తెలుస్తోంది. గత వారం రూ.3,000 కోట్ల రుణ మోసం కేసులో అనిల్ అంబానీ గ్రూప్‌తో సంబంధం ఉన్న పార్థసారథి బిస్వాల్‌ను అరెస్టు చేశారు. ఆయన బిస్వాల్ ట్రేడ్ లింక్ ప్రైవేట్ లిమిటెడ్‌కు ఎండీ. పీఎంఎల్‌ఏ చట్టాన్ని ఆయనపై ప్రయోగించారు. రిలయన్స్ పవర్ కోసం దాదాపు రూ.68.2 కోట్లకు తప్పుడు హామీ పత్రాలను అతడు సమర్పించినట్లు ఆరోపణలు ఎదుర్కొంటు న్నాడు. యస్ బ్యాంక్ నుంచి రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు లభించిన రూ.3,000 కోట్ల రుణంపై ఈడీ దర్యాప్తు జరుగుతోంది. ఇది 201719 మధ్యలో జారీ అయింది.ఈ కేసులో గత వారం కీలక పరిణమాలు చోటుచేసుకొన్నాయి. ఈనెల 5న తమ ఎదుట హాజరు కావాల్సిందిగా అనిల్‌కు ఈడీ సమన్లు జారీ చేసింది. ఆయన విదేశాలకు పారిపోకుండా లుకౌట్ సర్క్యులర్‌ను కూడా ఇచ్చింది. దిల్లీలోని ఈడీ ప్రధాన కార్యాలయంలో విచారణకు హాజరుకావాల్సి ఉంది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) కింద ఆయన వాంగ్మూలాన్ని నమోదుచేయనుంది. రిలయన్స్ గ్రూప్ కంపెనీలకు చెందిన కొంతమంది ఎగ్జిక్యూటివ్‌లకు కూడా రాబోయే రోజుల్లో సమన్లు జారీ చేయనున్నారు.



## ఎల్‌టిఐమైండ్‌ట్రీకి పాన్ 2.0 ప్రాజెక్ట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** పాన్ 2.0 ప్రాజెక్ట్‌కు సంబంధించి కీలక ముందడుగు పడింది. ఈ ప్రాజెక్ట్ పనులను ప్రముఖ టెక్నాలజీ కన్సల్టింగ్, డిజిటల్ సొల్యూషన్స్ సంస్థ ఎల్‌టిఐమైండ్‌ట్రీకి ఆదాయపు పన్ను విభాగం అప్పగించింది. ఏడాదిన్నర తర్వాత పాన్ 2.0 సేవలు అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రాజెక్ట్‌లో భాగంగా పాన్, ట్యాన్ అలాట్‌మెంట్, అప్‌డేట్స్/కరెక్షన్లు, ఆధార్-పాన్ లింకింగ్, ఆన్‌లైన్ పాన్ వ్యాలిడేషన్ వంటి సేవలు ఒకేచోట లభించనున్నా యి. దీనికి సంబంధించి వివిధ పోర్టళ్లు ఏకీకృతం చేయనున్నారు. ప్రస్తుతం మూడు వేర్వేరు పోర్టళ్లు ఉన్నాయి. శాశ్వత ఖాతా సంఖ్య (పాన్)ను ప్రభుత్వ ఏజెన్సీలకు చెందిన అన్ని డిజిటల్ వ్యవస్థల్లో 'సాధారణ వ్యాపార గుర్తింపు'గా చేసేందుకు రూ.1,435 కోట్లతో పాన్ 2.0 ప్రాజెక్ట్‌ను కేంద్రం గతేడాది ప్రకటించిన విషయం విదితమే. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నేతృత్వంలోని ఆర్థిక వ్యవహారాలపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ సంఘం ఈ ప్రాజెక్ట్‌కు ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్ట్ చేపట్టేందుకు వివిధ కంపెనీలు పోటీపడగా, ఎల్‌టిఐ మైండ్‌ట్రీ విజయవంతమైన బిడ్డర్‌గా నిలిచింది.




# వాణిజ్యం

## భారత్‌లో 'విన్‌ఫాస్ట్' ప్లాంట్

**న్యూఢిల్లీ, ఆగస్టు 4:** వియత్నాం ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ విన్‌ఫాస్ట్ భారత్ మార్కెట్లో దూకుడుగా వ్యవహరిస్తోంది. వారం రోజుల క్రితమే మనదేశంలో మొదటి షోరూమ్‌ను ఏర్పాటు చేసిన కంపెనీ సోమవారం తన తొలి తయారీ ప్లాంట్‌ను ప్రారంభించింది. తమిళనాడులో తూత్తుకుడిలో రూ.16వేల కోట్లతో దీన్ని మొదలుపెట్టింది. ఇది ప్రపంచంలోనే కంపెనీకి చెందిన మూడో ప్లాంట్ కావడం విశేషం. ప్రారంభంలో ఈ ప్లాంట్ నుంచి విన్‌ఫాస్ట్ ప్రీమియం ఎస్‌యువి మోడళ్లు విఎఫ్7, విఎఫ్6 అసెంబుల్ చేయనున్నారు. మొదటి సంవత్సరంలో 50వేల కార్లను, మార్కెట్ డిమాండ్ ఆధారంగా యేటా 1.50 లక్షల యూనిట్లను తయారు చేయాలని భావిస్తున్నట్లు విన్‌ఫాస్ట్ ఆసియా సిఇఒ ఫామ్




సాన్ చౌ అన్నారు. ప్రపంచ ఈవీ పరిశ్రమ భవిష్యత్తులో ఈ ప్లాంటు కీలకపాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నాం. తూత్తుకుడిలోని ప్లాంటు అధునాతన ఆటోమేషన్, టెక్నాలజీ ద్వారా ప్రపంచ స్థాయి ప్రమాణాలతో సిద్ధంగా ఉంది. భారత వినియోగదారులకు అధిక-నాణ్యత, పోటీ ధరలకు ఎలక్ట్రిక్ వాహనాలను అందించే లక్ష్యంతో ఉన్నామని సాన్ చౌ తెలిపారు. పూర్తి సామర్థ్యంతో పనిచేస్తే ఈ ప్లాంటు 3000-3,500 ప్రత్యక్ష ఉద్యోగాలను, సరఫరాలో పరోక్షంగా మరెంతో మందికి ఉపాధిని కల్పిస్తుంది. మరోవైపు తూత్తుకుడి ప్లాంటుతో పాటు దక్షిణాదిన మరో తయారీ యూనిట్ ఏర్పాటుకోసం విన్‌ఫాస్ట్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. మరింత విస్తరణ ప్రణాళికలో భాగంగా తమిళనాడుతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోనూ ప్లాంటు ఉండాలని భావిస్తునామని సాన్ చౌ చెప్పారు. ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నాం. మౌలిక సదుపాయాలు, ఇతర అంశాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.